శ్రీమహేశ్వరదేవతార్పణమస్తు.

శ్రీ

# శతావధానసారము.

కృతి

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే

రచియింపఁబడి

శ్రీ [illegible] ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

మొదటికూర్పు 1,000 ప్రతులు.

మచిలీబందరు.

వెల రు 0-12-0

కాపీరైటు రిజిష్టర్డు

1908.

# ఉపోద్ఘాతము.

చదువరులారా!

ఈపుస్తకమును ప్రకటించుటకు ముఖ్యకారణము, అవధానమన నెట్టిదో ఆంధ్రులకవిత్వ మెంతరసము తక్కువకలిగియుండునో, అందుఁగోరెడి కోర్కెలెంత విషమములుగానుండునో, యనువిషయమెల్లరికిఁ దేటతెల్లంబగుటకే కాని దీనివలన మీమనస్సులను రంజింపఁజేయుటకుఁగాదు. ఇందులో మాయొనర్చిన యవధానపద్యములన్నియును ప్రకటింపక గ్రంథవిస్తరభీతిచే దశాంశమునకన్నను దక్కువగా మాత్రమే ముద్రింపించితిమి. కొన్ని యవధానములలోని పద్యములు రికార్డు దొరకనందున బొత్తిగా వదలి వేయఁబడినవి. ఆయాయవధానములలో రచించిన పద్యములు గొన్ని యవసరమును బట్టి యిటీవలమేమురచించిన యితరగ్రంథములందుఁ జేర్చియుంటిమి. అవిపునరుక్తిగాభావించి యిందుఁ దిరిగియవియు నుదాహరింపఁ బడవయ్యె. కొన్ని పద్యములు మాత్రమందును నిందునుగూడఁ గన్పట్టును. ఏమైనను నట్టిచోట్ల నవధానపద్యములు గ్రంథములలోఁ గలిపినట్టుగనే కాని గ్రంథపద్యములవధానములలోఁ గలిపినట్లు భ్రాంతి చెందకుండుటకై చదువరులకు నంజలి ఘటించుచున్నారము ఈవిషయమున మామాటప్రమాణముగాఁ జేసికొనలేని యాయవధానరచనాకాలమునకును గ్రంథరచనా కాలమునకును గల పూర్వోత్తరసందర్భముం దిలకింతురుగాక! ఈయవధానము లెట్లెట్లుజరగినవో దేనియందలి కష్టమెంతయో తెలియఁజేయుటయె కాక మాయెడల నాయాయాకవులకును రాజులకును నితర భాషాపాండిత్యముగల యుద్యోగులకును బత్రికాధిపతులకును గల యనురాగమును వెల్లడింపఁ దగుప్రశంసా పత్రము లేయవధానమునకు సంబంధించినవి యాయవధానము క్రిందనే చిన్నయక్షరములతోఁ గొన్ని భాగములు గ్రంథవిస్తర భీతిచే మాయవధానపద్యముల వలెనే వదలినను గొంచెముగా నిందు ముద్రింపించితిమి. అందులో ౨౯ పేజీలోని కందపద్యములు గుండు అచ్చమాంబగారిచే రచింపఁబడినవి. అప్రస్తుతమేయైనను, ఈమెకొక వేళ్లువిడిచిన మేనమామయగు బ్ర॥ శ్రీ॥ వావిలాలవాసుదేవశాస్త్రులవారిచే నొసఁగఁబడి యీమెచేఁ బూర్తిచేయఁబడుటయేకాక పదఁపడి ఈవిదుషిచే నొసఁగంబడి మాయిరువురిచేఁగూడఁ బూర్తిచేయఁబడిన సమస్య నిందుదాహరించుచున్నారము.

(సమస్య) అచ్చాయమ్మకవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే.

శా॥ సచ్చారిత్రులు పండితప్రవరులున్ సన్న్యాసులా వారలున్
మెచ్చంజాలనిదైనఁగాని మదిలో మేలెంత్రు నైజమ్ముగా
నిచ్చోసందియమేల! శాస్త్రికవి కెంతెంతో వినోదమ్ముగా
నచ్చాయమ్మకవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే. ౧

శా॥ అచ్చా? తిక్కన సోమయాజికృత దివ్యశ్రీకకావ్యాళికిన్
మచ్చా? తిమ్మనముద్దుపల్కులకు సమ్మున్ జెప్ప దృష్టాంతమా
యుచ్చస్త్రైణకవిత్వసంతతికి నానొప్పారుచున్నట్టి యీ
యచ్చాయమ్మ కవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే. ౨

శా॥ సచ్చారిత్ర పరాంబికాచరణ కంజాతార్చ నాసక్తి రా
జచ్చేతోంబుజ విద్వదీడ్యకవితాంచద్వంశసంజాత వి
ద్వచ్చంద్రాయిత వాసుదేవకవిరాడ్దాయాద యైనట్టి యీ
యచ్చాయమ్మ కవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే. ౩

కొందఱు కవులు మమ్ముఁగూర్చి తమయభిప్రాయమును బద్యరూపముగా వ్రాసి సభాముఖమ్మున వినిపించియు, దానిని మాకడకంపకుంటచే నయ్యది మాత్ర మిందుఁబొత్తిగాఁ జేరలేదు. మఱియు నీగ్రంథాంతమునఁ బల్లెటూళ్లలోని కవులు గొందఱు మాపుస్తకముల నపేక్షించి వ్రాసినపద్యములను వచనములనుగూడఁ బ్రసక్తి కలుగుకతన స్థాలీపులాకన్యాయముగాఁ గొందఱురచించిన వానిలో సయితము కొన్నికొన్నిమాత్రము గైకొని ముద్రింపించితిమి. ఆయుత్తరములవలన మాపుస్తకములయందు లోకులకుఁగల యాదరము వెల్లడియగునుగానఁ బ్రకృతము పుస్తకవిక్రేతలమగు మేమవిగూడఁ గైకొనవలసివచ్చినది. అందుఁగొన్నిభాగములు మాకవితాశక్తిం గూర్చియేగాక యనవసరమగు మాయందచందములం గూర్చికూడఁ గొంతవఱకు నుతించియున్నవి. అయ్యవి యాచకుల స్వభావముం దెలిసికొనుటకుఁగాని లేక యేదేని యొకగుణమున్నచోట సర్వసుగుణములుగూడ నుండునని లోకులను కొందర నుటకుఁగాని సూచకములై యంతరంబో చదువరులలో మాయందసూయగలిగిన కొందఱు మమ్మీమూలమున నించుక యాక్షేపించి సంతసించుటకుఁగూడఁ బ్రేరకములగుఁగాక! ఏమైనను మేమేకారణముచేతనో మాపుస్తకముల నీకాలపుఁ గొందఱు కవులవలె నాయాయి సుప్రసిద్ధులో యప్రసిద్ధులో యగు కవులకడకంపి వారి సదభిప్రాయమునో దురభిప్రాయమునో గైకొను తలంపు

బూర్తిగా లేని వారమగుటచే నిర్వ్యాజ సిద్ధములగు వాని నేల యనాదరింపవలయు
నని యిందుముద్రింపించితిమి. పుస్తకము నూరకే రాఁబట్టుటకై లేనిపోని స్తుతులుప్రచ
రించి యుందురని యుపేక్షింతమనుకొన్నను, నిందుఁగొందఱు మూల్యమునకే గోరినవా
రునుంగలరు. ఈప్రశంసాపత్రములు సంపాదించు వారింగూర్చి మేము మాపాణిగృహీ
తయను గ్రంథపుఁ బీఠికలోఁ బూర్తిగా వ్రాసియున్నారము. వలయువారందుఁ బరికిం
పఁగలరని యిందంతగా విస్తరించలేదు. ప్రశంసాపత్రములలో నేమి, యీయుత్తర
ములలో నేమి, వ్యాకరణాదిస్ఖాలిత్యములు మాయాశుకవిత్వముతోపాటు కలిగియేయు
న్నవి కాని చేతి పొరపాటులుతప్పఁ దదితరములు దిద్దుటకు మాకధికారము లేనం
దున దిద్దఁబడవయ్యె. ఏవోకొన్ని తప్ప దురుద్ధరము లంతగా లేవనివిజ్ఞులకుఁ దెలియును
గాని ప్రారంభదశయందుండు వారికి మాత్రము న్నియును దురుద్ధరములే యగు నను
నూహ కలుగక మానదు. వారుపెద్దలగు వారినడిగి తెలిసికొందురు గాని వృథాగాఁ ద
మకుఁ గల పాండితితోడనే తృప్తినంది యాయాయీకవులనేమి మమ్మునేమి నిందింప
కుందురుగాక! యనియంజలి ఘటించుచున్నారము. ఇఁకఁ బ్రకృత మనుసరింపుదము.
మేమిందు ముద్రింపించిన యవధాన పద్యములు తఱచుగా భిన్నవిషయములుగా నుం
డునట్లుమాత్రమె విచారించి కైకొంటిమిగాని సరసములగు పద్యములను మాత్రము కై
కొని నీరసములను వదలిన వారము కాము. కావుననే నీరసపద్యములు గూడ నిందు
విశేషించి కన్పట్టును. మాయవధానములలోఁ గొన్నింటఁ జేరి సగముగను గొన్నింట
నాలవ వంతుగను వానమామ లావధానములలో మాత్రము పాదన్యాసము గను సం
స్కృతకవిత్వముగూడఁ గల్గియున్నను నయ్యది సర్వసులభము కాదనియును బ్రకృత
కాలముంబట్టి యీయాంధ్రదేశమున దానియందంతగా నాదరము కనుపట్టదనియును
యోజించి తెలుఁగు పద్యములనే విశేషించి కైకొంటిమిగాని గీర్వాణమును బూర్తిగాఁ
గాకపోయినను జాలభాగము పరిత్యజించి యెవరేని పండితులు మాయాశుధారసం
స్కృతమ్మున నెట్లుండునో యనుతలంపు కలవారుండకపోదురా యనుతలంపుతో శ్రీ
వానమామల శతావధాన శ్లోకములు మాత్రము చాలభాగము నిందుఁ జేర్చితిమి. ఇం
దుఁ గొన్ని యష్టావధానములు సమస్యామయములుగా రచింపఁ బడినవియుఁగలవు.
ఏమైనను నిందు మాబుద్ధి బలమునే చూతురుగాని కవితా రసముంజూడకుందురు గాక.
ఇందు మాకవిత్వమునఁగల కష్టసాధ్యప్రయోగము లాశుధారాకవిత్వము నవలంబిం
చువారి కక్కురితిని వెల్లడించుఁగాత! "క్షుధాతురాణాం నరుచిర్నపక్వ" మనునట్లు
నాశుధారాకవయితలకు సుప్రయోగ విచారణమేకాక రసారస విచారణమును నంత

గానుండదని కవితామర్మజ్ఞులకు స్పష్టమే. కావుననే "తే॥ గీ॥" ఆశుధారా కవిత్వమ్ములందు శయ్య । లుపమ లుత్ప్రేక్షలును లేకయుండుఁ గాన । నెంత చర్చించినను బద్యమంతసార । వంతమగుఁ గాన నిలుకడవలయుఁ గృతికి"

"అనియప్పకవి చెప్పియున్నాఁడు మేముగూడ నానారాజసందర్శనములలో గద్వాల సంస్థానములో "ఆశుధారాకవిత్వమ్మునందుఁ గొంటి। మేని యభిసారికయు దండ మిచ్చితీ ఉ॥" అని వ్రాసియున్నారము. మేము మహాసభలలో రచించిన పద్యములను యథాస్థితముగ నేయుంచుట మాయాచారముగ నేయున్నను, నింపచ్చుటచ్చుటఁ గొన్నిపద్యములు స్వల్పపాఠభేదములు గలిగియుండునేమోయని సంశయముగానున్నది. ఏమన మాకు మొదలనుండియు నిన్నియవధానములు చేయుదుమనియుఁ బిదప నిట్లన్నియుఁ గొంచెముగొప్ప సంగ్రహించి పెద్దపొత్తముగఁగూర్చి యచ్చొత్తింతుమనియు నభిప్రాయము లేకుంటచే నంతశ్రద్ధచేసి యాయాయవధాన పద్యములన్నియు సంగ్రహించి భద్రపఱచుట తటస్థింపదయ్యె. ఈయూహ యిటీవల నాలుగు వత్సరములక్రిందటఁ గల్గినది. అప్పటినుండి చాలభాగము భద్రముగాఁ గాపాడుచు వచ్చితిమి. అంతకుమున్ను జరగినవియుఁ జాలభాగము మాయొద్దనున్నను లేనివానింగూర్చి మాకుసహజమైన ధారణనుపయోగించి మేనమామపోలికగా సమకూర్చితిమనుటకు సందియములేదు గాని యేమయినను నట్టిచోట నించుకభేదమున్నను నుండవచ్చును. కేవలధారణచేఁ జిరకాలముక్రిందట రచించినపద్యములు -తూ చా- తప్పకుండ సంగ్రహించుట యసంభవమగుటచే నించుకమార్పుగలిగి యుండవచ్చును. ఇదిగాక యప్పటికప్పుడే మాబుద్ధికి "ప్రాయపుఁ బ్రొద్దంతకొంత పడమటఁదిరిగెన్" అనునవస్థగూడఁ బటస్థించినది. అయినను "బెల్లమువండిన పొయి" గనుక విశేషభేదమెందును గనుపట్టకుండుట ధ్రువము. ఈయవధానశక్తిం గుఱించి యనేకులనేకవిధములుగా భావించుచున్నారు. అందులోఁ గొందఱి యభిప్రాయములను దెలుపుటకే యిందుఁ గట్టకడపటి యుత్తరములు పనికివచ్చును. అయ్యవి యతిప్రాసాదులలోఁగూడఁ దఱచుగాఁగొన్ని చెడియున్నను నీవిషయమునకుపచరించునని యే కైకొనవలసివచ్చినది. ఇదియిట్లుండ మేముతఱచు దేశాటనమొనర్చు కాలమున నొకప్పుడు మండపేట వెళ్లినప్పుడక్కడ నున్నట్టియు మహాపండితులగుటయేకాక యాపాదుకాంతదీక్షాపరులగు మహామంత్రవేత్తలగువారు మాయొద్దఁ దాము స్వయముగా నుపదేశము నొందఁగోరుటయేకాక తమశిష్యులలో నొకబుద్ధిశాలినిగూడఁ బ్రేరేపిరి. వారిరువురితో మాకీశక్తి లేశమును లేదని యెంతచెప్పినను "నవగోప్యాని కారయేత్" గనుకఁ దామిట్లు చెప్పుచున్నారనియే నొడువుచు

దలిడిరిగాని సుంతేని విశ్వసింపరైరి. పిదప నెట్టకేలకు వారిని వదలించుకొనుట దుర్ఘటమైనది. ఇంతవిచిత్రముగాఁ గాకున్నను ననేకస్థలముల నిట్టిరీతియే జరగుచువచ్చినది. మేమునుఁగొంతమందితో నుపాసనాబలమనియే యొప్పుకొని వారిని సంతోషపెట్టుచుండుటయుఁ గలదు. ఏమన? యథార్థము చెప్పినచో బొత్తిగా విశ్వసింపరుగదా! మండపేటలోని సంగతిని 72 వ పేజీలో సీసపద్యము నొదువునుగాన వలసినవారదె చూడఁగలరు. మున్నెవరికేని యియ్యది యేయుపాసనము వలననైన లభించియుండునేమో మాకుఁదెలియదుగాని మాకుమాత్రమట్లు రాలేదని యథార్థముగా వక్కాణించుచున్నారము. ఇందులకు బుద్ధిబలమును సహజమైన యాశుధారయును దానితోపాటు ధైర్యస్థైర్యములును పైనిశాస్త్రజన్య జ్ఞానాదికమును ముఖ్యకారణములు. అన్నిఁటికన్న నాశుధారయు ధైర్యస్థైర్యములును బుద్ధిబలమును మఱియును బ్రధానములు. ఇది మాయనుభవము. దైవకృపయనునది అన్నిఁటికిని గావలయును. అన్నిఁటితోపాటు దీనికిని నుండనిండు. కేవల దైవకృపమాత్రము పనిచేయదు. ఇఁక ధారణాశక్తింగూర్చి యభ్యాసము కారణమని యనేకులభిప్రాయపడుచున్నారు. వారింగూర్చి కొంతవ్రాయదలఁచియు వారును మంత్రశాస్త్రవేత్తలవలెనే విశ్వసింపరని మిన్నకుందుము. దాక్షిణాత్యుల యవధానమునకును మన తెలుఁగుదేశపువారి యవధానమునకును జాలవఱకు భేదముగలదు. అదిగూడ నవసరమనియెంచి యించుకవ్రాయుచున్నారము. మనయవధానము నూఱుగురికిఁ గవిత్వముచెప్పుట. వారునూఱుపనులేవో చేయుట. అందులోఁ గవిత్వము కడుస్వల్పమేయుండును. బాగుగఁ బరిశీలించిన మనయష్టావధానము వారిశతావధానపదమున కర్హమైనదని మాయభిప్రాయము. ఈసంగతి నానారాజసందర్శనములో గద్వాలలో తాతాచార్యులవారి యవధానమునుగూర్చి మేముచెప్పిన యుపన్యాసపద్యములు వెల్లడించును. ఇంతకును మనకు శతావధానమనఁగా శతలేఖిన్యవధానమని తేలినది. ఈయవధానమే భట్టుమూర్తి ప్రభృతులొనర్చినది. కావుననే ఆయాకవులకు "శతలేఖినీపద్యసంధాన ధౌరేయుఁ"డనియు "శతలేఖిన్యవధాన పద్యరచనాసంధాసురత్రాణుఁ"డనియు బిరుదులు విద్వత్సమ్మతమ్ములైయున్నవి. పైచెప్పిననే శ్రీమదభినవపండితరాయ విద్వన్మాడభూషి వెంకటాచార్యులవారు రచించియున్నారు. ఏతదనుసారముననే మేము ప్రప్రథమమున శ్లో॥ తత్తన్నామవమానసాదృతతమంవృత్తం తథావస్తుచ। స్వీకృత్య ప్రథమంశతాయసదయం తత్పాదమేకంవదేత్। భూయఃకైర్ణ్నచబోధితః క్రమవశాత్పాదత్రయం కీర్తయే। దేతన్నామ శతావధాన మధచేత్పద్యాని సంకీర్తయేత్॥ అని శతలేఖిన్యవధానమునకును, శ్లో॥ కావ్యోక్తిఃకవితో

క్తిరంచితకళావిద్భి స్సహభాషణం । పౌరాణోక్తిరమందలౌకికగిరో వ్యస్తాక్షరోక్తి
స్సమం । ధీమద్భిశ్చతురంగఖేలనమధో సంఖ్యేయపుష్పావళియో । యస్మింత్స్యాద్యుగ
పత్తదేవకృతినామష్టావధానాభిధం॥ అనియష్టావధానమునకును లక్షణము లేర్పఱచుకొ
న్నారము. ఈశ్లోకార్థము బందరు పద్యములకుఁ గ్రిందిభాగమున నుదాహరింపఁబడి
యున్న ఉపాధ్యాయోపయోగినియందుఁ బూర్తిగావివరింపఁబడియే యున్నది గాన
నిటవ్రాయఁబడదయ్యె. అష్టావధానమునకు మాత్రము తెలుఁగులోఁగూడ లక్షణము
మాచేతనే రచింపఁబడియున్నది. అదియిందుదాహరించెదము. శా॥ పౌరాణోక్తికవిత్వ
పుష్పగణనావ్యస్తాక్షరల్ లౌక్యగం।భీరోక్త్యంచిత కావ్యపాఠనకలా విద్భాషణంబుల్
ముదం। బారంగాఁజతురంగఖేలనము నీయష్టప్రచారంబులో।ప్పారఁగ శంకరా! యేక కా
లముననే యష్టావధానమ్మనన్॥ మేమేర్పాటుచేసికొన్న దింతమాత్రమేయైనను నిందు
లకు నెన్నియో రెట్లుకష్టమునంగీకరించి చేసినయవధానములు మాత్రమనేకములుగలవు.
ఈవిషయమున నెల్లూరు వెంకటగిరులు ముఖ్యముగా నచ్చటివారివ్రాఁతల మూలమున
మీకుసాక్ష్యమునీఁగలవు. శతావధాన విషయికవైలక్షణ్యమునకు విజయనగరము పూ
ర్వరీతిగనే సాక్షికాఁగలదు. ప్రకృతమీపుస్తకములో మాకు 30 వత్సరములు వచ్చు
టకుఁ బూర్వము రచించినయవధానపద్యము లున్నభాగమును బూర్వార్థ మనియుఁ
బదఁపడిరచించిన యవధానపద్యములభాగమును నుత్తరార్థ మనియువాడితిమి. ఉత్త
రార్థపూర్తి భగవదేకవేద్యముగాన ‘‘సశేషము’’ అని వ్రాయవలసివచ్చినది. రెండవ
కూర్పునందుఁ దిరిగియునెచ్చటనేని యవధానములు రచించుట దటస్థించినచో నాప
ద్యము లేకాక చిత్తుకాగితములుండియును బ్రికృతము సమయమునకుఁ దటస్థింపని న
ర్సారావుపేట మొదలగునవధానముల యందలిపద్యములుగూడఁ జేర్పఁగలము. ఇప్ప
టికిమావయస్సు రమారమి 32 సంవత్సరములు ఇందు తిరుపతికన్న వేంకటేశ్వరుఁడు
నాల్గుమాసములుపెద్ద. మేమిరువురమును శ్రీచర్లబ్రహ్మయ్యశాస్త్రులవారి ప్రియశిష్యుల
ము. ఆయాయీసంగతులు ప్రికృతగ్రంథమున నచ్చటచ్చట వెల్లడియగును. అందులో
బందరు పద్యములలోఁ జిన్నయక్షరములలో ముద్రించిన యుపాధ్యాయోప యోగిని
విస్పష్టముగా నొడువుచున్నయదిగాన వలసినవారది చూచుకొందురుగాక! ఇందలియ
వధానములేవో పదిపదకొండుదప్పఁ దక్కినవన్నియు నుభయకృతములే, నానా రాజ
సందర్శనమున ‘‘ఒకచరణంబతండు మఱియొక్కటి నేను’’ అనుపద్యముంజూడుఁడు ఆ
మాత్రమేని యేకైక కృతములుండుటకు నిటీవల మేము వేఱువేఱుచోటుల నివసించు
చుండుటయు సమయమున కిరువురమును జేరకుండుటయుఁ గారణములు, ‘‘ఒక్కరు

రచియించిరేనియును గాదగుఁ దిర్పతి వేంకటీయమై" అనిమా "జాతకచర్య" యను గ్రంథమున వ్రాసికొనియున్నారముగాన నెవరేది వ్రాసినను దత్కర్తృత్వ ముభయలకును నుండియేతీఱును. భేదముకూడ నంతగా నుండదనియే లోకుల యభిప్రాయము. నిజముగా నట్లేయైయుండునని మేమును ననుకొందుము. రాజులపై మేము రచించిన పద్యముల నన్నింటిని వేఱుఁజేసి "నానారాజ సందర్శనము" ను పేర నింకొక గ్రంథమును గూర్చితిమి. ఈయుభయ గ్రంథములందును సాధ్యమైనంతవఱకు నాశుధారాకవిత్వమే యుండును. రాజ సందర్శనములో మాత్రము చెఱి సగమువఱకు నాశుధారాకవిత్వమేయైనను తక్కిన సగమును నట్టిదికాకపోవచ్చును. అనఁగాఁ గాకితము పుచ్చుకొని వ్రాసినదియని మీరూహించుకొందురు గాక! ఆశుకవు లే గ్రంథము రచించినను నెట్టి కల్పన ఘటించినను జిరకాల మాలోచింపరని మాయనుభవము. కల్పనతోఁచుటయే తడవుగాని పద్యరచనకు నేవిధమైన యాలస్యమును నాశుకవుల కవసరముండదని దృఢముగా మేము చెప్పఁగలము. ఇది కొందఱి కతిశయోక్తిగాఁ దోఁచినను వారి యాక్షేపణకు మేము పాత్రులమగుచున్నారమని విన్నవించికొనుచు, నిప్పటికే విస్తరించి వ్రాసితిమను విసువుతో నింతట విరమించెదము.

ఇట్లు,

తిరుపతి వేంకటేశ్వరులు.

# విషయసూచిక.

## పూర్వార్థము.


| పేజీ. | | ఊరు. |
|---|---|---|
| 1 | ... | కాకినాడ. |
| 9 | ... | అమలాపురము. |
| 12 | ... | ఏలూరు. |
| 15 | ... | బందరు. |
| 24 | ... | చెన్నపట్టణము. |
| 25 | ... | నెల్లూరు. |
| 30 | ... | వెంకటగిరి. |
| 40 | ... | విశాఖపట్టణము. |
| 42 | ... | బెజవాడ. |
| 43 | ... | విజయనగరము. |
| 49 | ... | క్రొత్తపల్లె. |
| 56 | ... | గద్వాల. |
| 57 | ... | నర్సాపురము. |
| 61 | ... | మొగల్తుర్తికోట. |
| 63 | ... | కాకినాడ. |
| 65 | ... | పిఠాపురము. |
| 67 | ... | గుంటూరు. |


## ఉత్తరార్థము.


| పేజీ. | | ఊరు. |
|---|---|---|
| 69 | ... | కిర్లంపూడి. |
| 71 | ... | కోటరామచంద్రపురము. |
| 72 | ... | ఆలమూరు. |
| 74 | ... | క్రొత్తపేట. |
| 74 | ... | పాలవేరు. |
| 78 | ... | గజపతినగరము. |
| 79 | ... | విశాఖపట్టణము. |
| 81 | ... | నర్సారావుపేట. |
| 81 | ... | కేశనకుర్రు. |
| 82 | ... | రెడ్డిపాలవరము. |
| 83 | ... | అనకాపల్లె. |
| 84 | ... | శ్రీకాకుళము. |
| 90 | ... | ఉర్లాము. |
| 92 | ... | మందసా. |
| 93 | ... | తిరుమాలి. |
| 94 | ... | నూజివీడు. |
| 102 | ... | తోట్లపల్లూరు. |
| 103 | ... | ఏలూరు. |
| 104 | ... | నూజివీడు. |
| 106 | ... | వానమామల. |
| 118 | ... | బెజవాడ. |
| 121 | ... | చెన్నపట్టణము. |
| 123 | ... | రాజమండ్రి. |

శ్రీమత్పరదేవతాయైనమః.

# శతావధానసారము.

## తిరుపతివేంకటీయము.

(పూర్వార్థము.)

ఖర సంవత్సర ఆశ్వయుజ బ॥ ౮ శనివారము కాకినాడలో శతావధానమందు రచించిన 103 టికిఁ గొన్నిపద్యములు.

(సంశయించు సభానాయకునింగూర్చి చెప్పినది)

చ॥ నిలిచితిమె వేయి పద్యములనేర్పలరంగను సంస్కృతాంధ్రభా
షలఁ దగఁ జెప్ప నేర్తు మని చాల ప్రతిజ్ఞ వహించినట్టిమే
మెలమిని నూఱు పద్యముల నిప్పుడు చెప్పుట కెంతగొప్పయా?
నిల వరబాదమన్వయనదీశసుధాకర? వేంకటాభిధా.

(శ్రీరామమూర్తి) సీసము.

శ్రీమద్ధరణిజాత సీమంతినీమణీ హాసద్విగుణిత ప్రభాబ్జకుండు
నమితనిర్జరసంఘ కమనీయమకుట సంఘటితరత్న ప్రభాకలితపదుండు
మహితమసృణ వనమాలాకలితగంధ వాసిత దిక్చక్ర వాళకుండు
ఖండితామరశత్రు మండల మణిగదాదండమండిత భుజాదండకుండు

తే॥గీ॥ భానువంశాబ్ధిసోముండు వరగుణుండు
నైన శ్రీరామచంద్రుం డనంతకృపను
సకల సంపత్సమృద్ధులఁ జక్క నిచ్చి
ధరణి రక్షించు నాచంద్రతారకముగ. ౧

(విక్టోరియా రాణిగారు) మత్తకోకిల.

నీరధారలు లేనిభూముల నీరధారల ముంపుచున్
సారవత్తర మైనధాన్యము చక్కఁ బండఁగఁజేయుచున్
భూరిసౌఖ్యము మానవాళికిఁ బొల్పుమీఱఁగఁ జేయువి
క్టోరియాభిధరాణి నెన్నఁ బటుల్ జగమ్మున లేరుగా. ౨

(స్త్రీవర్ణనము) సీసము.

నీరజాతముఁ బోలునెమ్మొగమ్మున మేలుకస్తురినామమ్ము కళలుగులుక
రంగారఁ గట్టినబంగారుసరిగంచుచీర పాదములపైఁ జిందులాడ
వలలోఁ బడినజక్కవలఁబోలి కుచపాళి కంచెల ఖండించుకరణి నిగుడ
నిరువంకఁ గువలయసరములు దాపిన ట్లతినీలనేత్రాంతగతులు సెలఁగ.
తే॥గీ॥ చెలి యొకతె వచ్చుచున్నది చెలువుఁగూడి
యలరుపిల్తునిమేల్బావుట మ్మనంగ
దానిఁ గూడంగఁ గల్గినమానవులకుఁ
వేతె నాకాబలారతుల్ గోర నేల. 3

(ఇంగ్లీషువిద్య) మత్తేభము.

తిరిపెం బెత్తెడివారి నెయ్యది మహాదేవేంద్రుఁలం జేయునో
పరసీచాన్వయజాతు నెయ్యది మహావంశోత్తముఁ జేయునో
ధరణిఁ వైదికునైన నెయ్యది తగఁ దా హూణుఁగాఁ జేయునో
వరశోభాకర మట్టిహూణకల నే వర్ణింపఁగా నేర్తునే. ౪

(అతిబాల్యస్త్రీ వివాహము) చంపకమాల.

జనములు చిన్నికన్నెలకు సత్వర మొప్పఁగఁ బెండ్లి చేసినన్
ఘన మగు తెల్వి లేకునికిఁ గన్నియ లప్పుడు పెండ్లి యాడి యా
ననమున నాత్మకుం దగనివాఁడయినన్ దిగనాడి యాతనిన్
ఘనత వోలంగ జారరతికాంక్ష లొనర్చిన దోస మాఁజుమీ. ౫

(దేశాటనము వలనిలాభము)

ఆ॥వె॥ దేశచాలనంబు తెల్వి పుట్టఁగఁ జేయుఁ
గరుణ మనమునందుఁ గలుగఁ జేయు
నతిథిపూజలందు నాసక్తి పుట్టించు
ధైర్య మిచ్చు రిక్తదశ నడంచు. ౬

---

ఇయ్యెడ రాజయోగి యను పత్రిక.

మా కాకినాడపురమ్మున పిఠాపురం రాజాగారికాలేజిలో ఖరసం॥ ఆశ్వయుజ బ ౩ నాఁడును మరల నా బ ౧౪ నాఁడును బ్ర॥ శ్రీ॥ చెళ్లపిళ్ల వెంకటాచలశాస్త్రి

(రామరావణ యుద్ధము) శార్దూలము.

రాముం డప్పుడు బాణసప్తకముచే రక్షోవరున్ గొట్టినన్
భీముండై దశకంధరుండు విపులాభీలాతిహేతిచ్ఛటా
ధామస్ఫూర్జితవీతిహోత్రుఁ డగుచున్ ధైర్యంబు పెంపారఁగా
భూమాత్రమ్ముల రాము నేయ నపు డాపోరయ్యె ఘోరమ్ముగన్. ౭

(ప్రాతఃకాలము) మత్తేభము.

కమలమ్ముల్ వికసింపఁ గోకవితతుల్ కాంతిన్ జెలంగన్ దగన్
విమలాకాశమహాంతరాళమున దీప్తిజ్వాల లింపారఁగా
గమలాప్తుం డుదయింపఁ దూర్పుమలపైఁ గాంతిచ్ఛటల్ తారకా
సముదాయమ్ముల జాఱెఁ దెల్వి గనియెన్ సర్వప్రపంచమ్ములున్. ౮

(భోగముదాని సిగపూవు) ఉత్పలమాల.

సూనము చూడు మిత్రవర? సూనశరార్తభుజంగసంఘస
న్మానితవారయోషిదసమాననవాంబుదకేశపాశస
మ్మానము గాంచి మించెడు ఘుమంఘుమవాసితభర్మనిర్మితా
న్మూనవిభూషణం బయి మహోన్నతభాగ్యదశావరీతమై. ౯

(కాకినాడలోని యుదకసదుపాయము)

తే॥గీ॥ బచ్చువంశాబ్ధిసోముండు వరగుణుండు
గర్వదూరుండు రామేశఘనుఁడు పేర్మి
గచ్చుకుండ్లను గట్టించి కడపె జలము
కాకినాడపురమ్మునఁ గఱవు దీర. ౧౦

(సభానాయకుఁడు)

తే॥గీ॥ గుణగణాఢ్యుండు రసికుండు కుశలమతియు
పండితోత్తమహృత్పద్మభానుమూర్తి
దానకర్ణుండు దుర్జనదానహరుఁడు
సభకు నాయకుఁడై యుంట సమ్మతంబు. ౧౧

---

దివాకర్ల తిరుపతిశాస్త్రులవారివలన విద్వజ్జన మహాజనులసాన్నిధ్యమ్మున శతలేఖినీ క
విత్వతంత్రము నడిపింపఁబడినది. ఆసభలు మ॥ రా॥ రా॥ తోలేటిలక్ష్మీనరసింహాము
.....గార్లవలనఁ గూర్పంబడినవై కాకినాడ జగన్నాథపురములలోనుండు పెక్కండ్రు

(శ్రీరామమూర్తి) సీసము.

శ్రీమత్కనత్ప్రభాస్తోమసంగతమేఘ మన జానకినిఁ గూడి తనరువాఁడు
అబ్జమ్ముపై నొప్పునళిచందమున మొగమ్మున మృగీమదనామ మొనరువాఁడు
అంజనాచలముపై నలరారుబాగ్ధనియనఁ బీతపటము మైఁ దనరువాఁడు
నీలశిలఁ గాలునిర్ఝరావగ యన నురమున హారముల్ వఱలువాఁడు
తే॥గీ॥ నైన శ్రీరామచంద్రుఁ డనంతకృపను
గాకినాడసభాసీమఁ గలసి యున్న
సర్వమానవులను బ్రోచు సకలసంప
దల నొసంగుచు నాచంద్రతారకముగ. ౧౨

(ఆదిశక్తి) చంపకమాల.

నిరతము మానసమ్మునను నేర్పునఁ గొల్చెద శక్తి భక్తితో
సరసిజసంభవాదిదివిజవ్రికరార్చితపాదపంకజన్
సరసిజమిత్రచంద్రమఉషర్బుధరూపవిలోచనోజ్జ్వలన్
దిరుపతివేంకటేశ్వరసుధీమణిగీతసహస్రనామకన్. ౧౩

(ఉద్యానవనము) ఉత్పలమాల.

మేలగుపుష్పకాననము మిత్రుఁడ? చూడుము వేడ్క మీఱఁగా
బాలరసాలశాలిపికపాళిమధువ్రతపాళిగానలీ
లాలలితంబు సంతతరథాంగమరాళయుగాభిశోభితో
న్నీలదనంతపద్మరమణీయసరోవరరాజమానమున్. ౧౪

(బృందావనము)

తే॥గీ॥ డంబు మీఱెడిబృందావనంబు చూడు
మంబుజాక్షుండు కాంతాజనంబుతోడ
నిచట వసియించుటను జేసి యిది సమస్త
లోకములలోన మిగుల సుశ్లోకమయ్యె. ౧౫

---

పండితోత్తములచేతను.........నొప్పియుండె. అపుడు పైవిద్వత్కవులిరువురును శతఘంట కవిత్వమారంభించి యేబదిపద్యంబులాంధ్రంబున నేబదిశ్లోకమ్ములు సంస్కృతమ్మునఁ జేరి రెండుచరణంబులుగాఁ జెప్పిరి. ఆపద్యములనే శ్రీరాజయోగి యవధాన

(లక్ష్మి) మత్తేభము.

కలధౌతాంబరుదేవి నామనముగన్ గాంక్షింతు నెక్కాలమున్
గలధౌతోజ్జ్వలదంగవిభ్రమకళాకళ్యాణజాలాస్పదన్
గలధౌతోదర ముఖ్యనిర్జరమనఃకంజాతసూర్యాయితన్
గలధౌతాదిధనాభిశోభితమహాగారావళీవాసినిన్. ౧౬

(కఱవు) శార్దూలము.

ధారాపాతము లేక సస్యవితతుల్ తప్తమ్ము లయ్యెన్ గదున్
జేరెన్ సర్వజనంబు నీపురము నే జీవింప, వారందఱిన్
శ్రీరామేశఘనుండు ప్రోచి మును దా శ్రీవృష్టినాఝామమున్
బాఱన్ దోలెను దానిఁ గోర మరలన్ బాగెట్లుగన్ దెల్పుమా. ౧౭

(కావ్యము) స్రగ్విణి.

సారరాజన్యులన్ జక్క మెప్పించుచున్
జారువాక్చిత్ర విస్తారపద్యమ్ములన్
సూరిచేతోలసత్సూనసౌరభ్యమై
మీఱుకావ్యమ్ము నెమ్మిన్ బ్రశంసించెదన్. ౧౮

(వేశ్య) భుజంగప్రయాతము.

చలాపాంగదృష్టి ప్రసారమ్ము చేతన్,
విలాసమ్ములన్ జూపి విత్తమ్ము లాగున్
గలావిద్విరాగిప్రకాండమ్ము నైనన్
గలంచున్ భువిన్ విత్తకాంతాజనంబా. ౧౯

(చంద్రోదయము) ఉత్పలమాల.

శ్రీరమగేహముల్ గునుకఁ జేయుచుఁ గోకములన్ గలంచుచున్
జారుచకోరసంతతులఁ జక్కఁగ వెన్నెల నాదరించుచున్
మారునకున్ సహాయుఁడయి మానినులన్ గలఁగంగఁ జేయుచున్
మీఱెడుఁ జందురుఁ డుజ్జ్వలతమిస్రమహీధరవజ్రివజ్రమై. ౨౦

---

ముంబట్టి ప్రకటించును. శతఘంటకవిత్వము చెప్పుట మిగుల నరుదైనకార్యము ఈయాంధ్రదేశమ్మున నిట్టిపనులు చేసెడివారిలోఁ బ్రసిద్ధులు. శ్రీమాన్ మాడభూషి వేంకటాచార్యులవారును బ్ర॥ శ్రీ దేవులపల్లి సుబ్బారాయశాస్త్రి తమ్మన్నశాస్త్రిగార్లును

(మన్మథోపాలంభన) ఉత్పలమాల.

నీరజవాసయై తనరునీరధిపుత్త్రికిఁ బుత్త్రకుండవై
నీరజశత్త్రుఁ గూడి నవనీరజగంధుల నేఁయ న్యాయమా?
నీరజసూనముఖ్యశర? నీరజవిష్టరసోదరా? నినున్
నీరజముఖ్యసూనముల నేర్పునఁ బూజ లొనర్తుఁ బ్రోవరా. ౨౧

(కేవలవేదపాఠకుఁడు) సుగంధి.

"వేద మెల్ల నభ్యసించి వేత్తృతావిహీనుఁడై
మీఁదఁ గర్త జాల మెల్ల మేలుగా నొనర్చినన్
లేదు లేదు లేదు పుణ్యలేశమైన నంచు నా
వేదమే వచించుఁ గాన వేది వేత్త గావలెన్. ౨౨

(ఆసుపత్త్రి) శార్దూలము.

నీరోగార్త జనాళికిన్ శరణమై నీరోగులన్ జేయుచున్
శారీరాదిసమస్తపుస్తకలసత్సారమ్ము నింగ్లీషుభా
షారీతిన్ గృతిచేయుడాక్టరులచేఁ జారుప్రభాభాసురం
బై రాజిల్లెడియాసుపత్త్రిఁ గన నాహా! సౌఖ్య మొప్పారెడున్. ౨౩

(నాటకులు) చంపకమాల.

సలలితనాట్యచిత్రముల సభ్యులచిత్తము లుల్లసిల్లఁగా
బలువడిఁ జేయుచున్ మిగులఁ బావనమై తనరారువిష్ణు చ
ర్యల శివచర్యలన్ గమలజానుచర్యల నెప్డుఁ బాడుచున్
వెలయుదు రిట్లు నాటకులు విశ్వజనీనకళాధురీణులై.

శార్దూలము (శార్దూలము.)

ఘోరాకారము సర్వహింసకమునున్ గుహాంతరావాసమున్
రారాజద్ధరణీధరాకరకవక్త్రమ్మున్ మహాభీలగం
భీరారావపలాయమానమహిషీ భీత్యుద్గతాభీల సం
చారానేకమృగాళిదిఙ్నిచయమున్ శార్దూలమున్ జూడుమా. ౨౪

---

నైయుండిరి. పైవారు బాల్యవయస్సులోఁ బ్రస్తుతపుఁ బండితులవలె నీతంత్రమును సమర్థించినట్లుగా వినము. ఇది బహుకష్టతరమగుపనియును బూర్వకవులలోఁ గూడ నొకరిద్దరిచే మాత్రమే చేయఁబడినట్లును గానుపించును........ప్రస్తుతపుఁబండితులు

(ఉపరతి) రూపకాతిశయోక్తి.

క॥ ఘనవితతి చంద్రుఁ గప్పెను
గనకలతన్ బూలు పూసెఁ గనకకనత్కుం
దనవసుమం బదరె నళియుఁ
గనకముదటి జేరెఁ గాంత కాంతుని గనయన్. ౨౬

(సీతాకళ్యాణమ్) ఉపజాతిః.

ఏనామనూనాకృతిభాసమానాం
మత్పుత్రికాం తే ప్రదదే హి జాయాం
తథాచ కించిత్తు లపామి సంజ్ఞా
శాస్త్రం త్వయైషా విధినేవ మాన్యా. ౨౭

(త్రిమూర్తయః) పృథ్వీ.

పురాంతకమురాంతకద్రుహిణరూప మీడే మహః
కృపామృతఝరీలసన్నయనసీరజాతం తతం
సమస్తమునిరాణ్మనఃకమలభాస్కరం సత్కరం
సురేంద్రముఖదేవతామకుటరత్నశుంభత్పదం. ౨౮

(ఆంజనేయః) రథోద్ధతగతిః.

మారుత్సుత మముం సదా హృది భజే
హరిపరిభువరం విశాలకరుణం
కుజారమణవజ్జలేజముఘుపం
సదానరజనీచరాళిహరణం. ౨౯

(మరణసమయః) క్షమా.

యమభటనికరే సన్నిధిం సంగతే
మతి రతిచపలా జాయతే దుఃఖతా
భయమపి పృథులం బాధతే మానసం
నచగమనమతి ర్దారపుత్రాశయా. 30

---

తర్క వ్యాకరణములలో మంచిసమర్థులగుటచేత వీరు కేవలకవులు కాక విద్వత్కవుల నియుక్ జెప్పఁదగియున్నారు వీరిఁబట్టియే వీరిగురువులగు బ్ర॥ శ్రీ॥ చర్లబ్రహ్మయ్య శాస్త్రిలవారి పాండిత్యాధిక మూహింపవచ్చును........ .....ఈయిరువురుపండితు

(సమస్య) బకము న్వడి మ్రింగుచున్న బల్లిం గనుమా.

క॥ ప్రకటతరకవ్యగంతుల
సుకులోదధిపూర్ణచంద్ర! సూరిజనేంద్రా!
సుకరముగ మత్కీకాశా
బకమున్ వడి మ్రింగుచున్న బల్లిం గనుమా. 30

(సమస్య) అంధుం డర్ధనిశీథమందుఁ గనె నయ్యర్కేందుబింబమ్ములన్.

శా॥ పుంధర్మేతసరస్వతీకవులతో భూపాలకుం డాదితే
యాంధస్తీక్ష్ణగభస్తిబింబముల దీవ్యద్వృత్తి వర్ణించి స
ద్గ్రంథమ్ముల్ రచియింపుఁడీ యనినఁ దద్గ్రంథానుసంధానని
దాంధుం డర్ధనిశీథమందుఁ గనె నయ్యర్కేందుబింబమ్ములన్. 32

శ్రీ. శ్రీ. శ్రీ.

(అసూయచే సభకురాని కుకవులు)

చ॥ తెలుఁగుల నించుకంతఁ గని తేలికకబ్బము లల్లునట్టివా
రలు వరసంస్కృతాంధ్ర కవిరాజవిరాజితమై కరంబు పెం
పలరుసభాంగణంబున కహా! పిలువన్ దగ రాఁదలంతురే?
యిల వరబాదమన్వయనదీశ సుధాకర! వేంకటాభిధా. 1

క॥ నీరసపుబకము దగఁ దా
సారస మగునా? కరీంద్రిసమతం గనునా?
సైరిభము, కుకవిజనుఁ డిల
సారతరకవీంద్రుఁ డగునె? చర్చింపంగన్. 2

క॥ నాకబలిపల్లరమ్ముల
నాఁకట జీవించుకుకవు లరుగుదురే? లస
న్నాకనిలయకవిసమకవి
నాకాధిపు లున్నసభ కనాతురు లగుచున్. 3

---

లును..............శ్రీ బాదము వెంకటరత్నముగారియింట నొకపరియును అష్టావధానముచేసియున్నారు అందలి విశేషములు మఱియొకసారి ముచ్చటింపఁదలఁచి యిటిప్పకీయుదంతము సాంతంబుచేసెదము...................(అనియున్నది.)

తే॥గీ॥ ‘‘ఫలవిఘాతమ్ము గల్గెడి బ్రాహ్మణునా’’ క
టంచుఁ బల్కెదు రఁట గృహమంద పొంచి
తమకుఁ గల్గెడిభంగమ్ము తా మెఱుంగ
రహహా! యేమందుఁ గుకవులయాగడంబు. ౪

సీ॥ వంకగంధావాప్తిఁ బరఁగెడిసూకరం బరుగునే? పన్నీటిసరసులకును
నింటఁబ్రిగల్భమ్ములెలమిఁ బల్కెడిబంటు చేరునే? రణఘోరసీమలకును
గోటరమ్ముల ముగ్గుగుడ్లగూబలపిండులాసచేయునె? ప్రాతరాతపముల
కనవరతాంగనాజనలోలుఁ డరుగునే? కావ్యయోధ్యాప్రయోగగయ [లకును;
తే॥గీ॥ ద్విజగణోత్తమకవిరాజదీప్తమైన
సభకుఁ గుండలి చేరునే? చనిన శిరము
నెత్తునే? వంచుకొని మూల నిరుకుఁ గాని
రమ్యతరకీర్తి? వేంకటరత్నమూర్తి. ౫

శ్రీ. శ్రీ. శ్రీ.

నందన సం॥ శ్రావణములో నమలాపురము శతావధానములో రచించిన 100 టికిఁ గొన్నిపద్యములు.

(కాళియమర్దనుఁడు)

క॥ కాళియమర్దనుఁ గొల్చెద
నాళీకవిలాసనయను నతసురవరు గో
పాళీగోపాళీయుతు
మాళిగతమయూరపింఛు మాధవు ననఘున్. ౧

(కృష్ణకృతార్జునోపదేశము) పంచచామరము.

సమస్తమున్ మృషా సుమీ నిజమ్ము పాండునందనా!
భ్రమ న్నశింపఁజేసి చూడు బంధువెవ్వఁడో? మదిన్
నిమిత్తమాత్ర ముండి నీవు నీదుశస్త్రపంక్తులన్
గ్రిమమ్ముగా నరిన్ హరించి రాజ్యమున్ గ్రహింపుమా. ౨

---

చ॥ సురుచిరమాధురీ మహిమశోభిలుచుండెడి యాశుధారచే
సరసులమానసమ్ము లనుసస్యములెల్ల నిగుర్పఁజేసి పెం

(భీష్ముఁడు) సీసము.

ఎవ్వాఁడు ఖండించె నేపుమీఱెడిపాండునందనుసేన నానంద మొప్ప
నెవ్వాఁడు విష్ణుచే నెలమిఁ జక్రమ్ము దాఁ బట్టించి ప్రతినను భంగపఱిచె
నెవ్వాఁడు శరముల నెసఁగఁ దల్పముచేసి బాగుమీఱఁగ నందుఁబవ్వళించె
నెవ్వాఁడు మాఘశుద్ధైకాదశీతిథి హరివాసమునకుఁ దా సరిగఁ బ్రీతి
తే॥గీ॥ నట్టిభీష్ముని సర్వవేదాంతతత్త్వ
నీరరాశిఘటోద్భవు నిర్జరేశ
ముఖ్యసంస్తూయమానసంపూర్ణబలుని
వర్ణన మొనర్చ కొలఁది యెవ్వారి కొదవు. ౩

(శతావధాన విఘటకాః) ప్రహర్షిణీ.

యే కేచి చ్ఛతకవయో యథా పతేయుః
కుర్వంతు ప్రతిచరణం తథా ప్రయత్నం
లోకే దుర్జనయశసే స ఏవ తేషాం
నో బాధా భవతరుణీవశా త్కవీనాం. ౪

(సీతారామః) మణిబంధవృత్తమ్.

భావయ సీతారామ మముం, కామద మారా దాజిసుతం
నిర్జరమాన్యం స్తుత్యగుణం, నిర్జితశత్రుం సజ్జనదం. ౫

(సమస్య) అభిలషతి హి వేశ్యాలింగనం సిద్ధయోగీ.

శ్లో॥ విపిన మధివసంతం మానిరాడ్ఋశ్యశృంగం
స్వనగర ముపనేతుం తద్గతా వారయోషాః
వర మతియుతిబుద్ధ్యా సస్త్రియా అజ్ఞతాయా
అభిలషతి హి వేశ్యాలింగనం సిద్ధయోగీ. ౬

---

పలరఁగఁ గోనసీమను మహాప్రతిభం గని తేజరిల్లు నీ
తిరుపతివేంకటేశ కవిధీరుల నెంచ విరించి శక్యమే. ... ... ... ...

క॥ ధారుణి నీసదృశమే, పారెడు వరతారహీర హారాబ్జలస
చ్ఛారద నారదనారద, పారదముల గెల్చుచున్ సభాస్థలి నెందున్.

విధేయుఁడు
భాగవతుల కృష్ణశాస్త్రి. అని యున్నది.

(సమస్య) వర్షోదయం వాంఛతి రాజహంసీ.

శ్లో॥ కీర్త్యా స్థిరాయాం భవత స్థిరాయాం
మందాక్షభారేణ విలోకితుం తాం
అసూయయం త్యాపది మగ్నకామా
వర్షోదయం వాంఛతి రాజహంసీ 2

(సమస్య) వ్యాఘ్రో మృగం వీక్ష్య హి కాందిశీకః.

శ్లో॥ శృతేఽపి మన్నామని కాందిశీకో
రామో భవే దిత్యభయం వసంతం
సీతే త్యవోచ ద్దశకంధరం చే
ద్వ్యాఘ్రో మృగం వీక్ష్య హి కాందిశీకః. ౮

(సమస్య) కువిందరాజం మనసా స్మరామి.

శ్లో॥ దుశ్శాసనే నాపహృతాంశుకాయాం
హతా త్సభాయాం ద్రుపదాత్మజాయాం
తదీయమానావనవస్త్రదాన
కువిందరాజం మనసా స్మరామి. ౯

(సమస్య) చంద్రోదయం వాంఛతి చక్రవాకీ.

శ్లో॥ బందీకృతే ర్కే దశకంధరేణ, సదా స్థితే చందిమసి స్థిరాయాం
వధం విధాతుంకిలతస్యరామ, చంద్రోదయం వాంఛతి చక్రవాకీ. ౧౦

(సమస్య) మృగీ మునిం పుత్ర మసూత సద్యః.

శ్లో॥ తపోవనే సత్త్వవివాదశూన్యే, మునేః కళత్రంచ మృగీ చ కాచిత్
గర్భం దధా తత్రము నేశ్చవత్నీ, మృగీమునింపుత్రమసూత సద్యః. ౧౧

(సమస్య) భార్యాం నమతి సోదరః,

శ్లో॥ సుశీలేన సమాయుక్తా, ముత్తమశ్లాఘ్యవర్తనాం
పతివ్రతాగ్రణీం భాతుర్, ర్భార్యాం నమతి సోదరః ౧౨

(సమస్య) అవందత సుతం తదా.

శ్లో॥ ఇవటూరికులాబ్ధీందో, శాస్త్రిణ మల్లయనామక
వసుదేవో విష్ణురూప, మవందత సుతం తదా. ౧౩

(సమస్య) మానవతీలలామ కభిమానమె చాలును జీర నేటికిన్.

ఉ॥ ఓనవనీతచోర? కృప యుంచి పటమ్ముల నిచ్చి వేగ మా
మానము గావుమన్న వ్రజమానిని పల్కుల కెంతొ వింతన
వ్వాననసీమ దోఁపఁ గమలాక్షుఁడు దా నిటు పల్కె మానినీ?
మానవతీలలామ కభిమానమె చాలును జీర నేటికిన్. ౩

శ్రీ. శ్రీ. శ్రీ.

విజయ సం॥ ఆషాఢములో ఏలూరిలోని రెండవధానములలోని ౫౭టికిఁ గొన్నిపద్యములు.

సీసము ముసలిమగఁడు, పడుచుభార్య)

ద్రవ్యసంజాతంబు దగ లేదటంటిమా మూల్గుచున్నది మూలమూల లంటి
శయనగృహాదులు సఖి? లేవటంటిమా యువి యపారముగ నున్నవి యెసుమ్ము
వెనుక దక్షత యెవ్వరును లేరటంటిమా తలవెంట్రుకలకన్నఁ గలరు హెచ్చు
ఉన్నయూరునఁ బెద్ద లున్నవారంటిమా! సజ్జనవ్రాత మేచక్కఁ జూడ;
తే॥గీ॥ నయిననామదికే మొస్వాస్థ్యమ్ము లేదు
అతివరో! చెప్ప నాకు సిగ్గయ్యెడుఁ జుమి
యంచు నీలాటిరేవున మించిమించి
పల్కుచుండును వృద్ధుని బాలభార్య ౧

చంపకమాల——పకోడీ.

కరకరలాడు క్రొంచెమగుకారము గల్గుఁ బలాండువాసనా
హారమగుఁ గొత్తిమీరయును నల్లము గన్పడు నచ్చటచ్చటన్
ధరను బకోడిఁ బోలెడు పదార్థము లేదని తద్రసజ్ఞు లా
దరమునఁ బల్కుచుందు రది తాదృశమే యగునంచుఁ దోఁచెడిన్. ౨

---

ఇమ్యెడ దేశోపకారియను పత్రికలో (౧౮౯౩ సం-౬ అగస్టు.)

ఆర్యులారా? సభాధ్యక్షుని యనుమతినొంది నేనుజేసికొను విన్నపము పెడచెవినిబెట్టక యాలకింపుఁడు, చతుర్విధకవిత్వంబులలో నాశుధార దక్కఁదక్కినకవిత్వములకు శ్రమయుండినను గవియిచ్చవచ్చినంతవఱకాలోచించఁదగు నవకాశముండుటచే నంతకు నాశుధారయే యతిప్రయాసమని నేను నొక్కి వక్కాణింపఁగలను.

సీసము — జారులు.

తేనిసింగారంబు మేనఁ బూనెడుబుద్ధిఁ గ్రొత్తబట్టలుకొన్నికొంచుఁగొంచు
తనశిరోజమ్ముల ననుదినంబునను సంపెఁగనూనెచే దువ్వి పెంచుకొంచు
తండ్రిసంపాదించుధనము దొంగిలి దాని భోగాలకును ధారఁబోసికొంచు
చెలికాండ్రమాటలు చెవిఁబెట్టితల్లిదండ్రులమాటవిసమువాక్కునుగాంచు,
తే॥గీ॥ ధనము దొరకక పోయిన ధనిగృహమ్ము
లందుఁ జోరత్వమున ధనమందుకొనుచు
నిందనందునఁ జెడిపోయి నిందలకును
బుట్టలై యొప్పుచుందురు జారపురుషు లకటా! ౩

సీసము — కలియుగరీతి.

వేదవేదాంగాది విద్యల విడనాడి బ్రాహ్మణు లింగ్లీషుభాషు లైరి
క్షత్రధర్మంబునఁ జరియించు రాజకులంబెల్లఁ జేత హలమ్ముఁ బూనె
వాణిజ్యవృత్తిచే వఱలుకోమటులెల్ల యజ్ఞయాగాదికృత్యపరు లైరి
ద్విజసేవకత్వవృత్తిని జీవనము సేయుపాదజుల్ ద్విజసేవ్య పదము గనిరి,
తే॥గీ॥ హూణులెల్లను రాజ్యపరిపాలు లైరి
గౌరవము లేనివా రధికారు లైరి
పేరులేనట్టివారు కుబేరు లైరి
కలియుగపుఁజర్య లేమనఁగలము మనము. ౪

సీసము — వేశ్యారీతి.

రంగుమీఁజెసు గాగరాలచేఁ బూలచే తేనిసింగారమ్ము మేన నూను
మీసాలపై తేనెతో సమానంబైనమాటలచే జాఱుమనముదొబ్బు
సంసారమున జ్ఞాని సంచరించెడురీతి జారులతోడఁ దా సంచరించు
జనులందఱును గూడ జారపూరుషులైన లోకోపకృతి యంచు లోన నెంచు,

---

నేఁటిదినమున సమాజమునలంకరించినట్టియు శతలేఖినీపద్యసంధాన ధౌరేయులగు నట్టియు నీదివాకర్ల తిరుపతిశాస్త్రి గారియొక్కయు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారియొక్కయుఁ గవితాపరిభావమునుగూర్చి కొంచెముముచ్చటింపుదము, ఇప్పుడు వీరిని నేను దశఘంటావధానము చేయుఁడని కోరుట శతావధానాటవిం జెండాడఁదగు వీరికవితాధారకిది యొకయడ్డని కాదు. వీరలు పదిశ్లోకమ్ములెంతలోఁ జెప్పుదురోయను కుతూహలమ్ముచేతనే కోరితిని, అది వారిరువది నిమిషములలో నెరవేర్చినసంగతి యుత్తరియెల్ల

తే॥గీ॥ జారధనమెల్ల ద్రొబ్బి పకీరుఁజేసి
మరల వాఁడరుదేర నమ్మ నునుకొల్పి
తాను గనుపట్టక యె వానిఁ బోనడంచుఁ
జెప్ప తలనొప్పి వేశ్యల చెడుగుణములు.

కందము—గంజాయి.

మందత గలుగం జేయు న। మందానందం బొనర్చు మానసమునకుం
గొందఱితత్త్వమ్ములకును। గందరగోళం బొనర్చు గంజాయి తగన్.

(నూత్నవధూః) పుష్పితాగ్రా.

మహారపిచ ముహుః స్వకాళిజాలై। రతిమృదువాక్యరసేన బోధితాపి
స్వయమపిచ తథావిధానురాగా।శయనగృహం నచ యాతి వై నవోఢా

(అధరసుధా) వియోగినీ.

న సితా నచ గోస్తనీఫలం। పరితిమా మేతి రసస్యయస్యవా
పరిపింబతి తం రదచ్ఛదం। పురుషో య స్తతు గర్హతే సుధాం.

(భాగవతుల హరిశాస్త్రిణః) శార్దూలః, శ్లేషః॥

శ్లో॥ శ్రీమద్భాగవతాన్వయాంబుధి విధూ రాజత్కలాపాలకః
పాణిన్యుప్తసుదర్శనశ్చవిబుధారాధ్యాంఘ్రి యుగ్మాంబుజః
సత్యాసక్త హృదంతరో నిరుపమ శ్చానంత గోవర్ధనః
పాయా దేష హరి ర్యథా స చ హరి స్సర్వాఘపధ్వంసకః

(విభూతిఫలం) పుష్పితాగ్రా.

హృదయ మివ సతా మతీవ శుద్ధం। విలసతి కందుకవచ్చ వృత్త మేతత్
భసితఫల మహో యదీయ లేశం। ధృతవతి పుంసి సమస్తదోష నాశః

శ్రీ. శ్రీ. శ్రీ.

---

హృదయమ్ములకుఁ దేట తెల్లమకదా? వేయిమాటలు నోడువుటకంటె నొక్క పంక్తి వ్యాకరణయుక్తంబుగ వ్రాయుటకష్టము. అది ఛందోబద్ధంబుగఁ జేయుట యంతకు వేయిమడుంగులధికశ్రమ. అందు నాశుధారచేఁ జెప్పువారి కవిత్వమహత్త్వ మింతని వాక్రుచ్చనేల? కాఁబట్టి మనమందఱమిట్టి విద్యాభివృద్ధికై పాటుపడవలయునని చెప్పుచు నింతటితో విరమించుచున్నాఁడను. వారు దశఘంటావధానసమయమునఁ జెప్పిన శ్లోకముల నిందుదాహరించుచున్నాను... ... ... ... ...(అనియున్నదిః)

విజయ సం॥ శ్రావణ భాద్రపదమాసములలో బందరులోని యనేక శతావధానాష్టావధానములలోని యనేకపద్యములలోఁ గొన్ని పద్యములు, ... ... (మాలిని—రాబ్రసన్పేటబజారు.)

లలితరుచి వెలుంగున్ రాబ్రసన్పేట, మధ్యన్
జలము గలిగివాపీసామ్యరారాజితంబై
జెలఁగు సరము, క్రయ్యక్రీకవస్తుప్రపంచం
బలవడి కనుదోయింబండువు ల్పండఁజేయున్ ౧

సీసము—పచ్చిమిరపకాయ.

ఎద్దానిసంబంధమెలమిఁ గల్గిన మాత్రఁగూరలెల్లను మంచిగుణముగనునె
క్కొత్తిమిరిని నూరుకొని తిన్న నెయ్యాది కంచెడన్నము తినఁగలుగఁజేయు
నెద్దానిశిశుజాల మెఱుఁగక చేఁబట్టి కనులునల్పఁగ మంట గలుగఁజేయు
నెద్దితాఁగ్రముముగా నెదిగిపండిన మీఁదబోటికెమ్మోవితోసాటియగునె.

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారును దివాకర్లతిరుపతిశాస్త్రిగారును విజయ సం॥ఆషాఢ బ ౯ ఆదివారమురోజున నీబందరుపురమ్మున జరిగించిన శతావధానంబునను అష్టావధానంబునను గొందఱనేకభంగుల భంగములుకలుగఁజేసినను భంగములేమింజేసి వారిపైఁ దాత్పర్యపద్యముల నీక్రిందనుదాహరించుచున్నాఁడను.

ఉ॥ మాయలుగావు చూడఁగను మర్మమొకించుక గానరాదిదే। చాయఁబరీక్షచేసినను సభ్యులుగొందఱు సంశయాత్ములై। కాయము వాక్కుఁ జిత్తమును గట్టినిరోధముచేసి సద్గురుం। బాయక చెందువిద్య యనిపల్కరు నామదిలోఁ దలంచెదన్॥

కం॥ వీరల కవిత్వధారయు, వీరలధారణయు వీరివిద్వద్భావం। బారయ నుతిపాత్రంబులు, వేరననెవఁడో పు జగతి వివరించినచోన్॥ ౨॥ చ॥ పురుషుఁడుగానిచో యశముఁబొందఁడు సత్సభనంచునెంచి తా। సరసిజపాణి శారద విశాలమునమ్మున నిద్ధరిత్రి నీ। తిరుపతివేంకటేశు లనుధీరకవీంద్రులరూప మొంది స। త్పురుష సభాళులన్ యశముఁ బొందుచు నున్నదటంచు నెంచెదన్ ౩

విధేయుఁడు, చల్లపల్లి రామచంద్రయ్య. (అనియున్నది)

శ్లో॥ యదపిహి గురువాక్యసక్తచిత్తౌ। తిరుపతివేంకటశాస్త్రిణౌ వ్యధత్తామ్
తదధిగత కలాకలాపకానాం। హృది విదధీత మహాద్భుతం బుధానామ్॥ ౧

తే॥గీ॥ నాంతిదేవిని వుల్లనై మీఱు మెంతి
పెరుగులోఁ గూర్చ స్వర్గము నెఱుఁగఁ జేయు
నతుల కెల్లను, నాపచ్చిమిరపకాయ
మహితభక్తిని నేను సమస్కరింతు. 3

---

శ్లో॥ ఆశ్చర్యమేత దనఘిష్ఠ మహో యదేతౌ । వష్టావధాన సరణిం సముపక్రమేతే
యచ్ఛబ్దశాస్త్ర జలధే రవధి ర్జగాహే । స్థిత్వాపి హంత వయసి ప్రథమ ప్రధానే॥

శ్లో॥ సాహిత్యరీతి రనయో రభివర్ణనీయా । హంతా నుయుక్తశతపద్యవిధానకాలే
సా భక్తిరచ్యుతత రాత్మగురావుతస్యా। తో స్వపి స్వదైవతపదే జనిసంస్మృతి [illegible]॥

శ్లో॥ శాబ్దంశాస్త్రం సకల మధికృత్యాత్మమేధామహిమ్నా । విద్వద్ధేయం దిశి దిశి సమా
సాద్య కీర్తిం యశశ్చ । ఆచార్యాణామపి సుచరితం వ్యాపయద్భ్యాం మమా
భ్యాం మాతాపిత్రో స్సుకృత మధికం ఖ్యాపితం భాగ్యవద్భ్యామ్॥

శ్లో॥ జనిత్వా కింనుస్యా త్క్షణమపియదిశాస్త్రం నవిదితం । నశాస్త్రేణా స్యార్థో నహి
యది సదాచారనిరతిః । తయా నాస్య స్యార్థో నయది వినయో నో [illegible]
పదం తత్త్వా నేయం [illegible] మస్మిన్ కవియుగే॥

శ్లో॥ ఏకస్మిన్ క్షణమపి బుద్ధియోగభాజో । యోగీంద్రా ఇతి [illegible] పఠంతి
జ్ఞప్తిస్సా కథ మువర్ణ నీయశక్తి । ర్యత్రాష్టావపి [illegible]॥

శ్లో॥ ఏతావప్యక్ష టుతరధీసమప్రచారౌ । ధీరేంద్రౌ తిరుపతి వెంకటాఖ్యధానౌ
వందేతా మధిక మితో యశోవిభూత్యై । నందేయు ర్విబుధవరా [illegible]॥

శ్లో॥ బృందావనే వాసవతా పురేఽస్మిన్ । హిందూకళాశాలికపండితేన
రంగార్యకేణాథ వినిర్మితేయం । పద్యావళి న్యాసవతా [illegible]॥

అనియున్నది.

... ... ... ... ... ... ...

తే॥ గీ॥ పండిత కాళిదాసాఖ్యులందనరు కవులు । మెందువైరంబుతోడ మున్నుండిరనఁగఁ
జెలిమిఁజలియింప నిప్పుడు చేసెనజుఁడు । ధరణిఁ దిరుపతివేంకటేశ్వరులనంగ.

విధేయుఁడు,

మాఁదిరెడ్డి గంగారావు, అనియున్నది.

స్రగ్ధరావృత్తం—కిరసనాయిల్.

నోక్లిన్నం తుష్టకేనా తదిహ కిరసనాల్నామకం తైలమేత
ద్యద్గంధః పైత్యరోగంజనయతి సకృదాస్వాదనా త్ప్రాతిగంధీ
యద్ధూమో నేత్రరోగం జనయతి నితరాం బాలమానుష్యలోకే
ప్యగ్నౌ క్షిప్తం యదిస్యా ద్యదపి జగదిదం భస్మసా చ్ఛర్కరీతి. 3

సీసము—బ్రాహ్మణులకును వైశ్యులకుఁగలిగినకలహము.

గ్రామపౌరోహిత్య కర్మచే జీవించు వారలెల్లను భాగ్యదూరులైరి
వ్యవహారధర్మము ల్వదలి కోమటులెల్లఁ బైతృకాన్నంబుల బలుపు గనిరి
తగ స్వప్నమందైనఁ దలఁపరానటువంటి బ్రాహ్మణద్వేషంబు ప్రబలుచుండె
బ్రాహ్మణ యాచకవ్రాతంబులెల్లను బ్రాహ్మణయాచకప్రతిభ గనిరి.
తే॥గీ॥ కాన భూసురవైశ్యు లనూనభక్తి
రాగముల నొప్పి వెలయఁగా రాదె! యెందు
కనువ యుక్తవివాదంబు లక్కతమున
సేగియే కాని లబ్ధి కించిత్తు లేదు. ౪

సీసము—సంధ్యారాగము.

వారుణీకామినీఫాలభాగంబునఁ బొల్పొందు కుంకుమపూఁత యనఁగ
చక్రవాకీమనస్సరసిజంబునఁ జొరఁ బారుసంతాపాగ్నివార మనఁగ
నస్తాద్రిపై కేగునరుణు నడ్డము వెట్ట నేగుపద్మినియనురాగ మనఁగ
కాలమాయావిచేఁగాల్చి పెట్టినగుకుస్ఫురదయోమయము లౌకతులనఁగ

---

ఇయ్యెడ (ఉపాధ్యాయోపయోగిని) యను పత్రికలో,

విద్యావిచిత్రములు.

ఈక్రిందియంశము నాధారముచేసికొని యుపాధ్యాయులందఱును విద్యార్థులకు విద్యాపరిభావములను వర్ణించి చెప్పవలయునని కోరుచున్నాము. దివ్యజ్ఞానసమాజము యొక్క హిందూదేశశాఖకు సహాయకార్యదర్శియగు సి, డ్ని. వీ. ఎడ్జి. దొరగారు ఈ నెలలో నిచ్చటికి వచ్చినపు డీకవీశ్వరులయద్భుతశక్తి కానందమునొంది యీసంవత్సరము డిశంబరు నెలలోజరుగఁబోవు దివ్యజ్ఞానసామాజిక సాంవత్సరికోత్సవమునకుఁ బ్రీతిపూర్వకముగా నాహ్వానముచేసిరని విని యెంతయు సంతసించుచున్నారము.

పత్రికాధిపతి.

క్రిందటి నెలలో బాలుఁడైన గణితశాస్త్రజ్ఞుని విషయమునఁ గొంతవ్రాసియు

తే॥గీ॥ సంజ కెంజాయ చెన్నారె సర్వభూసు
రాధికులు సంధ్య వార్చఁగా నాపగాస
మీపముల కేగి రుత్సాహ మింపుగుల్క
మెల్లమెల్లనఁ జీఁకటు ల్మెండుకొనఁగ. ౫

ప్రహర్షిణీ— స్త్రీవిద్యపూర్వాచారమైనట్లు.

మొల్లాఖ్యా రఘుచరితం పురా కరోద్వై
వెంగాంబా హరిచరితం తథా చకార
తస్మా ద్వై సకలకలావిలాసజాలం
సర్వాభిః కిల నితరా మపేక్షణీయం, ౬

సీసము— ప్లీడర్లు.

గెలియనట్టిదియైన గెల్చు నటంచును లాఁ జూచి కల్పనలను ఘటించి
తప్పుఁ జెప్పు మటన్నఁ దప్పుఁ జెప్పనివారినోటి కబద్ధాలు నూటిపోసి
జెడ్జిగారికి నేను జెప్పుమాటలు వథ్యములుసుమీ యనివానినోసపుచ్చి
రేపు ఫీజిచ్చెద మాపిచ్చెద నటన్నఁ గాదు తెమ్మని ముందుగానె కొనియు
తే॥గీ॥ వ్యాజ్య మొకవేళఁ బోయిన వానిసాక్షి
మీఁద నెపమిడి గెల్చిన మీఁదఁ బెట్టు
కొని నటింతురు ప్లీడరు ల్గొందఱిలను
న్యాయవాదుల మంచు నన్యాయలీల. ౭

---

న్నాము... ... ... ... ...మాచదువరుల కానందమును గలిగింపఁగల యింకొక విచిత్రమునుగూర్చి యీసంచికలో మిక్కిలిసంతోషముతో వ్రాయఁగలుగుచున్నాము ... ... ... ... ...ఇప్పుడిరువది సంవత్సరములకంటె మిక్కిలి యధికముగాని వయస్సుగలిగి యీలోపలనే గురుశిష్యసంప్రదాయముల విషయమై సాధారణముగ మనము హిందువులలోఁ గాంచుచుండెడివానికంటె భిన్నముగాని పద్ధతులకు లోఁబడియే సంస్కృతవ్యాకరణమందుఁ గాకినాడ, బందరు, మొదలగు పురములలో సుప్రసిద్ధులగు పండితులచేతఁగూడ శ్లాఘనీయమైనట్లంగీకరింపఁబడిన సంపూర్ణపాండిత్యమును సంపాదించి యంతతోఁదృప్తినొందక ఆంధ్రగీర్వాణ భాషలయందు మృదుమధురరీతిని మహాసభలలో శతఘంటకవిత్వము చెప్పుటయేకాక, అష్టావధానము వ్యస్తాక్షరి ఆకాశపురాణము మొదలైన వైచిత్ర్యములచేఁగూడ విద్వద్బృందములను మెప్పించి యిదివఱకే విద్వత్కవులనిబిరుదొందిన బుద్ధిమదగ్రేసరులిద్దరినిగూర్చియెవ్వ

ఆటవెలఁది—ఆటవెలఁది.

డబ్బు ద్రొబ్బు మంచి టక్కు-మాటలు సెప్పి
పాడు సేయు నెంతవాని నైన
డబ్బె మగఁడు గాని తాను గాఁడు మగండు
గాన నాటవెలఁదిఁ గాన రాదు. ౮

కందము—చీపురుపుడక.

తిరునామం బిడువేళను । నరవైష్ణవ మణులకెల్లఁ బరసాధనమా.
నరయుంగ నహహా? యీచీ । పురుపుల్ల బుధాళి కర్ణ పుటరంధ్రగమా. ౯

---

నైనను మిక్కిలి యుల్లాసముతోనే చదువుదురని నమ్ముచున్నాము. దివాకర్ల తిరుపతిశాస్త్రులు చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులు అను నీకవీశ్వరులు వైదికబ్రాహ్మణులు. వీరిద్దరును గోదావరీతీరమందలి ధవళేశ్వరమను గ్రామమందుఁ బ్రత్యేకముగా విద్యార్థులకొఱకు అన్నసత్రముపెట్టి విద్యాదానముచేయుచున్న బ్రహ్మశ్రీ చెర్ల బ్రహ్మయ్యశాస్త్రులవారియొద్ద సంస్కృతవ్యాకరణమును సమగ్రముగా నభ్యసించినారు. ఇందునకు ఫలముగా వీరుభయులును గలసి ధాతురత్నాకరమను పేరుచేఁ బరఁగు సంస్కృతధాతువిషయిక సద్గ్రంథమును కొన్ని దుష్కరనియమములతో రచించియున్నారు. ఇందలి యొక్కొక్కశ్లోకములో నొక్కొక్క ధాతువునుగూర్చి వ్రాయఁబడినది. ఈగ్రంథమందే రామాయణకథవచ్చునట్లుగా రచింపఁబడినదనుటచేతనే వీరిపాండిత్యప్రభావము కొంతవెల్లడియగును. పైనఁజెప్పినచొప్పున వీరివయస్సు ఇరువదేండ్లకంటె మిగుల నధికముగాదు. వీరొకరికొకరు బంధువులుకారు. వేఱు వేఱు శాఖలవారు. ఇట్లయ్యును వీరిరువురికిని గలమైత్రి మన బాలురకేకాక పెద్దలకుఁగూడ మార్గదర్శినియని చెప్పఁదగినదయి మిక్కిలి యానందదాయకమై యుండును. వీరు తిరుపతి వేంకటేశ్వరులని తమనామముల నెంతో ముచ్చటగాఁగలిపి గ్రంథరచనచేయుదురు. వీరు సాధారణముగా నిద్దఱునుగూడియే సభలలోఁ దమనేర్పులనుజూపుచుందురు. శతఘంటకవిత్వము చెప్పునపుడు, ఇద్దరిలోనొకరు ప్రథమచరణమును రెండవవారు ద్వితీయచరణమును తిరిగి యీవిధముననేచెప్పి పూర్తిచేయుదురు. వీరికవిత్వము పరీక్షించినచో పైనిచెప్పినవిధముగా నిద్దఱుచెప్పినట్లుగా పట్టుపడఁదగియుండదు. శతఘంటకవిత్వము అనఁగా నూఱుమందిజనులు వారివారియిష్టమునుబట్టి కోరెడునొక్కొక్కవిషయమునుగూర్చి వారువారు నియమించెడి వృత్తములలో కవిత్వముచెప్పుట. ఎవరు ఏయంశమునుగూర్చి యేవిధమైన పద్యమునుచెప్పుమనికోరినదియు జ్ఞాపకముంచుకొని యొక్కొక్కచరణము చెప్పుచువెళ్లి తిరిగియు నేమియునడుగకుండనే మొదటినుండిచివరవఱకు నెవరుకోరినపద్యములు వారికిఁ బూర్తిగాఁ జెప్పుచుండవలయును. ఈకవులు సంస్కృతాంధ్రభాషలు రెంటియందును ధారాళముగ నాశుకవిత్వమును

సీసము — ప్రకృతికవుల గురువు

ఏమహాపండితుం డీమహీధవశేఖరం బనునూర సత్రంబు నెట్టె
నేమహాపండితుం డెంతయు వైయాకరణశిరోమణి యనగణన కెక్కె
నేమహాపండితుండీమమ్మునకు ఈ-ఖ మొదలు ధాన్యము దాఁక జపువఁజేసె
నేమహాపండితుం డెందఱినో పుట్టు బ్రహ్మచారుల గృహపతులఁ జేసె,
తే॥గీ॥ సట్టిచర్లాభిధానాన్వయాబ్ధి చంద్రు
సకలగుణధుర్యు బ్రహ్మయ్యశాస్త్రి నర్యు
ద్రివిధమతవేది సకల సద్రీతి వాది
నమితశాంతుని మద్గురు నభినుతింతు. ౧౦

---

వైరీతిని జెప్పగా మేమీపట్టణమున నాలుగైదుచోట్ల ప్రత్యక్షముగా కని వినియు న్నాము. వీరిక్కడఁ జెప్పినశ్లోకములు కొన్ని యిందు వ్రాయుచున్నాము... ... ... ... ... ...అష్టావధానమనఁగా నేకకాలమం దెనిమిది పనులయందు దృష్టి నిల్పుట, దీనినిగూర్చి యీకవులే యీక్రిందిపద్యమును వ్రాసియున్నారు... ... ... ... ... ...ఇది యీపట్టణమునఁ గొందఱాంగ్లేయస్త్రీపురుషుల (European ladies and gentlemen) యెదుటఁగూడనొనర్చి మెప్పునొందినారు. వ్యస్తాక్షరి అనఁగా యేభాషలోనైనను ఒకవచనములోనివికాని పద్యములోనివికాని మాటలకు సంఖ్యలు వేసివరుసవెంబడినిగాకుండ చెల్లాచెదరుగా ఒక్కొక్కమాటను దానికక్రమమయిన సంఖ్యసహితము కాగితపుముక్కలమీఁద వ్రాసి వీరు అష్టావధానము చేయుచున్న సమయములో నప్పుడప్పుడిచ్చుచురాఁగాఁ జివరకు నాయామాటలను తిన్నగా కూర్చి యొప్పగించుట. ఈపట్టణములో (1) యిష్, వైజ్, నిష్ట్, వాస్, సోల్, యెస్, బిడాయిటెన్టు, డాస్. యిష్, యిష్, సో, ట్రవరిష్, బిస్, అయెక్, మెక్కెక్, హనాస్, యెల్లెక్, లైబెక్, డాస్. కంపట్, నూర్. జాస్, డెన్, అనుజర్మనీభాషయు, (2) యూయం, తత్రి, సిడొక్, తథాపి, వెరివెల్, తస్మా, న్మమాయా, శశీ, నోగోసార్, మహరాసు, కాయకరితం, హింగేందు, బాయేందునం, నింగతూ్వరయ, నింగకూడ, విడుదల్, నీవాడ నంటిం, గదా, కిస్వాస్తేమయిబోల్తహుం, అజీ, సునో, తక్సీర్, స, మేరే, ఉపర్, అని నానాభాషలలోని మాటలతోఁ గూర్పఁబడి మిసలేని యస్ బతే శ్లోకమ్ అని నామధేయమీఁదగిన శార్దూలవిక్రీడిత రూపకశ్లోకమును (3) హిందూహైస్కూలులో ప్రధాన సహోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ ముత్తుఅయ్యరుగారు పిరికక్కి నడ్జునుని బాణనక్షముతోఁ బోల్చి వర్ణించుచు నూతనముగా రచించిన "అట్టావదానిగళ్ శెయ్యావల్లె మెక్రడవైపుహుందు । తట్టామలేశిలర్ తత్తళిపార్ విల్లితక్కరంబోల్ । ఎట్టెపుహుండుత్తి పిన్నెట్టెట్టెట్టెంగివరైయొప్ప । ముట్టాదుశెయ్యావల్లార్తె యెయిండ మొయిణిలత్తే" అను ద్రావిడభాషాశ్లోకమును వ్యస్తాక్షరి కొఱకుపయో

సీసము — లుబ్ధులు.

పొరుగింటఁ జూపు నీవుబ్బఁజేయుటంచుఁ దనబావమఱఁదులు తన్నునవ్వ
డబ్బిమ్మటన్న లేదబ్బ పెత్తనమన్న ముందంజె యని మఱికొందఱనఁగ
ధనమునకును బ్రాణమునకులంకెయెటులీతఁడుచచ్చునంచుఁగొందఱుపచింప
చచ్చిన నేమైన వచ్చునా? యొకప్రాఁతగుడ్డైన రా దని కొందఱనఁగ.

తే॥గీ॥ ఇన్నిమాటల నొక మాటకేని మారు
మాట పలుకరు లజ్జను మానసమున
నైన నొందరు లుబ్ధాత్ములైనజనులు
వారిజన్మంబు గాల్పనా? సారసాక్ష. ౧౧

---

గింపఁబడఁగా నీమహాప్రవీణులు క్రమమయినరీతిని జెప్పిరవి వ్రాసినచో వీరలసామర్థ్య
మును మాచదువరులు గ్రహింతురుగాక. ఆకాశపురాణము అనఁగా సభికులలోనొ
కరు ఏకథనైనను వినిపింపఁగా దానినాధారముచేసికొని యీకవులలోనొకరు గ్రంథ
మును చదువుచున్నట్టుగా నప్పుడేకల్పనచేసి పద్యములనుజెప్పుచుండఁగా రెండవవారు
పురాణమును జెప్పుచున్నట్లు ఆపద్యములకర్థముచెప్పుట, ఈపట్టణములో ఆకాశపు
రాణమునకుఁగా రామనాయనిపేట హిందూనాటకశాలలో శ్రీ విక్టోరియామహారా
ణీయొక్క దయార్ద్రహృదయమును స్పష్టపఱుపఁదగినయొకకథయు నోబిలుశాలేజీలో
బైబిలులోని యొకయితిహాసమును పేర్కొనఁబడినవి. మనచక్రవర్తినిని వర్ణించిచెప్పిన
చ॥ తనయునితోడ......రాణిగదా॥ అనుపద్యరత్నమునకుమాత్రమిపుడు తావొసంగఁ
గలుచున్నాము. ఈకవీశ్వరులయొక్క మహాద్భుతశక్తినిగూర్చి యిచ్చటి పండితులనే
కవిధముల వర్ణించిరచించిన శ్లోకరత్నావళులను మేమిందుఁబ్రచురింపఁజాలమికి వగచుచు
న్నాము. అయినను ఈపట్టణములో వ్యాకరణశాస్త్రజ్ఞశేఖరులని ప్రసిద్ధిగన్న శ్రీమాన్
వేదాల రంగాచార్యులవారి ప్రశంసలోని॥ శాబ్దంశాస్త్రం...... భాగ్యవద్భ్యః॥ అను
శ్లోకమును రామానాయనిపేట నాటకసంఘమువారి సంస్తుతిలోని॥ దండికాళిదాసా
ఖ్యాల......శ్రీపతివెంకటేశ్వరులనఁగ॥ అనుపద్యమును కలక్టరాఫీసువారి యభినందన
ములోని [పురుషుఁడుగానిచో......యశముబొందుచు నున్నదటంచు నెంచెదన్॥]
అనుపద్యమును మాత్రమువ్రాసి యింతటవిరమించుచు ఈబాలకవీశ్వరులిట్టిపాండిత్య
మును సంపాదించుటకుఎంతశ్రమచేసియుందురోతిన్నఁగాగ్రహించి విద్యార్థులందఱును
తగినపరిశ్రమచేసి వర్ధిల్లవలయు నని యెంతయుఁ గోరుచున్నాము.

(వ. శ్రీ. రా. కృ) (అనియున్నది.)

(జ్ఞానోదయ) మనుపత్రికలో.

..............యొజ్జిద్వారవారు..............ఉపన్యసించిరి. ఉపన్యాసకులు చెప్పి

సీసము—కోతిచేష్టలు,

చెట్లమీఁదకు నెక్కి చిటిపొటిగంతులు వైచుచు ఫలములఁ బాడుసేయు
నెక్కిరించుచు నున్న తిక్కకుఱ్ఱలఁ జూచి వండ్లిగిలించి కోపమ్ముఁ జూపు
నెవ్వఁడయినఁ దన్ను నెవ్వఁగాఁ గొట్టినఁ జివ్వున గోరులఁచేత బఱుకు
నిండ్లమీఁదకు నెక్కి యెగిరి గంతులువైచి పెంకులెల్లను బోగువెట్టు నొకఁటొ
తే॥గీ॥ కోతిచేష్టలు మఱియును గొన్ని యిఁకను
గలవు వానిని జెప్పంగ గ్రంథమొకటి
గావలయుఁ గాన విరమింతుఁ గాంక్షతోడ
వీనిని గ్రహించి సంతోషవిధిని మనుము. ౧౨

---

నట్లు మనుజుని బుద్ధిబలము నెంతవఱకుఁ బ్రసరింపఁ జేయవచ్చునో ప్రత్యక్షప్రమాణము చేతఁ జూపఁదలఁచి పూర్వోక్త శతఘంట కవీశ్వరులను దత్సభికులయెదుట అష్టావధానమును జేయుఁడని వేఁడిరి...... దొరగారు బందరు వదలక పూర్వము పూర్వోక్త కవీశ్వరుల జ్ఞాపకశక్తిని లిఖిత రూపకముగా నభినుతించి తమ స్వరూప పటము ( Photograph ) జ్ఞాపకార్థముగా నొసంగుటయేకాక యీ సంవత్సరము డిశంబరులో చెన్నపట్టణము. అడియారులో జరగఁబోవు దివ్యజ్ఞానసామాజిక సాంవత్సరికోత్సవమునకు నాహ్వానము చేసిరి. కావున నాసమయమందు సామాజికు లందఱు నూతత్కవిశేఖరులను బహుధా సత్కరించెదరని నమ్ముచున్నాము. (అనియున్నది.)

I am very pleased to add my testimony to the ability of versification and extraordinary powers of memory shewn by the two pandits Challapilla Venkata sastri Garu and Devakarla Tirupati Sastri Garu. I was especially struck by their readiness to extemporary poetry on all sorts of subjects.

NOBLE COLLEGE.
4th September, 1893.

(Sd.) WILLIAM C. PENN, M. A.
*Professor, History.*

I was much pleased with the skill in versification and the wonderful powers of memory displayed by the two poets Ch. Venkata Sastri Garu and Devakarla Tirupati Sastri Garu, especially on the occasion of a meeting in our College Hall, when they exhibited their powers before a large audience.

MASULIPATAM.
15th September, 1893.

(Sd.) H. J. TANNER,
*Ag. Principal, Noble College.*

సీసము — పొడుము కన్న చుట్టకొంచెము మంచిది.

ఎద్దానిసేవచే నింపు గుల్కెడు తెల్లబట్టలకెల్లను రట్టు గలుగు
నెద్దానిసేవచే నింపగు తనముక్కు డొక్కబుఱ్ఱను బోలి యుక్కుమిగులు
నెద్దానిసేవచే నింపుగుల్కెడుతనయింతి ముద్దుల నాడ నీయకుండు
నెద్దానిసేవచే నద్దమ్ము తో నెదుర్కొనఁ జాలుమెదడెల్లఁ గుల్లిపోవు.
తే॥గీ॥ నట్టిపొడుమును బీల్చుట యనభిమతము
చుట్ట గాల్చుట యనఁ గొంత సొగసె కాని
పొడువాసన గల్గెడు నక్తమందుఁ
గాన నివి రెండుఁ గూడ యుక్తములు గావు ౧౩

చంపకమాల — రాణీగారు.

తనయునితోడ నెక్కు తటి తామర సాలయు పల్కె "నేమిరా?
వనజభవా? జగమ్మునకు వారిజనాభునిఁ బెక్కుసార్లు నా
థుని నొనరించి తెప్పుడు నుదూఢధరన్ననుఁ జేయవైతి వే"
మని నగు తల్లిఁ జూచి కమలాసనుఁ డప్పుడు చేసె రాణి గన్. ౧౪

---

I have witnessed a public exhibition by Tirupati Sastri and Venkata Sastri Garu of their wonderful power of astavadhanam or faculty of attending to Eight different things at a time.

I consider their power a very wonderful one and every one should avail himself of the opportunity of witnessing an exhibition of it.

These gentlemen while possessing the faculty of composing verses can also commit to memory words and sentences of foreign languages.

MASULIPATAM. 18th September, 1893. (Sd.) SYDNEY V. EDGE.

---

I was present at an entertainment given by Ch. Venkata Sastri and D. Tirupati Sastri and derived great pleasure from their feats of memory. Professor Loisette must look to his laurels.

MASULIPATAM. 18th September, 1893. (Sd.) J. W. HUGHES,
*Assistant Collector.*

**విజయ** సం॥ మార్గశీర్షములో చెన్నపట్టణములో నడియారులో నానేబిసంటుదొరసాని యెద్దజరిగిన **యష్టావధానము**లోని యొకపద్యము.

సీ॥ శేషునింబోలి లెక్చరు చెప్పఁగాఁ జాలునానేబిసంటొక్కయుండఁదనర।
నాపెలెక్చరు విని యలరునానాదేశసజ్జనావళి యొక్కచక్కఁ దనర।
„తెలియ దేమందురా దేవుఁడా యింగ్లీ" షటనుమాదృశులు నొక్క
టను జెలంగ। నింగ్లీషు చదివెద నిదిమొద లే నని పల్కువారలు
నొక్కప్రక్కఁ దనర॥

తే॥గీ॥ నెవ్వనీసభలోఁ గడుమెప్పు దనర
జలుపఁబూనితి నవధానసరణి నేను
నీదుదయకొంతనామీఁదనెగడవలయు
లేకయుండిననెగ్గుటలేదు నేఁడు. ౧౫

ఆపట్టణముననే రెంటాల సుబ్బారావుగారి మేడలోని యవధానములోని కొన్నిపద్యములు.

సీ॥ ఏపట్టణము వింధ్య కీభాగమున నుండురాణిరాజ్యమునకు రాజధాని
యేపట్టణపుమేడ లెలమిఁ జూచినవారితలగుడ్డబడు తత్తణమ తీగ
నేపట్టణమ్ము వాణీశోపమానవిద్వద్వ్రాతమునకు నావాసభూమి
యేపట్టణమ్ము తా నింగ్లీషుభాషకుఁ బెంపుడుతల్లియై యింపుగుల్కు

---

I have much pleasure in stating that I was present at the remarkable exhibition given by D. Tirupati sastri and Ch. Venkata sastri, of the powers of memory they possess. It entirely excelled any thing I should have thought possible, judging by ordinary standards and in addition to feats of memory the sastries showed great powers of improvising verse in difficult metres and nimble wit in repartee.

ADYAR, MADRAS.
28th December 1893.

(Sd) ANNIE BESANT.

తే॥గీ॥ నట్టియీ చెన్నపట్టణాఖ్యపురమందుఁ
జేవ మీఱఁగ నిప్పు డష్టావధాన
కష్టకృతిఁ జేయఁబూనితిఁ గాన దేవి!
నీసహాయం బొకించుక నెగడనలయు. ౧

సీ॥ ఎవనికుశాగ్రబుద్ధివిశేషములు చూడ శతఘంటకవికి నాశ్చర్యమొదవు। నెవనియుక్తిప్రయుక్తివిచిత్రములు గన్నఁ దార్కికుఁడైనఁ దత్తరము చెందు। నెవనినిర్మలవాక్యనివహంబు విన్నచో నైయాకరణులు వహ్వా యటందు। రెవనియౌదార్యరీతి విని బంగరుకొండ యెప్పుడేమొ యని భీతిల్లుచుండు;
తే॥గీ॥ నట్టి రెంటాలసుబ్బరాయాభిధాను
సౌధమునఁ బండితావృతసభను జేయ
బూనితిని దేవి! యష్టావధానకృతిని
నీదుసాహాయ్యమున భవానీ! మదంబ. శ్రీ శ్రీ శ్రీ. ౨

విజయసంవత్సర పుష్యమాసములో నెల్లూరులో జరిగిన యష్టావధానములలోని కొన్ని పద్యములు.

సీసము — ప్రకృతసభ.

చెప్పినతోడనే తప్పులేక లిఖించుపండితు లొకవంకఁ బరిఢవిల్ల। విధివిరామము లేక వేవేగ గంటలఁగొట్టువా రొక్కెడఁ గుల్కుచుండ। పాణినీయమునందు బహురమ్యముగ మాటలాడువా రొక్కెడ నలరుచుండ। సరసమౌరీతినిఁ జదరంగ మాడెడి బుద్ధిమంతులు నొక్కపొంతఁ దనర;

---

ప్రకటన.

అయ్యలారా! నెల్లూరు హిందూమహాజనసంఘమువారివలన శ్రీవిజయసంవత్సర పుష్య శు ౧౫ ఆదిత్యవాసరమున పగలు మూడుయామములు మొదలు సాయంతనము వఱకు నొకవిద్వత్సభ జరిగింపఁబడెను.

అందు గోదావరీమండలమునుండి విచ్చేసిన యిరువురు బాలసరస్వతులు సాఁదగిన పిన్నవయసులోనుండి శ్రీకింకవీంద్రఘటాపంచానన విద్వత్కవి బాలకలానిధుల నా బిరుదువడసిన బ్రహ్మశ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రులవారిచేతను చెళ్లపిళ్ల వేంకటేశ్వర శాస్త్రులవారిచేతను అష్టావధానము అతివిచిత్రముగఁ జేయింపఁబడెను. అందుఁ జేయఁబడిన యవధానము లీక్రిందఁ బొందుపఱచఁబడుచున్నవి.

తే॥గీ॥ నంబరపురాణకథయు వ్యస్తాక్షరియును
లౌకికోక్తులు నెక్కుతలమునఁజెలఁగఁ
దిరుపతియు వేంకటేశుండు సరసరీతిఁ
జేసి రష్టావధానంబు జెజ్జి చూడ. శ్రీ శ్రీ శ్రీ. ౧

ఈపట్టణమందే జిల్లా రిజిష్ట్రార్ గుండువాసుదేవశాస్త్రులుగారు చేయించిన సభలోనికొన్ని పద్యములు.

(అర్జునుఁడు సుభద్రకరమ్ము పట్టుకొనుట.)

సీ॥ కాషాయవస్త్రమ్ము గని పాఱిపోకుము నీకై నవేష మోనీరజాక్షి?
పెద్దగడ్డము చూచి బెదరిపోయెదవేల? నీకై నవేష మోనీరజాక్షి
రుద్రాక్షపూసలు ఱొమ్మొత్తునని పోకు నీకై నవేష మోనీరజాక్షి
వెలిబూది యంటునం చులికిపడెదవేల? నీకై నవేష మోనీరజాక్షి.
తే॥గీ॥ యనుచుఁ దనకర మర్జునుఁ డదిమి పట్టఁ
బెద్ద లేమందురో? యనుభీతిఁ జేసిఁ
వదలి పోలేక పోలేక వదలి పోవు
చున్నయటు లీ సుభద్ర తానున్న దహహ! ౧

---

1. తొమ్మిదిమందికి వారువారు కోరుకొనిన వర్ణనలు వారువారు కోరుకొనిన శ్లోకపద్యములలో వారు ఏర్పఱచిన నియమములతోడను తెలుఁగున సంస్కృతంబునే వారునిషేధించిన యక్షరములు రాకుండ నవలీలగ నొక్కొక్కయక్షరమే చెప్పుమనిన వారికి నొక్కొక్కయక్షరమువంతునను మూఁడేసి యక్షరములు గోరినవారికి నట్లేయును నొక్కొక్కచరణము చొప్పునఁ గోరినవారికి నట్లేయును మొదటిచరణము చెప్పుచుండ నంతటనిలిపి రెండవ మూడవ చరణములలో నొక్కొక్కపదము నడిగిన నట్లే చెప్పుచును నందులో నడిగిన వారిచ్చిన నేదియో మూఁడక్షరములపదమునుగూడఁ గల్పి చెప్పుఁడనిన నట్లేయును నొనర్చుచుఁ గవిత్వము చెప్పఁబడినది.

2. సభికులలో నొకరు ఏదియో యొకజర్మనీదేశ చారిత్రములోని యొక్క యితిహాసమును జదివి వినిపించిన నద్దానిని మనమందిడికొని తిరుపతిశాస్త్రులవారు సంస్కృతమున శ్లోకరూపముగ నొక్కపురాణముగా విరచించి రాగయుక్తముగ వినిపింపుచుండ వేంకటేశ్వర శాస్త్రులవారిచే నతిశ్రావ్యమ్ముగ దానికంతయు రాగయుక్తంబుగనే యర్థమ్ము వక్కాణింపుచు నాకాశపురాణము చెప్పఁబడెను.

3. తెలుఁగు, అరవము, ఇంగ్లీషు, మొదలగు నానాభాషలలోని పదములు ఇరువది క్రమముతప్పించి యొక్కొక్కపదమును దానికి వరుసలో నివ్వఁబడిన సంఖ్య

(రిజిస్టరుగా నిచ్చినయుంగరము పోవుట.)

(ఈపద్యము వెంకటగిరినుండి పంపఁబడ్డది.)

ఉ॥ నల్లని వ్రేల నుండఁ దగునా? యని యో వెలిబూదెరవ్వకుం
దల్లడమందిరో మఱి యొకర్ భయమే మిఁక దాపరించెనో
వెళ్లెడినాఁటి ప్రొద్దుటను వీథినిఁ గాలువ కేగువేళఁ దా
మెల్లఁగ జాఱె నుంగరము మీ కిది చెప్పఁగ లేక వ్రాసితిన్.

సీసము — జెడ్జీగారి విందును గూర్చి.

ఏనాఁడు జెడ్జీలతో నేకపంక్తిగా భోజనమ్ములు సేయు బుధుల కబ్బె
నేనాఁడు జెడ్జీలతో నున్నతస్థలిఁ గూర్చుండఁ బండిత కోటి కబ్బె
నేనాఁడు జెడ్జీలతో నేకతంబున మాటలాడఁగఁ గవిమణుల కబ్బె
నేనాఁడు జెడ్జీలచే నీయఁబడు పుష్పమాలికల్ కవి శిఖామణుల కబ్బె.

---

సహితముగ నొక్క కాగితపుముక్కమీఁద వ్రాసి మధ్యమధ్య నిచ్చుచుండ నవియన్నియు వరుసగా మనస్సునఁ గూర్చికొని యవధానాంతమందుఁ దప్పకుండ, బ్రతిపదమును వినిపించుటయనెడు వ్యస్తాక్షరియును జేయఁబడెను.

4. అనేకమారులుగ వేలువేలుసంఖ్యలుగ కనుజాటుగఁ గొట్టఁబడిన గంటల మొత్తము తప్పకుండ నెనుబదియొక్కటియని చెప్పఁబడియె.

5. వ్యాకరణశాస్త్రములో నొకపండితునితో శాస్త్రసమ్మతముగఁ బండిత జనానుమోదమ్ముగఁ బ్రసంగంబుచేయఁబడెను.

6. రఘువంశమ్ములో నొకవిద్యార్థికి నొక్కశ్లోకము క్రమముగాఁ బాఠము చెప్పఁబడినది.

7. లోకవిషయములు చమత్కారముగ సయుక్తికముగ మధ్యమధ్య సభానురంజకముగ నడిగినవారితోడ నెల్ల ముచ్చటింపఁబడినవి.

8. చతురంగములో బాగుగ నాడఁగలము అని పేరువడసిన యొక గొప్పవారొక్క పక్కనుండియాడఁగ వారితో నాడి గొప్పగొప్ప మొహరాలను గూడ నోడించి యెత్తులనడిగిననిచ్చుచు నాడఁబడినది.

ఈయవధానములన్నియు నేలోపములేక సమాప్తినొందినపిదప సభనావరించి వచ్చిన విద్వజ్జనులలో బ్రహ్మశ్రీ గాడేపల్లి వెంకట రామశాస్త్రులవారును బ్రహ్మశ్రీ పుష్పిళ్ల ఆదినారాయణ శాస్త్రులవారును వేంకటగిరినుండివచ్చిన బ్రహ్మశ్రీ వేమూరి శ్రీరామశాస్త్రులవారును సంస్కృతాంధ్రములలోఁ దమతమ సంతోషములఁ దెలుపుచు

తే॥గీ॥ సింహపురమున సివిలుజెడ్జి పదము
నను జెలంగెడి రామచంద్రయ్య నాఁడు
గాక తిరుపతి వేంకటకవుల నాఁడు
గాక కలిగెనె? యితరులకాలమందు. 3

---

నుపన్యాసము లిచ్చిరి. సభకు విచ్చేసిన మ॥ రా॥ రా॥ డిస్ట్రిక్టు మ్మునసపు వారైన డబ్ల్యు గోపాలాచార్యులవారును ... ... ...
సభనందఱిని రావించిన హైకోర్టువకీలుగారైన మ॥ రా॥ రా॥ టి. వి. వేంకటరామయ్యర్ బి. యే., బియల్., గారును ... ... ... ... ...
మొదలైన గొప్పవారలందఱును అపరిమితానందము నందిరి. ప్రతియవధానమును గ్రమమ్ముగ నెఱవేర్చినతోడనే మితిలేని యానంద సూచకములైన కరతాళములు చెలఁగెను.

ఈక్రిందిపద్యములొక బాలునిచేఁ జదివింపఁ బడినవి.

క॥ సుమహితమీయవధాన మ, సమానపాండిత్య విహితసరసోక్తులచే
నమరె నతిహృద్యముగ స, త్ప్రమోదలహరీనిమగ్నపండితచయమై.

క॥ పండితజన హృదయాబ్జా, ఖండము విజయపుష్య శుద్ధ పూర్ణిమతిథి మా
ర్తాండసువాసరముననను, ద్దండుఁడు వెంకటకవియవధాన మొనర్చెన్. ౧

క॥ ... ... ... ... ... ఉద్దండుఁడు తిరుపతికవి యవధానమొనర్చెన్. ౨

క॥ పండితసంభావ్యమగున, ఖండసభన్ సభ్యులెల్ల ఘనతనొసఁగి రీ
మండితతిరుపతి వేంకట, పండితులకు సరసవాక్యపారగు లగుటన్. ౩

అంతట సభవారికి నెల్లూరునకును మంగళదాయకములైన శ్లోకములతో సభ విరమించఁబడినది.

నుప్పుచ్చి లక్ష్మయ్య పెన్షను వోవరుసీయరు (అనియున్నది.)

---

Two Pandits named Chellapilla Venkateswara Sastri and Tirupaty Sastri performed Ashtavadhanam at a public meeting held on the 25 of January 1894 in the Nellore Hindu High school. The development of their memory was such that they were able to pay their attention to many things simultaneously and their performance

(సమస్య) సంధ్యావందన మాచరింపవలదా? చౌశీతిబంధమ్ములన్.
వింధ్యాద్రి ప్రభ నొప్పు బల్కుచములన్ వే పట్టి పెంపొందు గా
మాంధ్యంబార్పఁగ లేక వెఱ్ఱివలె నేలా? మంచియూరాతిరిన్
వంధ్యన్ జేసెదు? కాముకేళియనఁగాఁ బాండిత్యమా? లేక నీ
సంధ్యావందనమా? చరింపవలదా? చౌశీతిబంధమ్ములన్. ౪

---

was a success. I was present and was very much pleased with what they did.

2nd Feb. 1894.
NELLORE.

(Sd) C. RAMACHANDRAIAH.

At a literary entertainment given in the Nellore Hindu High School on the 25th January 1894 by the sanscrit pandits Brahmasree Challapilla Venkata Sastri Garu and Brahmasree Divakarla Tirupati Sastri Garu, the pandits exhibited very successfully the extra-ordinary feats of memory in performing the Ashtavadhanam and the extra-ordinary talents at the speedy composition of any story into beautiful sanscrit verses. They have also composed verses in different subjects in Telugu and Sanscrit in very difficult metres chosen by the member. The tact and the command of the language with which the pandits managed to compose verses in Sanscrit, leaving out the letter prohibited by the member in charge of Nishedhakshari at every step at a very critical stage, is only wonderful. They have also, to the highest satisfaction of the audience repeated the words in order and without fail given Vyestakshary, though the words are of several languages and of difficult pronunciation. They have successfully managed the other parts and the Ashtavadhanam, *viz* the count of the beats of the bell, the chess, the discussion in sanscrit Grammar, the wordly discourse and the imparting of instruction to a pupil reading sanscrit, The undersigned are glad to bear testimony to all the above.

T. Venkatrama Aiyar, G. Vasudeva Sastri N. Suryanarayana Row
A. Venkaiah, A. K. Arunachela aiyar, K. Lakshmaiah,
C. Ramarow, S. Subbarow, W. Gopalacharyulu,
S. Venkatesiah, K. Seetapati Row, C. Subba row.

విజయ సం॥ మాఘమాసములో చెలికాని గోపాలరావుగారు వేంకటగిరిలోఁ జేయించిన ద్విగుణితాష్టావధానములో రచించిన ౨౩ పద్యములలోఁ గొన్ని పద్యములు.

శ్లో॥ సుబ్రహ్మణ్యసుధీశ్వరప్రభృతిభి ర్విద్వన్మణిభి ర్యుతే
గీర్వాణాంధ్రకవిత్వతత్త్వనిపుణై రన్యైః కవీంద్రై ర్యుతే
శ్రీగోపాలనృపాలకస్య నికటే దివ్యే సభామంటపే
కర్తుం కాళి! యతే భవద్బలవశా దష్టావధానం మహత్. ౧

సీ॥ బాల్యవయస్సులోపలఁ గాకినాడలోఁ గింకవిగజసింహకీర్తి నొసఁగి।
యటుమీఁదికాలమం దమలాపురమునందు విద్వత్కవీంద్రసద్బిరుదు
నొసఁగి। తదనంతరంబు బందరుపట్టణమునందు బాలకలానిధిప్రతిభ
నొసఁగి। నిన్నగాకను మొన్న నెల్లూరిపురమున బాలసరస్వతీభావ
మొసఁగి.

తే॥ గీ॥ కంటికిని ఱెప్పవలె మమ్ముఁ గాచినట్టి
కాళి! మాయమ్మ! ప్రత్యుపకార మేమి
చేయఁగల మమ్మ! నీకు, మాచేత నైన
దోక్క్రమొ క్కిచ్చెదము దీన నుబ్బ గనుము. ౨

క॥ కొందఱు విద్వాంసులు మఱి
కొందఱు వేఱొకరు గలిగి కొన్నిసభలు చె
ల్వొందెడి నీనృపుసభలో
నందఱు విద్వాంసులే మహాభాగ్య మహో. ౩

(కాళికాచరణము.)

చ॥ సరసిజసంభవాదిదివిజప్రకరార్చితమై భవౌషధం
బరుణసహస్రకాంతియుత మార్యజనావనసక్తదీక్షమై
దిరుపతివేంకటేశ్వరసుధీమణిసేవ్యము నైనకాళికా
చరణము సర్వలోకులకు సౌఖ్యము లిచ్చుచుఁ బ్రోచుఁ గావుత౯. ౪

(నిషిద్ధాక్షరి-శ్రీరామపట్టాభిషేకము.) శార్దూలవిక్రీడితం.

శ్లో॥ [శ్రీజ్యా జాంకభువి ప్రభావరుచిరాః కైకేయికాగర్భజ
పశ్రిష్ఠాః పార్శ్వభువి ప్రకృష్టజవకాః కీశాగ్రగణ్యాః పురః]
అన్యే చాపి విభీషణప్రభృతయ స్తత్రాపి తత్ర స్థితా
శ్శ్రీరామస్య తదా ముదా విజయతే పట్టాభిషేకోత్సవః

(దీనిలోసగమువలకే నిషేధించినారు.)

(అవధానాంతమందుఁ జెప్పినశ్లోకములు)

శ్లో॥ రాజా స్తే యది భోజరాజసదృశః కుత్రాపివా భూతలే
కాళీదాససమః కవి ర్విజయతే యత్రి క్వవా కోఽపివా
ఇత్థం యద్యపి వృద్ధవాక్య మమలం తథ్యం త్వయా రచ్యతే
యః కోవా పిచ విద్యతే యది కవి స్తాదృ క్స్వైవ దుర్లభః. ౬

శ్లో॥ జ్యేష్ఠే స్వాగత మాగతం, కిమహహా లోపో గృహం నైవ మే,
విద్వాంసః క్వమృతా, వసంతి నికటే గోపాలభూమీపతేః,
భ్రష్టా నైవ శివాలయాఅపి, విధే తేనైవ తేఽప్యుద్ధృతా,
భూష్టా కూపతతి స్తథైవ, కిమహం కుర్యా మదృష్టస్య తే. శ్రీ.౭

ఆపురమందే శ్రీ రాజావారితమ్ములలో నొకరగు ముద్దుకృష్ణయాచేంద్రులవారు చేయించిన సభలోని యష్టావధానములో రచించిన ౯౩లో గొన్ని—ఇది వెనుకటిదానికంటె సన్నికృతులలోను రెట్టింపఁబడినది గావున నిది సామాన్యావధానముకన్నఁ జతుర్గుణితమగుచున్నది. ...

చ॥ వెనుకను నెన్నిసారులొ వివేక మెలర్పఁగ నాశుధారచే
తను నవధానముల్ బుధులతండము మెచ్చఁగఁ జేసి యుంటి మం
చును మదిలోన గర్వమున సోలుట మంచిది గా ద దేమనన్,
గనుఁగొనుఁడీ ప్రతిప్రసవకష్టము గాదె? మృగాక్షి కెన్నఁగన్. ౧

బిరుదరాజు శేషాద్రిరాజ విరచితములు.

చ॥ సరసులు చాపురే? యనుచు సన్నుతిసేయఁగ నేఁడు పొంగిడవై
యిరువదిభంగులన్ గవితనింపుగఁ జెప్పిన సత్కవీశులన్
దిరుపతిశాస్త్రి వేంకటసుధీమణి మానవమాత్రు లంచు నె
వ్వరు గణియింతు రా? విబుధభావమొకించుకయే నెఱింగినన్. ౧

(పరమాత్మ) మంగళమహాశ్రీవృత్తము.

ఎవ్వనిమహత్త్వము మునీంద్రులు సురేంద్రులు బుధేంద్రులు గనుంగొ
నఁగ లేరిం। కెవ్వనిపదంబు గనెనేని సుఖదుఃఖముల నెప్పుడును జెందఁడు
మనుష్యుం। డెవ్వనిచరిత్ర మొకయింత యని చెప్పుటకు నెల్లరు నశక్తులు
మహాత్ముం। డవ్వల నెసంగుపురుషార్థ్యుఁ డిను సత్కృపను నందఱకు మంగ
ళమహాశ్రీ. ... ... ... ... ... ... ...

(సమస్య) నిద్రా నైతి నిశా నయాతి తరుణీ నాయాతి కా యాతనా

శ్లో॥ ఆయాతీతి దురాశయా బత నమే నేత్రే నిమేషాకులే
మందోఽయం కిల చంద్రమా విరహిణా మత్యంతశత్రు స్స్వయం
దూతీ కింనగతా గతాపిచ పతి ర్వ్యేతాళభూతో విధే
నిద్రా నైతి నిశా నయాతి తరుణీ నాయాతి కా యాతనా.

---

చ॥ అలరఁగఁ జేసె నీసభ, నయారె! మహామతి వేయినోళ్లతోఁ
జిలువల ఱేఁడు వేఁడుకను శ్రీహరిసన్నిధిమాటలాడులా
గలవడ నేఁడుగోపవసుధాధిపు సన్నిధియందు సజ్జనా
వళులమానంబు లద్భుతము పొల్పడ వేంకటశాస్త్రి యెంతయున్.

చ॥ వితతపురాణతత్త్వము నవీనపురాణము (ఆకాశపురాణము) ఘంటికాహతుల్
స్తుతచతురంగఖేలనముతోడన పెక్కువిచిత్రకార్యముల్
మతులలరంగఁ దెల్పుచు నమానుషబుద్ధిని జూపువారి కీ
చతురులు సభ్యులందఱును జంపకమాలల నిచ్చిరచ్చుగన్.

(బ్రహ్మశ్రీ) వేంకటసుబ్బాశాస్త్రులవారి యుపన్యాసము.

శ్రీమన్మహీమండల మండనాయమానే వేంకటగిరినగరే విజయసంవత్సర మాఘ శుద్ధ చతుర్దశ్యాం మహారాజరాజశ్రీ చెలికాని వేంకటగోపాలరాయ పరిష్కృతాయాం బుధజనవిరాజితాయాం మహాసభాయా మస్యాం శతఘంటాకవిత్వ పారావారసంజాతకీర్తి శీతభాను ధవళీకృతదిగంతాభ్యాం పండితకులావతంసాభ్యాం తిరుపతివేంకటకవి కులశిరోమణిభ్యాం విరచితం విఖ్యాతి శాల్యష్టావధాన మవలోకయతా మస్మాకం సంజాతమానందాతిశయం వర్ణయితుం ద్విసహస్రరసనావిలసద్వదనారవిందోఽనంతోఽపినసమర్థ ఇతి మన్యామహే వయ మేతత్పట్టణవిరాజమానా విద్వన్మణయః॥

శ్లో॥ గోదావరీపరిసరా దిహచైత్యవంతా, వస్మాన్ స్వవాగమృత పూరతరంగమగ్నాన్
వితాసమాచకలతాం కిల దుష్కవీనాం, వాగాతపేన పరితాపిత కర్ణయుగ్మాన్.

శ్లో॥ సంధ్యాకాలనటన్మహానటశిరోవాహూసుమావాసర, స్రోతస్విన్యవయత్తరం
గవితతే ర్భంగప్రదా గుంభనాః, జాయంతే భువి కస్యవా తిరుపతిశ్రీ వేంకట
పాణిజ్ఞయో, ర్మృద్వీకాకదళీ సితామధురుచీ సంవాదినీనాం గిరాం॥

బందరు మొదలగు పట్టణములలోని యవధానములలో నాకా
శపురాణములు చెప్పఁబడినవి. కాని గ్రంథవిస్తరభీతిచే నవియన్నియును
వదలి యీయవధానమునఁజెప్పిన యాకాశపురాణగాథ యించుక రమ్య
మని యిందుదాహరించుచున్నాము. ఇయ్యది శ్రీ వేంకటగిరిరాజావారి
రామేశ్వర ప్రయాణమును దెల్పెడి... ... ... ... ...

ఆకాశపురాణము-రామేశ్వరయాత్ర.

శ్లో॥ కించి దాశాస్మహే తేజస్సర్వలోకశుభప్రదం । యత్కృపావ
శతో లోకే సర్వకార్యజయో భవేత్ ॥౧॥ వ॥ అభ్యుదయపరంపరాభివృ
ద్ధిగా మారచింపఁబూను రామేశ్వరయాత్రకుఁ గథాక్రమం బెట్టిదనిన॥ ౨॥
క॥ సురపురము మించి ధనదుని, పురముఁ వెలిఁబెట్టి సర్వపురరాజంబై,
ధరణిఁ జెలువారు వేంకట,గిరి యను నొకపురవరంబు కీర్తికిఁ దావై ॥౩॥
వ॥ అప్పురమ్మున కధీశ్వరుం డగు శ్రీరాజావెలుగోటిసర్వజ్ఞకుమారయాచేం
ద్రభూపాలుండు. ౪॥ క॥ నలవత్సరకార్తికకబ, హులపంచమి సోమవార
మొప్పంగ యాత్రా । కలనాదర మతిముఖ్యగ బ,యలు వెడలెను భటపురో
హితామాత్యులతోఁ ॥ ౫॥ వ॥ ఇట్లు శుభోదర్కమ్ముగ బయలు వెడలి
యాదినమం దక్షినరమ్మును మఱునాఁడు నాయుఁడుపేటయును జని యం
దొక్కనాఁడు వసించి పిమ్మటఁ బోలూరికరిగి రెండుదినమ్ము లచ్చట నుండి,
పదంపడి హరివాసరంబునకు నారంబాకసత్రమ్మునకు వేంచేసి యం దుప
వసించి మఱునాఁ డుదయమ్మునకు గుమ్మడిపూడిసత్రమ్మున కరిగి యందు
ద్వాదశీవ్రతాచరణం బాచరించి యనంతరంబు॥ ౬॥ క॥ వెంగళునామక
మగునూ,రం గలనేరేళ్లరాజరత్నవిభునిచేఁతం గనుఁబూజింపంబడి, ముం
గలఁదిరువళ్లూరికి మును కొనిచనియెఁ ॥ ౭॥ వ॥ అచ్చట. సీ॥ తత్పురవాసుఁ
డై తనరారువీరరాఘవదేవునకును దత్కాంత యైన । చులుకృత్తనాంచారి
కలఘుభక్తిని మ్రొక్కి భోగాదికంబులఁ బొలుపుమీఱఁ జే యుంచి యట
సుఖశ్రీయుక్తి నాల్గోజుఁ గడపి యట ధూమశకటము నెక్కి । మఱునాఁడు
ప్రొద్దుట నరిగి కంపెనిపేట యటనుండి నాగెడాఖ్యపుర మేగి॥ తే॥ గీ॥
పైనిఁ దిరుమాళ్లపూరేగి పరమభక్తి, దేవదేవుని మణికంఠదేవు మ్రొక్కి,
పేర్మి నాదేవు మెప్పించి పతతపుణ్య । రాసులకు నంచి శివకంచి రాజు

గాంచె॥౭॥ వ॥ అయ్యెడ. సీ॥ లోకలోకారాధ్యు నేకామ్రనాథుని సేవించి కామాక్షిఁ జిత్తగించి। యష్టోత్తర శతాలయమ్ముల నీక్షించి యట దేవతలకెల్ల నంజలి యిడి। సర్వతీర్థమునందు స్నానమ్ము గావించి కడువేగమున విష్ణుకంచి కరిగి। వరదరాజస్వామి చరణమ్ములకు మ్రొక్కి యల్లపేరిందేవికంజలి గొని॥ తే॥గీ॥ (పంచపాది) బ్రహ్మతీర్థమునందునఁ బరమభక్తిఁ, దాన మాడి నృసింహతీర్థమ్మునందు। నట్లన యొనర్చి స్రోవలో నధికభక్తి, క్షీరనది వేగవతి బాహు సింధువు నెగి, గలయు నెడఁ దాన మాడె నాత్మావరుండు ॥౮॥ క॥ తరువాత నాలజాబా, క్పురమున డిగి పక్షితీర్థమున కేగెను బా, లురి స్రోవను గడు రయమున, బురోహితామాత్యబంధుముఖ్యులతోడన్ ।౧౦। వ॥ అయ్యెడ వేదగిరీశ్వరుని సేవించి నాగమాంబను గొనియాడి త్రిపురసుందరీభక్తవత్సలేశ్వరచరణారవిందములకుఁ బ్రణమిల్లి బలివిధ్యనంతరమ్మున నర్చకునికరమ్మునఁ జెలువారు ప్రసాదమ్మును నిర్భయమ్మగ భక్షించి పోవు పక్షియుగ్మమ్ము నీక్షించి యట నుండి చెంగల్పట్టుపురి కరిగి మధురాంతకముం గడచి తిందివనం బతిక్రమించి విళుపురంబు దాఁటి పండ్రెండుగ్రామం బధిగమించి, క్రొత్తపాళెముఁ జేరం జని. ౧౧॥ క॥ గరుడనదిలోనఁ గ్రుంకిడి, తిరుపాపూరికినిఁ జనియు స్థిరతరభక్తిన్ । గురుపాటలేశ్వరునిఁ గని, తిరువిందపురమ్ము భూమితిలకుఁడు చనియెన్ ॥ ౧౨॥ సీ॥ దేవనాథస్వామిపావనాంఘ్రులు మ్రొక్కి యలశంగమలతాయి కంజలి యిడి। సంజీవిపర్వతసందర్శనము చేసి క్రొత్తసత్రములోనఁ గొలువుదీర్చి। తరువాతను మణిముక్తానదిలోఁ గ్రుంకి వదఁపడి యలచిదంబరముఁ జేరి । యటఁ జిదంబరదేవు నాసక్తిఁ గొనియాడి కామసుందరికృపాకలన వడసి॥ తే॥గీ॥ చిత్కనకదేవసభలను జిత్తగించి, రాజనాట్యసదస్సులరంగు చూచి। తత్సభానాయకస్వామిఁ దనియఁ జేసి, యాశుగతిమీఱ రాజు చియ్యాళిఁ జేరె ౧౩॥ వ॥ అచ్చట మంగళాంబాచరణమ్ములకు మ్రొక్కి విష్ణుపుత్రవిక్రమనాథస్వామిపాదమ్ముల కెఱఁగి కొండమీఁద నుండుచట్టనాథస్వామికిని సుమామహేశ్వరస్వామికినిఁ బార్వతికిని నమస్కరించి దిగువనుండు బ్రహ్మపురీశ్వర త్రిపురసుందరీపదారవిందమ్ములు డెందమ్మునఁ బొందుపఱచి యారాజపురందరుండు, ౧౪॥ తే॥గీ॥ వైద్యనాథమ్మునకుఁ జని

వైద్యనాథుభక్తితో మ్రొక్కి బాలాంబపాదములకు । సారెకును మ్రొ
క్కి ముద్దుకుమారుఁ బొగడి, గాథమాయూరమున కేగెఁ గౌతుకమున॥
తే॥గీ॥ (పంచపాది) నతులచేతనుమాయూరనాథుఁ దనిపి, భక్తి నభయాం
బఁ గొనియాడిపార్థివుండు। సముద్రమ్మున మధ్యార్జునమ్ముచేరి, యటమహాలిం
గదేవున కంజలి యిడి । చేసె బృహచ్చుందరికుచాంబసేవసంబు. ౧౬॥ వ॥
తదనంతరమ్మునఁ ద్రిభువనక్షేత్రమునకుం జని యట శరభావతారంబెత్తి
నకంపహారేశ్వరధర్మసుందరులకు నమస్కరించి. ౧౭॥ సీ॥ కుంభకోణము
చేరి కుంభేశ్వరుని మ్రొక్కి మంగళనాయికామహిమఁ బొగడి। నాగేశ్వ
రుని బృహన్నాయకు నర్చించి కాళహస్తీశ్వరజ్ఞానజనను । లకు మ్రొక్కి
విశ్వేశు లక్షించి యావిశాలాక్షిపాదమ్ముల కంజలి యిడి । సోమేశ్వరుని
నెన్ని సోమనాయకుఁ గొల్చి యభిముక్తదేవున కమృతవల్లి. తే॥గీ॥ కిచ్చి
యంజలి బాణపురేశ్వరునకు, భక్తి మ్రొక్కిడి యాచక్రపాణివిజయ । వ
ల్లులను జూచి కోమలవల్లిశార్ఙ్గ, పాణులకు భక్తిఁ బూజించెఁ బార్థివుం
డు॥ ౧౮॥ వ॥ ఇదియునుం గాక. సీ॥ జానకీరాములచరణమ్ములకు మ్రొ
క్కి యావరాహస్వామి నాశ్రయించి। మామకతీర్థమ్ము మఱిబ్రహ్మతీర్థమ్ము
పాపవిమోచనపరమతీర్థ । కన్యకాతీర్థముల్ కనకపుష్కరిణియుఁ గాశ్య
పతీర్థమ్ము కనకనిలయ । తీర్థనృసింహాఖ్యతీర్థబిల్వాభిఖ్యతీర్థకదంబాఖ్యతీర్థ
చక్ర. తే॥ గీ॥ తీర్థములు మఱి యీశానతీర్థవరము, లనఁగఁ జెలువారు
తీర్థములందుఁ గ్రుంకెఁ, బరమభక్తిని వేంకటగిరిపురాధి. నాయకుం డగు
యాచమనాయఁ డెలమి. ౧౯॥ వ॥ తదనంతరంబు తిరువేయాఱునకుఁ జని.
సీ॥ పంచనదీశ్వరుఁ బ్రణమిల్లి ధర్మసంవర్ధనిదేవికిభక్తి మ్రొక్కి। యాతు
మారస్వామి నర్చించి యటుమీఁదఁ గోయలే డనునూరు కోర్కి నేగి।
యప్పాలరంగన్న కప్పనంబులు చేసి కమలవల్లికి మంచికాన్క లిచ్చి।
వేణుగోపాలుని వేడ్కతోఁ బూజించి తరువాత జంబుకేశ్వరము చేరి॥
తే॥ గీ॥ జంబుకేశ్వరదేవునిచరణములకు, మ్రొక్కి యఖిలాండదేవికి
మ్రొక్కి యగ్ని । రపకళానాథఘటజస్మరామతీర్థ, ములను గ్రుంకిడె భ
క్తితో భూవిభుండు॥ ౨౦॥ వ॥ పదంపడి శ్రీరంగమ్మున కేగి, సీ॥ సప్తసా
లాంతరస్థాయియై తనరారురంగనాథునకు సాష్టాంగ మెఱఁగి । రంగనాయకి

నాదరంబుతోఁ గొనియాడి శ్రీదేవి భూదేవిఁ జిత్తగించి । జానకీరాముల
సద్భక్తిఁ గొనియాడి వాసుదేవస్వామి వాసి దలఁచి। పాలాశతీర్థమ్ము వకుళ
తీర్థమును నశ్వతీర్థం బగస్త్యాఖ్యబిల్వ॥ తే॥ గీ॥ తీర్థముల హేమపున్నాగ
తీర్థములను, జంపకాభిఖ్యతీర్థమ్ము జంబుతీర్థ। మనఁగఁ జెలువారుతీర్థమ్ములం
దు భక్తి । మీఱఁ గ్రుంకిడె యాచభూమీవరుండు॥ ౨౧॥ వ॥ అనంతర
మ్మునఁదిరుచినాపల్లికిం జని మాతృభూతేశ్వరసుగంధికుంతలాంబలకు
నమస్కరించి యచ్చోటు విడిచి మనిగండమ్మున కరిగి కోవెలపట్టు దాఁటి
కొట్టాంగుట్టు నతిక్రమించి మేలూరు దరియంజని మధురాక్షేత్రమ్మున
కరిగి* ౨౨॥ సీ॥ సుందరేశ్వరదేవు సొంపుమీఱఁగ మ్రొక్కి మీనాక్షి
కంజలిఁ బూని పిదప । వైహాయసాపగాస్వర్ణతీర్థములందుఁ దనివిదీఱ వి
భక్తిఁ దానమాడి । తరువాత ముత్తురెంటలసత్రమును దాఁటి పరమగు
డిని మీఱి పరమునందుఁ । బోహలూర్ సత్రమ్ము నీహతోఁ బొడఁగాం
చియుత్తరకోశమ్ము బత్తిఁజొచ్చి॥ తే॥ గీ॥ మంగళేశ్వరుఁ బొడఁగాంచి
మంగళాంబ, కలఘుభక్తిని నతిచేసి యమితపుణ్య । దంబగుచు నన్నె
కెక్కనదర్భశయన,దర్శనము చేసె నాతం డదభ్రభక్తి॥ ౨౩॥ వ॥ మఱి
యు నచ్చట. సీ॥ శ్రీజగన్నాథాంఘ్రిరాజీవములు మ్రొక్కి కమలాసనికి
మంచికానుక లిచ్చి । చిపుకకృత్తాభిఖ్యశ్రీదేవి సేవించి కోదండరాముని
గోర్కి మ్రొక్కి । దర్భపాన్పునున్న దశరథాత్మజుఁ జూచి సంతానవృక్షే
శు సన్నుతించి। రంగత్తరంగాళిరంగాయితం బగుదక్షిణపాథోధిఁ దరియఁ
జేరె॥ తే॥ గీ॥ పిదపఁ బుసుమంటపమునకు వేగ నేగి, తమలపాకులసత్రం
బు దాఁటి నౌక । నెక్కి యాదాక్షిపాబలుచక్కని డిగి, చనియె రామే
శ్వరంబు రాజన్యమౌళి॥ ౨౪॥ వ॥ అచ్చట. సీ॥ రామలింగేశ్వరస్వామినిఁ
గొనియాడి పర్వతవర్ధని భక్తిఁ దలఁచి । విశ్వేశ్వరస్వామి వేడ్కతో భ
జియించి యావిశాలాక్షియన్ దేవిఁ గొలిచి । కాలభైరవదేవుకాళ్లకు
మ్రొక్కిడి, సేతుమాధవుపాదసేవ చేసి । శ్రీరామచంద్రుపాదారవిం
దమ్ములు డెందమ్ములోఁ దగఁ బొంగుపఱచి । యాంజనేయునిఁ గొనియా
డి యమితభక్తి, నితరదేవతలకుఁ జాలనతు లొనర్చి । సాగరమ్మున కెం
తయుఁ జాగి మ్రొక్కి । మహితుఁడైనట్టిరాజన్యమౌళి మఱియు॥ ౨౫॥

(ఆంజనేయస్తవము) (సీ॥ కావ్యనాటకముఖోద్గ్రంథముల్ చదువనివాని
కబ్బినమంచిప్రతిభ యేల? । చతురభామామణీసాంగత్య మబ్బనివానిదా
నవ్యయౌవనమదేల? । అష్టశతావధానాదిసత్క్రియ చేయఁగనియా
కవికవిత్వం బదేల? । త్యాగభోగాదిభాగ్యము నందఁగా లేనిధనికునిదై
న యాధన మదేల?॥ తే॥ గీ॥ నీపదధ్యానసంసక్తి నెగడ నట్టి । వానిజ
న్మంబదేల? సౌభాగ్యమేల? । యహహా! సీతాతదీయపత్యంఘ్రియుగళ ।
కంజసంసక్తహృదయ? యోయాంజనేయ॥ ౨౬॥ సీ॥ ఒకరోజుగడ్పు టెం
తోకష్టమా బ్రహ్మచర్య మిన్నాళ్లెట్లు సల్పినావు? । యొకకాల్వ దాఁటు
టెంతోకష్టమా సముద్రము నెట్టు లవలీల దాఁటినావు? । యొకరాయి
మోయు టెంతోకష్టమాఁ బర్వతమ్ముల నేరీతిఁ దాల్చినావు? । యొకచె
ట్టుఁగూల్చు టెంతోకష్టమాఁ జెట్లగుంపు లేరీతిఁగాఁ గూల్చినావు॥
తే॥ గీ॥ నీమహాత్త్వంబు నెన్నంగ నేమహాత్మ । వీశ్వరులు చాల రనిన నే
నెంతవాఁడ, నహాహా॥ ౨౭ ॥సీ॥ ఒకచోటనిలువనియుష్ణాంశుసన్నిధిఁ జదు
వునేరీతిగాఁ జదివినావు । జపతపమ్ములనేని సాధింపఁగా లేనిరామున
త్కృప నెట్టులోమినావు । మాయుకాంద్రుకు నెల్ల మగఁడైనకాలనేమినిఁ
జంపి యేరీతి మించినావు? । నవరత్నకలితసౌధవరప్రదీప్తలంకాపట్టణం
బెట్లుకాల్చినావు॥ తే॥ గీ॥ అన్నియును జూడ మాకసాధ్యములు గాని ।
నీకు నివి యన్నియును మంచినీళ్లుగావె? యహహా॥) ౨౮॥ వ॥ దేవళమ్ము
నం జెలువారుసావిత్రితీర్థమ్మును గాయత్రీతీర్థమ్మును సరస్వతీతీర్థమ్మును శం
ఖతీర్థమ్మును శివతీర్థమ్మును సర్వతీర్థమ్మును సాధ్యామృతతీర్థమ్మును మాధవ
పుష్కరిణియు బ్రహ్మహత్యావిమోచనతీర్థమ్మును సూర్యపుష్కరిణియు గం
గాతీర్థమ్మును యమునాతీర్థమ్మును గయాతీర్థమ్మును గపిలతీర్థమ్మును నాఁజ
నుతీర్థమ్ములఁ దానమాడి॥ ౨౯ ॥ తే॥ గీ॥ గంధమాదనపర్వతక్రమము
గాంచి । యచటఁ జెలువారుజాంబవదంగదాఖ్య । పంచపాండవహనుమ
ద్వారించితీర్థ । ములనుస్నానమ్ము గావించి భూపుఁ డంత॥ ౩౦॥ తే॥ గీ॥
ఉభయసాగరసంగమం బభినుతించి । సేతుసందర్శనంబును జేసి పిదపఁ ।
గాంచె రాజు జటాయురగస్త్యతీర్థ । ఋణవిమోచనతీర్థముల్ ప్రీతి
మీఱ॥ ౩౧॥ వ॥ పిమ్మట నేకాంతరామేశ్వరుం జూచి తదీయాలయమ్మునఁ

జెలంగుమంగళతీర్థమ్మును, నమృతవాపీతీర్థమ్మును సీతాకుండమ్మును సము
ద్రమ్మున నుండుభైరవతీర్థమ్మును బొడఁగాంచి॥ 3౨॥ క॥ తరువాత యాచ
రాజోక। తరి నెక్కి సమస్తవిభవతతితో రాజ। త్రరనవపాషాణంబుల। దరి
కేగెఁ బురోహితాదితతితోఁ గూడన్॥ 33॥ సీ॥ అయ్యెడ నుండుజనార్దనుఁ
గొలియాడి శ్రీదేవి భూదేవిఁ జిత్తగించి। నవశిలామధ్యమ్మునను దాన
మాడి యు దేవిపట్నమ్మునఁ దేజరిల్లు। మహిషాఖ్యరాక్షసమర్దని భజి
యించి చక్రతీర్థమ్మున జలక మాడి।యుప్పూరిసత్రిమ్ము నొప్పఁగాఁ గన్గొని
సుందపాండ్యముదాఁకి జొచ్చి పిదప॥ తే॥ గీ॥ కోటపట్టణమును బట్టుకోట
దాఁటి। వందిమాగధులెల్లఁ గైవార మొసఁగ। భూమిసురులెల్ల దీవనల్
పొందుపఱప। రాజమన్నారుకోవెల రాజు గాంచె॥ 3౪॥ సీ॥ అట రాజ
మన్నారు నభినుతుఁ గావించి సత్యభామాదేవి సరవి మ్రొక్కి। రుక్మిణీ
దేవికి రుక్మము నొసఁగియు హేమాబ్జనాయకి హెచ్చరించి। తన్నిష్టి తెలిసిఁ
గ హరిద్రాతీర్థమునఁ దాన మాడియుఁ గమలాలయంబు చేరి। వల్మీకే
శ్వరుపాదపల్లవమ్ములు మ్రొక్కి నీలోత్పలాంబను జాలఁ గొలిచి॥ తే॥ గీ॥
యభినుతించియుఁ గమలాలయంబు పిదపఁ। ద్యాగరాట్కమలాంబల నోగ
మెరఁగి। భోగ మర్పించి యంతటఁ బొలుపు దనర। నరపతియుఁ జేరెఁ
గుంభకోణంబు మరల॥ 3౫॥ వ॥ అట నుండి తిరువణందారు వేంచేసి
యచ్చట॥ సీ॥ అరుణజటేశ్వరు నారాధనము చేసి యాబృహన్నాయకి
కంజలి యిడి। చూచి యూజయగండచోళవరం బంత నటుమీఁద శ్రీసు
ష్ణముమరఁ జేరి। భూవరాహస్వామి సేవయొనర్చియు నంబుజవల్లికి నాస
మ్రొక్కి। శ్రీరామనిత్యోత్సవారాధనము చేసి చయ్యన నావృధాచలం
ముచేరి॥ (పంచపాది) తే॥ గీ॥ యచటవృద్ధగిరీశ్వరు నభినుతించి। వృద్ధబా
లాంబలకు దోసి లిచ్చి పిదప। జారుమణిముక్త యనునది జలక మాడి।
రమ్యవిభవమ్ముతో శివరాత్రినాఁడు। చేరెఁ బేర్మిఁ దిరుకోవులూరు
రాజు॥ 3౬॥ వ॥ అయ్యెడఁ ద్రివిక్రమస్వామికినిఁ బుంగోమలనాయికకును
వందనమ్ములుపచరించి పిదప నరుణాచలమును జేరి యరుణాచలస్వామి
సోమస్కందమూర్తుల సేవించి తిరువళ్లూరు గారవించి యారంబాకస
త్రం బధిష్ఠించి ఫాల్గునశుద్ధదశమీదినమ్మునఁ దనరాజధాని యగువేంకట

గిరిం బ్రవేశించి॥ 32॥ క॥ సురనాయకుండు నిర్జర। పురముకరణి నక్కుమారభూమీపతియు। ద్ధురమహిమ నలరి వేంకట, గిరిపురిఁ దానేలుచుండెఁ గీర్తికిఁ దావై॥ 33॥ శ్రీ. శ్రీ. శ్రీ.

రామేశ్వరయాత్ర సంపూర్ణము.

పెద్దవ్రిభువగు శ్రీరాజగోపాలకృష్ణ యాచేంద్రులవారి యప్రస్తావధానములోని కొన్నిపద్యములు.

శ్లో॥ వందే నందయశోదికాచిరతపఃకందం, సురేంద్రాదిభి
ర్వంద్యం నింద్యసురారిగుర్వదహరం, వందారుబృందావనం
చందచ్చందనశీతలం, నిరుపమానందప్రదం దేహినా
మింద్రప్రస్తరసుందరం దరధరం సందారితాంహస్తతిం॥ ౧

సీ॥ చదువఁజేసితికదా? శబ్దశాస్త్ర రహస్య సమితి నాలుగువత్సరములలోనఁ। ద్రోవచూపితికదా! దుర్గ్రిహమ్మగు ధాతురత్నాకరాఖ్య సద్గ్రంథమునకుఁ। జెప్పఁ జేసితికదా! శ్రీకాళికా సహస్రాదికావ్యములు బాల్యమ్ములోనఁ। జేయఁజేసితికదా? చెలఁగి మూలస్థానపతిమీఁద గంటలోఁ బద్యశతము,

తే॥ గీ॥ మఱియు నెన్నేనిసభలలో మనిచియుంటి
విపుడు శ్రీరాజగోపాల కృష్ణయాచ
భూపబహదర్మహారాజు భూరిసభను
నెట్లుమెప్పించెదో! భవానీ! మదంబ!

(హనుమంతుఁడు సీతఁగాంచి వచ్చుట.)

మ॥ వసధిం దాఁటి యనేకరాక్షసవధూవర్గమ్ములో నభ్రమితా
ననయై రామ! యటంచుఁ గన్నులఁ గదుష్ణంబైనకన్నీరు నిం
చిన నారాక్షసులెల్ల భీతిగొలుపన్ జింతిల్లుచుండంగ నేఁ
గనుఁగొంటిన్ రఘురామ! భూతనయ, నక్కంజాక్షిఁ జేనెంచుమీ.

☞ రామేశ్వరయాత్రలోని యాంజనేయస్తవము ఇటీవలఁ జెప్పిచేర్చినది - ఇందలి పుణ్యస్థలములపేళ్లుకొన్ని శాస్త్రవిరుద్ధములైనను దానికి మేముత్తరవాదులము కాము. ఏమన? వారిచ్చినజాబితానుబట్టి వ్రాసితిమి.

ప్రకృతప్రభువు, శ్లేష.

తే॥ గీ॥ వేంకటగిరీశ్వరునిఁజూచి వేడ్కలక్ష్మి
వేంకటగిరీశ్వరుండను ప్రీతిఁజేసి
మెప్పుకు నారాజగృహమునందేవసించు
నాతనికి నాతనికి భేదమరయఁగలదె?

శ్రీ. శ్రీ. శ్రీ.

జయసం॥ ఆషాఢమాసములో విశాఖపట్టణములో జరగిన యష్టావధానములలోని పద్యములలోఁగొన్ని,

చ॥ ఇనకులమందుఁ బుట్టి జనకేచ్ఛ వనమ్మున కేగి యచ్చటన్
దనసతి దొంగిలించినకుదానవు సంహృతుఁ గా నొనర్చి సీ
తను గొని సర్వవానరులు తన్ గొలువంగ నయోధ్య కేగి పా
లన మొనరించురామునివిలాసములన్ వినుతింతు నిచ్చలున్. ౧

(సమస్య) జ్యేష్ఠలక్ష్మీం నమామి.

శ్లో॥ యత్కారుణ్యా జ్జగదధిపతి ర్జాయతే గర్భరిక్తో
యస్యాః కోపాన్నిధనమనుజో జాయతే రాజతుల్యః
యస్యాః పుత్రైస్సకలజగతీ భ్రామ్యతే దేవతాం తాం
త్యక్త్వా త్రాతుం నిరతమపి మాం జ్యేష్ఠలక్ష్మీం నమామి. ౨

(దీనికే తెలుఁగు)

చ॥ కరుణ దలిర్పఁ జూచిన నఖండనృపోత్తముఁడైన రిక్తుఁడౌ
నుపుతరకోపదృష్టిఁ గన నుక్కుఁజణమ్మున రిక్తుఁడైన భూ
వరుఁ డగు నేమహాజననిపట్టి జగమ్ము పరిభ్రమించు నా
సరిదధిరాజుపెద్దసుత చయ్యన నన్విడనాడి ప్రోవుతన్. ౩

(మీసములవలని నష్టము)

సీ॥ మెసవుచోనన్నంపు మెతుకు లోఁజిక్కినఁ బైవారినెల్ల నవ్వంగఁజేయుఁ। దనముద్దియను ముద్దుగొనినచో నత్తులోఁ దవిలి యత్యంతబాధనుఘటించు। పాడుముపీల్చిన రెల్లుకడలంకవృద్ధిచేసినయట్లు మాలిన్యమును ఘటించు। తేనెపానము సేయుచో నెఱుంగక కొంచెముగఁదగిల్చినఁ దెలుపును ఘటించు.

తే॥ గీ॥ పొట్టిదాచుట్ట గాల్చునప్పు డొకకొంత
కాఁకదగిలిన నురసుర కాలి పొడు
వాసన ఘటింపఁజేయు వహ్వా? యశ్లైన
వాసి మీసాలు లొకికాగ్రేసరులకు. ౪

(సమస్య) మీసము చుట్టుకొన్నదిసుమీ? యిటుమోమటు త్రిప్పఁబోకుమీ
ఉ॥ హాసము మోమునన్ జెలఁగ సంగజు ప్రేరణచేఁ బ్రియుండు దన్
మోసము చేసి మోవి గొనముద్దియ పెన్గఁగసాగ నప్డు వాఁ
డాసఖితోడఁ బల్కె నిటు ఁలక్కట? యల్లరిమాను నత్తులో
మీసము చుట్టుకొన్నదిసుమీ? యిటుమో మటు త్రిప్పఁబోకుమీ.

(సమస్య) ఈకలసారస్యము నీకకాని తెలియం గా రాదు బింబాధరీ.
మ॥ కలగంటిన్ వివరింపు మాకలచమత్కారంబు నీ వంచు న
వ్వెలయన్ బల్కిన వారకాంతగని యో హెూ! యాకలా! యాకలా!
లలనా! నాకిది చెప్ప శక్య మగునా? లక్షించి చూడంగ నీ
కలసారస్యము నీక కాని తెలియం గా రాదు బింబాధరీ, ౫

(సమస్య) పంగుస్సుదూరం వ్రజతి క్షణేన.
శ్లో॥ శ్రీరామచంద్రస్య దయామవాప్య
కష్టం కరిష్యా మ్యవధాన మద్య
లోకే యథాఽరు హ్యహి ధూమయానం
పంగు స్సుదూరం వ్రజతి క్షణేన. ౬

(సమస్య) యువతివసనమధ్యే దంతిన స్సంచరంతి.
శ్లో॥ కరికరఇవ కించి ద్దృశ్యతే పశ్యతాం న
స్స భవతి కిము నో వేత్త్యాకులం చాపిచిత్తం
వద విగళితలజ్జం లజ్జయాఽలంహి కింతే
యువతివసనమధ్యే దంతిన స్సంచరంతి, ౭

(సమస్య) తొడియుందము చెప్పఁదరమె తోయజనేత్రా.
క॥ వడివడి పనియున్నప్పుడు, పొడు మెక్కక మిగుల విసువుపుట్టించునునీ
గొడవెకటిలేకయుండినఁ, దొడియుందము చెప్పఁదరమెతోయజనేత్రా.

శ్రీ. శ్రీ. శ్రీ.

జయసం॥ కార్త్తికములో ధవళేశ్వరములో జరగిన యష్టావధాన పద్యములలోఁ గొన్ని, (అగస్త్యేశ్వరుఁడు)

ఉ॥ శ్రీరుచిరప్రభావమునఁ జెన్నలరారెడిగౌతమీనదీ
తీరమునందు నివ్వటిలి దీనుల నందఱి వేడ్కఁ బ్రోచుచుం
గారణదేహుఁడై తగియగస్త్యమహాముని రాట్ప్రతిష్ఠితుం
డై రహింమీఱుదేవు ధవళాచలవాసు నుతింతు నిచ్చలుం. 1

(సమస్య) కలహాపుఁజంప భూమిపయిఁ గామినిగాదె తలంచి చూచినన్.

చ॥ కలకలనవ్వు నెమ్మొగము గన్పడఁజేయుచు గబ్బిగుబ్బలన్
గులుకఁగఁ జేసినంతన దిగుల్పడి యెంతటినీతిశాలియున్
వలచును దాని నద్దిపెఱవానినిఁ గూడిన వానిఁ జంపు నోఁ
గలహాపుఁజంప భూమిపయిఁ గామినిగాదె? తలంచిచూచినన్ 2

శ్రీ. శ్రీ. శ్రీ.

మరలనమలాపురములో నొకయష్టావధానము జరగినదిగాని ఆరి కార్డు దొరకదయ్యె.

జయసం॥ మాఘమాసములో బెజవాడలో జరగిన యవధానము లోఁ జెప్పినపద్యములు 50 టిలోఁ గొన్ని, (నవనాగరికులు.)

సీ॥ వైదికరీతిచే వఱలువారలఁ జూచి కోర్కెమైఁ జప్పట్లు కొట్టునొకఁ
డు । సంధ్యానమస్కారచర్య మానినవారిఁ గాంచి యానందమ్ము
గాంచు నొకఁడు । వచనకవిత్వమ్ము రచియించు వారలే మేలువా
లనిచెప్పినారొలు నొకఁడు । ముండనం బొనరించి ముండలవలె నుంచు
వారలేమేలని పల్కు నొకఁడు,

తే॥ గీ॥ మడినిఁగట్టక యే భుక్తి గడపువారు
యోగ్యతము లంచు మదిలోననుబ్బు నొకఁడు
డిట్టి నవనాగరికులతీ రెన్నఁదరమె
యహహ యిది యెల్లఁ గలికాలమహిమగాదె. 3

(జల్లెడ) అనుష్టుప్.

తుపావనయునే దక్షౌ । సహస్రనయనోపమా
వేణుశ్వజ్ఞ్రిర్త్తా సేయం । చలనీ భాతి సుందరా.

(రామాయణము,)

శా॥ నీరేజాప్తకులమ్మునం బొడమి యెంతే యోగ్యయౌ జానకిన్
దారంగాఁ గొని తండ్రియానతి నరణ్యానిం బ్రవేశించి భూ
భారంబెల్లను మాన్ప రక్కసులదర్పం బూడ్చి సాకేతమం
దేరాముండు సుఖమ్ములం గొనియె నే నీక్షింతు నద్దేవునిన్. ౮

(కృష్ణ) మాలిని.

సకలకలుషహంత్రీ సర్వసౌఖ్యప్రదాత్రీ
విమలసలిలశోభా కృష్ణవేణీ నదీయం
నిఖిలమనుజనిత్యస్నానపానాదియోగ్యా
జయతి విజయవాటీప్రాంతదేశే నితాంతం. శ్రీ. శ్రీ. శ్రీ. ౯

బందరులో మరల నవధానము చేయఁబడియెను రికార్డులేదు.

మన్మథసం॥ భాద్రపదాశ్వయుజ మాసములలో విజయనగరములో జరిగినయవధానములలోని కొన్నిపద్యములు

(ప్రకృతకవుల మనస్సు.)

సీ॥ ఒకఁడుగోరినవృత్త మొకఁడుగోరినవర్ణ్య మన్యోన్యసాంకర్య మంద
కుండ। నొకనిస్థానమున వేఱొకఁడుగూర్చున్నచో దానిచేమార్గమ్ము
దప్పకుండ। దలకిిందుగాఁజెప్పవలె మాకనుచుఁగోర నందులోస్ఖా
లిత్య మందకుండ। మధ్యమధ్యను జెప్ప మాకిష్టమనిచెప్ప నందులో
విభ్రాంతి చెందకుండ, తే॥ గీ॥ సంస్కృతాంధ్రమ్ములందున శబ్దశాస్త్ర

ఈ విజయనగరమున బ్రిహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులవారును దివాకర్ల తిరుపతిశాస్త్రులవారు నను తరుణవయస్కులైనయిద్దరు విద్వత్కవులు శతలేఖినీకవిత్వము రెండుసార్లును అష్టావధానమొకసారియు నిదివఱకు జరపి వారికళానైపుణిని వెల్లడిచేసియున్నవారు. వారిలో నష్టావధానము శ్రీమహారాజావారి కాలేజివిద్యార్థుల కోరికచే గాఁబడినది. దానిలో నీకవుల నర్గళమైనవిజయము పొందిరి. అపుడచటికిం జూడగోరి వచ్చియున్న యేనమందానందుండనై నాసంతోషమును వెలిఁబుచ్చుచు నీక్రిందిపద్యములరచించితిని. కాన వానిని మీపత్రికారత్నమ్మునఁ బ్రచురింపఁజేసి నాకధికసంతోషమాపాదింతురని నమ్ముచున్నాఁడను. ఉ॥ శ్రీవరభక్త మానసవిశేష సుఖాకరుఁడ వ్యయుండు స। త్పావనపాలకుండు వసుధాతలపోషకుఁ డాదిమూర్తి దీ। నావనబద్ధ

సరిగఁజెడకుండఁ దప్పులుదొరలకుండఁ
జెప్పశతఘంటకవివరుచిత్త మొప్ప
వాతచాలిత మగునీరజాతము వలె* ౨

---

కంకణుఁడు నార్యసుపూజితుఁడచ్యుతుండు దా॥ బ్రోవుత నీసభాసదుల బుద్ధియు నా
యువాసంగి సత్కృప౯॥ ౧॥ సీ॥ తమకీర్తిచంద్రికల్ ప్రమదమ్మునను ముందుఁజని
యనూయాధ్వాంతమును హరింప। తమధైర్యపవి సంభ్రమమున ముందేగి క్రోధాహార్యము
లనెల్ల నడఁగింప। తమ జయాంచితరమ తమకమ్మునను ముందుఁ బోయి యూరూరున
భోరుచెలఁగ। తమ దర్శనోరు వర్షములఁ బండితపామరాఖ్యచాతకతతి హర్షమొంద,
గీ॥ నమరునష్టావధానంపు సమరరంగ। మునను మార్కొని పోరు పావనసువీర। యో
ధులిరుగోయటంచును నుర్విఁబొగడ। ధరణిఁజరియింతు రీకవివరు లిరువురు॥ ౨॥
చ॥ కమలజుఁడు౯ బృహస్పతియుఁ గావలె వీరలు, కాకయున్న నీ। విమలమతుల్
గనంబడునె? వెఱ్ఱియె కాక జగంబు నందు, నా। కమలజుఁడైన వృద్ధుఁడటుగాన మదిం
బడుఁగొంత సందియం। బమరగురుండు దారకయియార్తినిఁ జెందు నహర్నిశంబుల౯॥ ౩॥
ఉ॥ సైకతరేణుజాలముల సంఖ్యలదప్పక యెన్నవచ్చునా। కాకసులం గనుంగొనిస
మున్నతిమాటల నాడవచ్చును। ష్టాకరుఁ గడ్డువిప్పి యపరాహ్ణమునం దనిఁజూడ
వచ్చుఁగా। కీకవితాచమత్కృతు లవేరికి సాధ్యము భేద్యమీధర౯॥ ౪॥ చ॥ ఇరవు
మహత్త్వముంగలిగి యిచ్చను వానిఁబరిత్యజించి తా। ధరయె గృహంబుగా దిరుగునై
వము లోకవినోదకారియై। తిరుపతివేంకటేశ్వరుని దివ్యదయామహిమంబుచేత నీ
తిరుపతివేంకటేశ్వరు లుదీర్ణయశస్సును గాంతురిమ్మహి౯॥ ౫॥ ఉ॥ జాఱెను సమ్మదా
శ్రుసుతుషారము సభ్యులలోచనాళి, నో। ప్పారెను హాసచంద్రికలు పల్మరు నానన
మండలంబుల౯। బాఱెనునీర్ష్య ల౯ భ్రమరపంక్తి మనః కుముదాళినుండి, యో। పారి
కవీంద్ర చంద్రులు దయంబయి వెల్గుచునుండ నిప్పరి౯॥ ౬॥ చ॥ ఎవరెటుగోరిన౯
జరణమెద్దియునైన స్థలంబు మారిన౯। లవమును శంకనొందక విలాసగతి౯ రసమా
కవిత్వము౯। బ్రవిమలబుద్ధిఁ జెప్పెదరు పండితులై విలసిల్లు నీమహా। కవుల నమ
స్కరింతుఁ గరకంజముల౯ ముకుళించి నిచ్చలు౯॥ ౭॥ ఉ॥ పావని? యొక్క స్నానము
నఁ బాతకముల్ హరియింతు, రెంటిచే౯। ధీవరుఁ జేతువంచు జననీ! నినుఁ గూర్చినప
ల్కులెల్ల సం। భావనఁ జేయఁబుట్టిరి ప్రభ౯ గవులిర్వురు, నీకిఁకేమి గో। దావరి? నీ
మహత్త్వములఁ దల్పఁగ నేరికి శక్యమిద్ధర౯॥ ౮॥ మానిని॥ శ్రీకరమై విజయాఖ్య పుర

(ముద్రాయంత్రోపయోగము.)

చ॥ లలి నిల నచ్చుయంత్రములు లావగుటన్ మనపూర్వ లోకవి
శులు రచియించినట్టి గడుసుందనపుం బలుకబ్బముల్ వెసన్
సులభములయ్యె నెల్లరకు, సూరివరేణ్యులకెల్లఁ దాటి యా
కులపని దప్పెఁ గంటములకుం గతిదప్పెఁ గ్రిమక్రిమమ్ముగన్. 3

(లేట్ ప్రిన్సిపాల్ చంద్రశేఖరశాస్త్రి గారు.)

తే॥ గీ॥ శ్రీమదానందగజపతిక్షితితలేంద్ర
రచిత మహాపాఠశాలలోఁ బ్రినిసిపల్గ
నుండి యాచంద్రతారార్కమండలంబు
చేవ గలకీర్తి గనెఁ జంద్రశేఖరుండు. ౪

(ప్రకృతపు ప్రిన్సిపాల్ రామానతారంగారు)

సీ॥ ఇంగ్లీషుభాషలో, యెమ్. యే బి. యల్. దాఁకఁ బ్యాసుచేసినమహా
పండితుండు । సంస్కృతాంధ్రమ్ముల శతఘంటకవనము వచరించినట్టివి
ద్వత్ప్రభుండు । విజయపురీమహారాణవిద్యామహాశాలఁ బ్రినిసిపల్ పదవి
గాంచినఘనుండు । ఆనందదంతీశ్వరాఖ్యరాజాఖండలున కెంతయును
మైత్రిగనినమేటి,

---

మ్మనఁ జెల్వగుకాలెజిబాలురు శ్లో । భాకరమై పవితిభాకరమై ప్రమదాకరమై విల
సిల్లెడు మీ । యీకవితాగతికెంతయు రంజిలి యిష్టఫలాప్తిని పందనముల్ । ప్రాకట
భక్తి నొనర్పఁగ నెంచిరి పండితులార! గ్రహింపుఁడిఁకన్ ॥౯॥ గీ॥ చందనములందుకొనర
య్య సరసులార! । తాల్పుఁడిఁక మీరలీసుమదామములను। దానమీశాంతచిత్తం భద
భ్రకీర్తి । తెల్లమగుఁగాదె యీసభ్యులుల్లసిల్ల॥ ౧౦॥ చ॥ చిలుకలముద్దుపల్కులును
జిన్నతనంబున నాడు బాలువా । క్కులును నసర్థదంబులని కోవిదులైనఁ బరిత్యజింతు
రే । తలఁపగఁ దన్మరందమును ద్రావిసుఖింతురు గాని యట్టులే । తలఁపుఁడు సూరు
లార? నను, దండములందుఁడి తప్పులోర్పుఁడీ॥ ౧౧॥

ది ౩౦ సెప్టెంబరు,
౧౯౧౪ సం॥ రం,
విజయనగరము.

ఇట్లు యుష్మన్మిత్రుఁడును విధేయుఁడును
తురగా వేంకటాచలము బి. యే. క్లాసు.
విజయనగరము మహారాజావారి కాలేజి.

తే॥ గీ॥ ధరఁగళింబ్యన్వయాబ్ధిసుధామరీచి
యనఁగ నొప్పారునట్టిరామానుజార్యుఁ
డాననఁగఁ జేసి రవధాన మద్భుతముగ
సరసతిరుపతివేంకటేశ్వరు లిరువుకు. ౫

---

INTELLECTUAL GYMNASTICS.

(Reprinted from the Telugu Harp Dated 20th Sep. 1895)

The week has itself signalized by the advent here of the two famous impromptu poets Messrs. D. Tirupaty Sastry and Chellapilla Venkata Sastry of the Godavary District. On Saturday afternoon the 14th instant the upper hall of the Maharaja's College was a great centre of attraction, as our learned Visitors were to give their maiden performance in Vizianagaram: The assembly was a large and representative one and included most of the elite of the town. The poets are both very young men, evidently little above twenty. Both are simply clad and unasuming manners. As regards personal appearance, they are remarkably swarthy for Brahmans, but have pleasing intelligent faces and one of them in paticular possess prominent -well devloped nose that is so often the index to a clever brain. The performance on saturday was a capital proof of what these gentlemen could do in poetic line. Among the audience were many both able and willing to put them through their faces and trot them up and down the slopes of Parnasses. Twenty-five gentleman were selected to do so and right vigorously did they perform their parts as will be seen from the miscellaneous character of the subjects they prescribed for versification. Each wrote on a sheet of paper the subject of a stanza as well as the particular metre and rhetoric required. One of the poets then began to extemporise the first line of a verse on each subject and after finishing the whole round twenty-five, was called upon to supply the next lines not in the order in which the first were given out; but in a random and haphazard way which was enough to drive a person of ordinary intelligence crazy. This crucial test was devised by **Mr. K. Ramanujachariar M.A.** B.L the learned Principal of the

దివాన్ కోదండరావు పంతులుగారిచ్చిన కల్పననుసరించి యాశుగాఁ జెప్పినది.

శ్లో॥ త్యక్త్వాఽసౌమదనో బుధం నపరసేవ్యాత్ర ప్రచారంధను
స్సంజగ్రాహ నవేక్షుమేకరసమత్రాఽస్త్రే పరంకారణం
సాంగత్వం విబుధే ప్రసిద్ధమిహతు స్యూతాసదాఽనంగతా
చిత్రం నైవనసాంగసంగతి మసౌజానాత్యనంగోధ్రువం.

---

college, who before he entered upon his distingnised career first as a student and then a teacher of English Literature had already won his laurels as a Sanscrit and Telugu poet. The difficulty of the test was however completely surmounted and the first poet left it to his learned colleague to supply the remaining lines of the stanzas. This was done with equal success the glibness with the two hands dealt with their sabjects being simply marvellous. The audience were more than satisfied and heartily applauded the young performers, to describe, whose wonderful powers of skill and memory we are at a loss for words. Both in Telugu and Sanscrit their achievements caused astonishment and delight and they are justly looked upon as prodigies. The meeting began about 4 in the afternoon and did not break up till nearly 9 oclock when everybody went home after spending a very agreeable evening. We are glad to add that before the meeting dispersed and a subscription list was circulated and a handsome amount promised for the benefit of our distinguished visitors who well deserve all the popularity they enjoy. Our townsmen in honouring them are about honouring themselves, for it speaks much for our patriotism when we encourage proficiency in the languages, of our country especially when such masters of eastern literature grace our town with there presence. On Wednesday the poets gave what may perhaps be called a variety entertainment. Ashtavadanam in which many devices were resorted to for the sake of distracting their attention and making their task still more formidable. Games at chess were played the moves taking place in intervals between the verses. A

పై కల్పననే తెలుఁగునఁ జెప్పుట.

చ॥ రసజనియించి యేకరసరాజితమయ్యెను నిక్షుఖండ, మీ
రసఁజరియించి సర్వరసరాజితులైరి బుధేంద్రు, లట్టి సాం
గసుకవులఁ ద్యజించి విలుగాఁగొనె నిక్షువు నయ్యనంగుఁడో
ననదగుసాంగసంగతు లనంగుని కెట్టులెఱుంగ నయ్యెడున్.

(సమస్య) కింవక్ష్యామికురంగశాబనయనే వ్యర్థా శరచ్చంద్రికా.

శ్లో॥ ప్రాలేయపరిచురానిశాః పరిమళోత్కుందా లతామంటపా
శ్చూతాః కోకిల సంకులా జల గృహా మాధ్యన్మయూరస్వనాః
వ్యర్థాస్సుర్న తదర్థ మిహాపదపి మే చింతా పరంజాయతే
కింవక్ష్యామికురంగ శాబనయనే వ్యర్థా శరచ్చంద్రికా.

---

bell was occasionally tinkled part of the performance being to tell the number of strokes (etc.) and discussion with a local pandit on Sanscrit Grammar was another element of distraction. Last but not least an English verse was written in the Telugu character and the letters cut out and shuffled in a thorough manner. The poets however found no difficulty in piecing them correctly and reading out the verse with more correctness than could be expected of them considering that Engish is to them an unknown tongue. We hope that it will not be long before these clever poets are given an opportunity of displaying their wonderful talents before our erudite Maharajah who is so kind and liberal a patron of literature and art. The following are the verses extemporized at the first performance.

* * * * * *

The following are the verses extemporized by the Godavary town poets at the student's meeting.

* * * * * *

The following Sanskrit Slocas were read by Pappu Sastri.

శ్లో॥ ఇమాః కవీశ్వరావృథా సమాఘణీశ సన్నిభావరా పరిశస్తవాక్సుధాభరా నిరస్త
కాపథాసమస్తపండితస్తుతప్రకీర్తిమండితా సదాసదస్స్వవోత్కృపా స్వయం వికస్వ

(అవధానాంతమునఁ బ్రసంగవశమునఁ జెప్పినది.)

మః ఒకనూఱేయననేమి లెక్క? వినుఁడో హో? పండితశ్రేష్ఠులా
రా? కడుఁగా వేగమె వేయుమందికయినన్ రమ్యస్థితుల్ మీఱ నా
శుకవిత్వం బొనరింపనేరుతుము శ్రీ శౌరి ప్రియామానినీ
యకటాక్షమ్మునఁ దగ్గకాలమును మాకర్పించి కూర్చున్నచోన్. శ్రీ.

మన్మథ సం॥ పుష్యమాసములో క్రొత్తపల్లెలో శ్రీ రావుజగ్గారాయనింగారు చేయించిన శతావధానములో రచియించిన 105 పద్యములలోఁగొన్ని పద్యములు.

(శ్రీరామపట్టాభిషేకము.)

తే॥ గీ॥ తమ్ము లొకవంక మానిజాతమ్ము లొక్క-
వంక, మర్కటకుల మొక్కవంక దనుజ
వర్గ మొకవంకఁ దగ రఘువరుఁడు సీత
తోడఁ బట్టాభిషిక్తుఁడై నాఁడు నాఁడు. ౧

శేసరస్వతి॥ ౧॥ శ్లో॥ సహస్ర వక్త్రోద్గతవాక్ప్రవాహ । దాతుర్విధాతుః కృతచిత్ర సృష్టేః।ముఖే కవిత్వం బహువక్త్రతాయా । భాతిజరాగస్త మతేర్బభూవ॥ ౧॥

The following verses were read by T. Venkatachalam, student B.A. Class and were much appreciated by the Audience.

What reverential love you do command
From learned audience in this crowded hall
Glory indeed!; but scarcely found and now
I thank you on behalf of students all
This fair and splendid intellectual feast
Enlivens us, so now we drink your health
In sweetest drops crystal gratitude
And sing your just and universal praise,

(రుక్మాంగదుని వేఁట. (గ్రామ్యపదములతోఁ జెప్పుట.)

సీ॥ బాబిటుసూడండి బాసిగాఁ డెటువంటియెను మోతునైనను నిరగమె
డుసు।నీపాదమాన బాబీపాపిగాఁ డెంతలేసిపందులఁ బందెమేసిసంపు।
ఈఁడివంకనుజూడుఁడీ యెంతపొగరుమోతులనైన నెల్గుల నెలికిమొందు
సు।ఆఁడెమ్మసీగొయ్యి ఆఁడిబాబీఁడుసుం డీఁడికిమించుమొగోఁడులేఁడు,
తే॥ గీ॥ అనుచు బోయలు ప్రోత్సాహమును నొనర్ప
వారిమాటలకును ముఖవారిజమున
హాస మిగురొత్త నప్డురుక్మాంగదుండు
బలముతోఁగూడి వేఁటకు బయలువెడలె. ౨

అవధానదర్శనకుతూహలమునఁ బ్రిజలువల్కెడివల్కులు.

చ॥ కలుగరె రాజులెల్లరును గల్గినమాత్రిన యేమిలాభమాఁ
గలిగెను జగ్గభూవరువికస్వరసత్కరుణాకటాక్షస
ద్బలమున నేటికిన్ శతవధానముచూడఁగ నెల్లవారి, కి
ఘల నిటువంటిరాజు గలఁడే! పరిశీలన చేసి చూచినన్. ౪

---

శొంఠి భద్రాద్రిరామశాస్త్రిగారు రచించిన శ్లోకములు.

శ్లో॥ శ్రీ జగ్గరాయాధిపతే స్సభాయాం। విధిత్సతో మంజు శతావధానం। కవీంద్ర యుగ్మస్య సరోజయోని। శ్శతంశతంకిం విదధా మనాంసి॥ ౧॥ శ్లో॥ తిరుపతి వర వేంకటేశశాస్త్రి। ద్వయకృత సాధుశతావధానపద్యం। దశభిరిహగుణైః కిమేక మేకం గదితుమనాః ఫణిరాట్సహస్రవక్త్రః॥ ౨॥ శ్లో॥ వేంకటేశ తిరుపత్యభిఖ్యయో, ర్ధ్యాన మేవ విదుషోస్సరస్వతీ। సంవిభజ్య తను మాత్మనోద్విధా। వర్తతే తదవధాన సంవిధా॥ ౩॥ శ్లో॥ గజాననషడాననా కిమథపర్వతో నారదో।రఘూద్వహయుగం భవేత్త్రిమథ తద్వితీయంభవేత్। సురేంద్రభిషజావహో గురుకవీకిమేతౌకవీ। ఇతిస్మవ్యా దయేజనా భృశతరం హి సంశేరతే॥ ౪॥ శ్లో॥ అష్టోత్తరశతనామభి రేతా వానర్చతుర్హి వాగ్దేవీం। తస్మాత్తలు లేభాతే। శతమష్టాచావధానవర్యాణి॥ ౫॥ శ్లో॥ శ్రీజగ్గరాయేం ద్రసభాజనానాం। వితానరత్నప్రతిబింబితాని। చకాసతి శ్రీమధురావధాన। సముత్కచిత్తా ఇవఖేచరేంద్రాః॥ ౬॥ శ్లో॥ శ్రీజగ్గరాయాధిపతేస్సభాయాం। యయా సంవిధత్తా మవధానయుగ్మం। తావేవచేత్త త్ప్రతిభా విశేష।ముద్యోజయేతాం వివరీ

(ప్రకృతకవులగురువు) శార్దూలవిక్రీడితం.

శ్లో॥ యేన శ్రీధవళాచలే విరచితం సత్రం పవిత్రం చిరా
ద్యస్యానంతవిదేశచారణచణా స్సర్వేఽపి విద్యార్థినః
యత్కీర్తి ర్వియదాపగావరరుచిబింబూపమా రాజతే
చర్లబ్రహ్మసుధీశ్వరో విజయతే సోఽయం మదీయో గురుః. ౫

(శిశిరర్తుః) మందాక్రాంతావృత్తమ్.

మల్లీవల్లీ కుసుమసహితా మారుతా మందమందా
శ్శీతో సీతః పరిభవ మితీన్వాహ్యతే దంపతిభ్యాం
కించిత్కించి త్ప్రవహతి జలం తత్తదుచ్చైర్నదీనాం
మాఘే ప్రాప్తే గమయతి రథం చోత్తరాశామనూరుః. ౬

---

తుమర్హా॥ ౭॥ శ్లో॥ ఆచీకర ద్యస్త్వవధానయుగ్మం। యేచాస్యజామాతృ సుతాదివర్గాః। యాసంవ్యధత్తాం సచతేచతాచ । భూయాసురారోగ్య శతాయురాఢ్యాః॥ ౮॥ శ్రీ.

సత్యవ్రోలు సోమసుందరకవి విరచితములు.

చ॥ తిరుపతి వేంకటేశ్వరుల దివ్యకలామహిమానుభావ మీ । తిరుపతివేంకటేశ్వరుల ధీవిలసత్ప్రతి భావివర్తమై । పరిణతిచెందెఁ గానరసవత్కవితాష్ట శతావధాన వి। స్ఫురణము మీఱె వీరలకు సూరిజన ప్రభు? జగ్గరాడ్విభూ॥ ౧॥ సీ॥ బహుసువర్ణాధిక్య భాస్వరులయ్యును సీససంకలనచేఁ జెలువుగాంత్రు । సత్కవీశ్వరులయ్యు శార్దూల మత్తేభ విక్రీడితములచే వెలయుచుంద్రు । చెలఁగి ద్విరేఫత్వసిద్ధి నొందియుఁ వీరు చంపక స్వీకృతి సలుపుచుంద్రు । అనిశంబు వీరు సూర్యాఖ్యను గాంచియుఁ నుత్పలామోదంబు నొసఁగుచుంద్రు॥ గీ॥ సుదినకరులయ్యు రాజుచే శోభగాంత్రు । సరసతిరుపతి వేంకటేశ్వరసుకవులు । చిత్రమైయొప్పె వీరిచరిత్రమిలను । రావుకులదీప? శ్రీజగ్గరాయభూప॥ ౨॥ మ॥ వితతప్రజ్ఞ శతావధానతయు నేవేళన్ సహస్రావధా । నతయున్ గల్గిన వీరిచిత్తమునకే నాళీకనామంబులౌ । శతపత్రంబు సహస్రపత్ర మనుటల్ సందర్భమౌఁగాక స । మ్మతమా? యెల్లెడ మానసాబ్జమనుసామాన్యోక్తి చర్చింపఁగన్॥ ౩॥ సీ॥ శ్రీకరంబగు కవితాకన్య యీధన్యకవియుగ్మరూపంబు గాంచె నొక్కొ । భవ్యవిద్యారూప భారతి యీరీతి విబుధద్వయాకృతి వెలసెనొక్కొ । భావింప నాధారణావతి యీగతి నిరువురు పురుషులై పరఁగెనొక్కొ । రాజితంబగు ప్రతిభాజాలమీలీలఁ

శ్రీరంగనాయకుఁడు.

సీ॥ కోరినభక్తులకోరిక లీయంగఁ గట్టెనే దేవుండు కంకణంబు । సర్వరక్షః పరిష్కారమునకుఁ జేతఁ బట్టె నేదేవుండు బాణవితతి । దాక్షిణాత్యులయందు దయఁ జూపుకొఱకునై చొచ్చె నేదేవుండు చోళభూమి । పరమామనోహరాదరము చూపుటకునై సాచె నేదేవుండు చరణయుగము,

తే॥ గీ॥ వినతసుత్రాము భువనపవిత్రకాముఁ
గోటిరవిధాము సుజనాళికుముదసోము
రమ్యగుణధాము ననఘు నారంగధాము
మహితతరమైనభక్తి నెమ్మదిఁదలంతు,

శ్రీరాముఁడు.

తే॥ గీ॥ రవికులక్ష్మేంద్రకృతపుణ్యరాశి సర్వ
సురరిపువధూకుల గళస్థసూత్రహర్త
సకలపాపౌఘపరిహర్త జనకభర్త
సుతకు భర్త జగములకు శుభము లొసఁగు. ౮

---

బండితయుగళమై వఱలెనొక్కొ॥ గీ॥ గాక కేవలకవులకుఁ గలదె! యిట్టి! మానిత శతావధాన విధాన మహిమ । యనఁగఁ దిరుపతివర వేంకటాఖ్యకవుల । ప్రతిభ దర్పించె జగ్గరాట్ప్రభునిసభను॥ ౮॥ సీ॥ ఎవరేమివృత్తంబు లెన్నెన్ని కోరిన నాశుగా శ్లోకంబులపుడె చెప్ప । నెవరెట్టికల్పన లెన్నెన్ని యిచ్చినఁ జయ్యనపద్యముల్ చదివినైన నెవరేమివర్ణన లెలమితోఁ గోరిన నిమిషమాత్రమున వర్ణించిపలుక । నెవరేసమస్యల నింపుగా నొసఁగిన నంతలో నవియెల్ల నలరఁగూర్ప॥ గీ॥ వీరిలో నొక్కరొక్కరె విమలధీరు। లిర్వురునుగూడియున్నచో నెన్నఁదరమె । సరసతిరుపతి వేంకటేశ్వరుల మహిమ, । రావుకులదీప? శ్రీజగ్గరాయభూప॥ ౯॥ చ॥ తిరుపతి వేంకటేశ్వర సుధీద్వయి వేంకట జగ్గరాయ భూ । వరుని సభాంతరాళమున భవ్యతర ప్రతిభావిశేష వి । స్ఫురిత శతావధానమును బూని యొనర్చుతఱిఁ దదీయ భా । స్వరతర శక్తియుక్తులను బన్నగనాయకుఁ డెన్నఁగావలెన్॥ ౧౦॥ శా॥ ఆర్యుల్ మెచ్చ శతావధానకృతపద్యాళ్యాప్త సౌరభ్య సంధార్యంబై శతపత్రరమ్యమగుచున్ దాఁజెల్వునన్ మీఱె యా।

## అవధానము జరగినరోజు.

చ॥ పరువడి మన్మథాబ్దమునఁ బౌషమునందున దర్శయందు నం
దతికిని నొక్కపాదము ముదమ్మునఁ జెప్పియనంతరంబు నం
దతికిఁ గ్రమమ్ముగా మిగులుదానినిఁ జెప్పి శతావధానముల్
గరుపతివేంకటేశులు విధించిరి జగ్గనృపాలుసన్నిధిన్. ౯

## దశావతారములు.

సీ॥ మత్స్యమై యెవ్వాఁడు మడియించె సోమకుఁ గూర్మమై ధరియించెఁ
గుధర మెవఁడు?। పందియై యెవ్వాఁడు బరిమార్చెఁ గనకాక్షు సింగ
మై కశిపునిఁ జీరెనెవఁడు?। వడుగయి యెవ్వాఁడు బలిసంపద హరిం
చె? ద్విజుఁడయి నృపుల మర్దించెనెవఁడు । రాముఁడై యెవ్వాఁడు
రావణుఁ గడతేర్చె బలభద్రుఁడయి పూని హలమునెవఁడు?;
తే॥ గీ॥ బుద్ధుఁడయి బౌద్ధమత మెవ్వఁ డుద్ధరించెఁ
గల్కియై యెవ్వఁడు కలిశిక్షణ మొనర్చె
నట్టివిష్ణుని వితతదశావతారుఁ
జేరి రక్షింపు మనుచు జోహారొనర్తు. ౧౦

---

సూర్యాలోకముచేత రంజిలుటచే శుంభద్యమాదేవతా। ధుర్యంబైతగ జగ్గరాయ నృపతీ? తోరంపు నీకొల్విలన్॥ ౭॥ శ్రీ.

సీ॥ ఎవరేమికోరిన నెలమితో నవియెల్లవర్ణించి పద్యముల్ వరుసఁజెప్పి। యెవరేమి యడిగిన నింపుగా నవియెల్ల శాస్త్రసమ్మతముగా సరవిఁదెల్పి। యెవరెట్టిపద్యమ్ము లెన్నేనిఁజదివిన వానియర్థంబులు వల్కుచుండి। యెవరెట్లు చతురంగ మింపుగానాడిన

రాణీగారు.

సీ॥ క్రొత్తలుఁ జాములు కొసరికొసరి భక్షణము సేయునకులకన్నంబు గల్గె
ఉప్పిల్ల దినముల నురుకుచునుండెడి చౌటపఱ్ఱలఁ బంట చాలఁగల్గెఁ
దిరిపెమెత్తఁగ నూళ్లు దిరిగెడిద్విజులకు హెచ్చైనపల్లెకీ లెక్కఁగల్గె
నుప్పునూతులనీటఁ దప్పి తీర్చికొనెడివారి కెల్లను మంచినీరుగల్గె;
తే॥ గీ॥ గడియ కామడలామడల్ గడువఁ గల్గె
దీవులన్నియు జనులకుఁ దేట లయ్యె
లీల నేరాణి జగతిఁ బాలించుచుండ
నట్టివిక్టోరియారాణి నభినుతింతు. ౧౧

పొడుము.

సీ॥ వడిశమ్ము పట్టినప్పటివేళ నీటిని హరియింప నెద్ది దివ్యౌషధంబు। హ
రికథల్ వినువేళ నరుదెంచునిద్ర యన్ వ్యాధికై యెద్ది తుపాకిదెబ్బ।
మఱచిపోయినయట్టిమాట తెల్పుటకునై యెయ్యది దేవీనిభృతవరం
బు। రాజరాజులనైన రమణ యాచనసేయఁజేయఁగా నెద్ది జేజేలచెట్టు;
తే॥ గీ॥ గట్టిలంకాకు కమ్మగాఁ గాచి నూతి
సుధయు హైయంగవీనంబుఁ జొనిపి పొగపు
వెట్టి బొబ్బిలికాయలో వేసినట్టి
పొడుము బీల్చనివార లీపుడమిఁ గలరె? ౧౨

---

వదిచూచి తుదకుఁ దానాటగట్టె॥ గీ॥ ఆహహా వేంకటసుకవీంద్రుఁ డమితమేధ। వితతబోధయు రహిమీఱ వేగసల్పెఁ। దతగుణ నిదానమష్టావధాన మిపుడు! రావుసులదీప? శ్రీజగ్గరాయభూప॥ ౧॥ గీ॥ పూర్వజన్మార్జితంబగు పుణ్యరాశి। యిట్టి ప్రతిభావిశేష

రైలుబండి స్టేషనునుండి వెడలుట.

తే॥ గీ॥ చూచువారలు మదిలోనఁ జోద్యమంద
మంచితాబేళ్ల పంక్తి నా మహిమ నెగడి
సరస మైనట్టియవతారశాలనుండి
పరుగుపరుగున రైలు దా బయలు వెడలు. ౧౩

వేంకటేశ్వరుఁడు.

సీ॥ శ్రీరమాభామినీశ్రితదివ్యవక్షస్స్థలమ్ముతో మణికిరీటమ్ముతోడ
సమ్లానకుసుమమాల్యశ్రీవిరాజికంఠమ్ముతో నవకౌస్తుభమ్ముతోడ
పటుతరోత్తమ వజ్రబాభాసమానవర్మ్ముతో మేటిచక్రమ్ముతోడ
మేల్కడానిహారంగుమించుదుప్పటివల్లెతో వాటుసిరిమించుసీటుతోడ
తే॥ గీ॥ శేషభూమీధరమున నశేషసుకృతి
వందితోజ్జ్వలపాదారవిందుఁ డగుచు
నిండువేడుకఁ గాపురమ్ముండు వేంక
టేశ్వరుఁడు మాకు సౌఖ్యమ్ము లిచ్చుఁగాక. ౧౪

మల్లెపువ్వు.

క॥ అలరులకునెల్లఁ దొడవై, వెలఁదులకొప్పులకుఁ దావి వెదఁజల్లు పరీ
మళము గలిగి చెలువారెడి,యలమల్లిసుమముఁ బోలునలదులుగలవే.

ప్రకృతప్రభుకీర్తి.

క॥ శారదనారదపారద,నారదశారదలకాంతి నగఁ జాలెడి జ
గ్గారాయనికీర్తిసతికి, నీరేడు జగమ్ములందు నీడుం గలదే! ౧౬

శరత్కాలము,

మ॥ సరసీజమ్ములపాలిపంట కడువిస్తారంపుశాల్యోఘముల్
పరిణామమ్మును గాంచుపండుగ చలిన్ బ్రాకించుచేయూఁత సు
స్థిరకాశప్రసవప్రకాశలహరీ దేదీప్యమానంబునై
శరదుద్యత్సమయంబు భాసిలె విరాజచ్ఛ్రీతరుక్షోభియై॥ ౧౭

---

మై యొసఁగె వేంక । టేశ్వరకవీంద్రునకును మహీంద్రచంద్రు। రమ్యగుణసాంద్రు శ్రీ
జగ్గరాణ్మహేంద్రు॥ ౨॥ క॥ అలభారతి పుంభావము । నెలకొని యీలీలసభకు నేడరు
దెంచెన్ ।లలితాత్మ శక్తిఁజూపఁగ ।నిలనటుగాకున్నఁ గవులకీమతిగలదే॥ ౩॥ శ్రీ.శ్రీ.శ్రీ.

మన్మథసం॥ ఫాల్గునములో గద్వాలసంస్థానములో జరిగినశతావధానములో రచించిన 57 టికి రికార్డు దొరకనందున ఒకటిమాత్రము.

రాజుగారి కుమారుని హస్తము.

సీ॥ ఇప్పించు నిఁకమీఁద నీచిన్నిహస్తంబు కవులకెల్లను మంచిగ్రామములను। చేయించుమీఁద నీచిన్నిహస్తంబు బుధతతికెల్లను మహాదానములను। వహియించుమీఁద సంపదమీఱ నీహస్త మగ్రభాగమున రాజ్యాతిశయము। ఖండించుమీఁద నుత్కటరీతి నీహస్త మరిరాజఖీకరకరశిరముల,

---

(Stamp of Gudwal Samastanam.)

At the Sabha held at Gudwal in my presence on th 21st February 1896, two pandits named Brahmasree Challapilla Venkateswara Sastri Garu and Brahmasree Divakarla Tirupati Sastry Garu, showed their skill in performing Satavadhanam. 57 persons were seated in a row. They began one after another to give the poets subjects on which to compose verses. The subjects named by each member was chosen by him then and there. Some of the members asked them to compose Sanscrit verses and others Telugu. The pandits performed their task in the following manner.

Beginning with the first member they gave him first cherna of the verse on the subject given by him; then proceeding to the next they gave him the first charna of the verse composed on his subject and in the same manner they gave the first charanas of the verses to all the other members in the order in which they had been given; after this they gave the members one often another the 2nd charanas of the verses; when this was finished they gave the members in the same order the second halves of the verses. The verses both

తే॥ గీ॥ శిష్టులకు నభయుదమయి చెలఁగునెద్ది
కంకణాలంకృతం బయి కాంతిచెందు
నెద్ది శ్రీరామభూపాలుముద్దుతనయు
కరము నద్దాని వర్ణింపఁ గలమె మేము 3

శ్రీ. శ్రీ. శ్రీ.

దుర్ముఖ సం॥ జ్యేష్ఠములో నర్సాపురములో జరగినశతావధాన
ములోఁ జెప్పిన 60 పద్యములలోఁ గొన్నిపద్యములు.

శంకరాచార్యులు.

సీ॥ అడఁగించె నెవ్వాఁడు కడలేనిమోహాంధకారమ్ము దివ్యజ్ఞానకలన।
స్థాపించెనెవ్వాఁడు సన్మతమ్ములనుబౌద్ధాదిదుర్మతముల హతముచేసి।
రచియించెనెవ్వాఁడు బ్రహ్మాదులకశక్య మైనశ్రీసూత్రభాష్యాదికంబు।
నిర్జించె నెవ్వాఁడు నిర్జరజ్యేష్ఠావతారుఁ డై నట్టివిద్వాంసు నొకని,
తే॥ గీ॥ నట్టియస్మన్మతోద్ధారణార్యబిరుదు
నపరసాంబశివావతారాఢ్యు బ్రహ్మ
బోధపారీణు నానందపూర్ణు ననఘు
శంకరాచార్యవర్యుని సంస్మరింతు॥ ౧॥

పరమేశ్వరుఁడు.

ఉ॥ ఏమహనీయుప్రాభవము నెట్టిమహాత్ములునైనఁ జెప్పలే
రేమహనీయు తేజమున కెంతటివారును నిల్వనోప రిం
కేమహనీయువర్ణనము నెంతటివారును జేయఁజాల రే
నామహనీయు నెంతుఁ బరమాత్ముని విఘ్నవినాశశీలు నిఁ ౨

---

Sanscrit and Telugu were of different metres. I was much pleased with the skill in versification and the wonderful power of memory displayed by the two Pandits.

(Stamp of Rajah in Parshi.)

GUDWAL.
9th March, 1896.

*Rajah of Gudwal Samastan.*

హూణులీదేశమునకు వచ్చినరీతి.

సీ॥ భిక్షుపాదాంబుజప్రక్షేపణన్యాయమున మొద లీదేశమునకు వచ్చి।
క్రమముగాఁ గొంతదేశము వర్తకమునకై మైత్రికల్పించి నాక్రమణ
మొనర్చి। యటుమీఁద మఱికొంత యార్జించి యద్దాన స్వల్పమ్ముగా
సేన సంగ్రహించి। పిమ్మటఁ గొందఱఁ బ్రభ్వీశుల నడంచి యచ్చట
చ్చటఁ గోటలాక్రమించి.
తే॥ గీ॥ క్రమముగా నెల్లభూమి వశముగఁ జేసి
సర్వరాజన్యులును బన్నెసంగ నిప్పు
డేలుచున్నారు మనదేశమెల్లయెడల
హూణు లెంతటికార్యపరిపేశులో కద. ౩

వార్తాపత్రికలవలని యుపయోగము. శిఖరిణి.

స్వదేశేవా నోచే దపరవిషయే వా ప్రతిదినం।
భవే ద్యద్యచ్చిత్రం కిమపి రమణీయం పరిగ్రహం।
తదేత త్సర్వేషా మపి సులభ మాసీత్కిల యతో।
విరాజంతే వార్తాహరణచణపత్రాణి బహుశః. ౪

---

చ॥ కరువలి పట్టియు న్నిషధకాంతుఁడు స్వర్గమునంటునట్టి ప్రాకరచనమించి రంచు మఱిఁ గబ్బిలుకూడఁ జిగిర్చె నంచు నం। దఱను బెకాని చూడముకదా? మును పెప్పుడో చక్రపాణి సుందరియయి తీపిబువ్వనిడెఁదా నమరాళికటంచు వారికే। సరసిజవైరియుఁ సుధనోసంగెనటంచనుగాని గ్రంథముల్। తరిచి నిజంబో కాదో యిఁక దాని గనుంగొనువారు లేరుగా। పురినరసాపురంబునను మొన్నను మీరురచించినట్టి సుందరకవితాచమత్కృతి యొర్చినవిం దెటు సెప్పవాఁడ నెల్లరకును మోదమిచ్చె సకలంబగు శ్రోతలమోహపుచ్చె న। చ్చెరువునునించె మీకవితఁ జెప్పఁదరంబె సుధోపమానమో। తిరుపతివేంకటేశ్వర సుధీమణులార! కవీంద్రులార! మీయిరువురిపద్యముల్ పుడమి నెల్లెడ నిల్చెడు శాశ్వతంబుగన్॥ ౧॥ తే॥గీ॥ ఉభయకవిమిత్రు కవితయందొకటిగాన। మర్థహీనంపుఁ బదమని యంద్రుగాదె। ఆశుకావ్యంబునందైన నట్లెచెప్పి। మించిరిపుడీయుభయకవిమిత్రులార॥ ౨॥ శ్రీ. శ్రీ. శ్రీ.

28 th July 1896. (Sd) K. NARASIMHAM,
NARSAPUR.

కణ్వునకు శకుంతల దొరకుట, మందాక్రాంతా వృత్తమ్.

విశ్వామిత్రాభిధముని వరా న్మేనకాయా మరణ్యే
జాతాం త్యక్త్వా మపిచ జనకేనాఽపి మాత్రా తయాచ
దృష్ట్వా కణ్వ స్స్వతనయతయా మానసే తాం విభావ్య
ప్రోద్యత్ప్రీత్యా స్వగృహ మనయ త్తత్ర సా వృద్ధిమాప. ౫

గాలివాన.

మ॥ పడియెన్ వృక్షములెల్ల లోకములు కంపం బందె నౌకల్ జలం
బులలో మున్గెను నావికుల్ చడిసి రేవుం బాసి తాటాకుఁ గొం
పలు చెల్లాచెదరై నశించె నహహా! ప్రారబ్ధకర్మమ్ములన్
గలిగెన్ బో యొక గాలివాన భువనోత్కంపమ్ము సంధిల్లఁగన్. ౬

పరస్త్రీగమనము వలని నష్టము, మాలినీవృత్తమ్.

పరసరసిజనేత్రీ సంగమార్థం యియాసో
ర్భవతి చరణయో స్తాడనం తత్ర తత్ర
అపితు చికురహానిః పాణిహాని స్తథైవ
ప్రభవతి ఋతె మేత న్మానహానిః కదాపి. ౭

యౌవనావస్థ.

చ॥ సుకృతపు బుద్ధిమాలఁబడు సుందరియొగురునంచుఁ దోఁచు దు
ష్కృతులె యోగమమ్ములగు చాపలులే నయబోధకమ్ము లౌ
నకటకటా! యొకా నొకనికగ్గలమై తగుజవ్వనంబునం,
దొకనికి బుద్ధిమార్పడక యుండుఁ బురాకృతపుణ్యసంపదన్. ౮

జరావస్థ.

ఉ॥ చూచినయంతమాత్రమున సుందరులెల్ల హసింతురి పిల్లలున్
గోచిఁబట్టి లాగుదురు కొందఱు "తాత" యటంచుఁ జేరి దో
బూచులఁ నాడఁ బూనుదురు పో జర మూఁడినమీఁద నక్కటా!
యోచన గానుపింపదు మతిఖ్యాదియున్ సుఖ మీయ దేరికిన్. ౯

అకాలవర్షమునందు రాత్రి వీధిపంచనుపడున్న మార్గస్థుఁడు.

సీ॥ తనయింట నున్న వెచ్చనిశయ్య పలుమాఱు మానసమ్మునను సంస్మర
ణచేసి। తనయింట నున్నగుత్తపుగుబ్బలాఁడి మేల్గిలిగింతలను మాటి
కిని స్మరించి। తనయింట నున్న చక్కనివచ్చడమ్ములఁ బలుమాఱుమ
నమునఁ బలవరించి। తనయింట నున్న మెత్తనికోట్లతండమ్ము లేల తే
లే దని యెంచి యెంచి,

తే॥ గీ॥ కడుపులోఁ గాళ్లు నిఱికించి గడగడగడ
వణఁకుచును నిద్ర పోసాగెఁ బాంథుఁ డొకఁడు
వానతుంపురు లోకకొన్ని మేనఁ బడఁగ
గాలి దగిలెడియొకపంచపాళిలోన. ౧౦

## జగన్మోహిన్యవతారము.

సీ॥ అమృతంబుపేరు దైవ మెఱుంగుఁగాని యీయనుపమాకృతిచూత
మనెడివారు। చూచుటకేమి యీసుందరీరత్నమ్ము నటు చననీకుఁడీ
యనెడివారు। అక్లైల పోవు నాయందుఁ దాత్పర్య మీయంగన సూ
చించె ననెడివారు। నీయందు సూచించెనే? కాదుకాదు నాయందు
న సూచించె ననెడివారు,

తే॥ గీ॥ నైరిరకర్కసులెల్ల మోహాబ్ధిమగ్ను
లగుచు శ్రీమజ్జగన్మోహనావతారుఁ
జూచి యంతియ కాని శ్రీశుంఠు మోస
గాఁడటంచును మది నెఱుంగ రకటకట! ౧౧

(ప్రబోధ చంద్రోదయనాటకములోని "లభ్యం లబ్ధ" మను
శ్లోకము నకు తెలుఁగు.

చ॥ ఇది లభియించె నింక లభియించు లభించిన దానివర్ధిచే
నదనము సేతు నంచు మదియందు సదా ధనముం జపించు నీ
కిది తెలియంగ లే దకట! హెచ్చినయాశ పిశాచిరీతి నీ
కుదురునశింపఁ జేయుఁజుమి కూఁకటిదుంపలతోడ మూర్ఖుఁడా. ౧౨

తి॥ శా॥ చెప్పినది.

ఉ॥ చేకుఱెఁ జేకుఱుం గలదు చేకుఱినట్టిధనంబు పెంచినన్
జేకుఱు నింతకన్నను విశేషముగా ధనమంచు లోభమున్
జేకొని యున్నయిన్ను నతిశీఘ్రముగా నొకపెట్ట మ్రింగఁగా
నాఁకొని యున్నదయ్య మని యాశ నెఱుంగ వదేమి? మూర్ఖుఁడా. ౧౩

శ్రీ. శ్రీ. శ్రీ. వెం॥ శా॥ చెప్పినది.

దుర్ముఖి సం॥ ఆషాఢమాసములో మొగల్తుర్తికోఁటలో జరగిన శతావధానములోఁ జెప్పిన ౫౦ పద్యములలోఁ గొన్ని

పరికృతప్రభువు.

క॥ శీలమ్మున వంశమ్మున, నాలాపమ్మునను మేల్నయమ్మునను మఱే
రీ? లోకమ్మున నృపతులు, శ్రీలక్ష్మీనారసింహనృపవరుఁ బోలన్. ౧

(ఆంజనేయులు.)

సీ॥ దాఁటె నెవ్వాఁడు ప్రోద్దామవేగాటోపమున గోష్పదమ్ముగా మున్ను
వార్ధి। మీఱె నెవ్వాఁడు గంభీరరాక్షసరాజకులమెల్లఁ దనకొనగో
టిచేత। దూలె నెవ్వాఁడు బంధురతరాగ్నిజ్వాల గలతోఁకతో లంకఁ
గల గృహములు। నాటె నెవ్వాఁడు విన్నాణంపుజయపుఁగంబంబు
లంకాపట్టణంబులోన,
తే॥ గీ॥ సతఁడు గుణవంతుఁ డతిశాంతుఁ డరికృతాంతుఁ
డమలసుస్వాంతుఁ డనుపమానంతకాంతి
మంతుఁ డతిమంతుభక్తదురంతహరణ
నంతుఁ డలరారు శ్రీహనుమంతుఁ డెలమి. ౨

"శ్లోకద్వంద్వమియుందదాతి" యనుశ్లోకమునకు తెలుఁగు.

చ॥ నళిని ధరించె పంచమును నాటినమొగ్గలు రెండు, చూడు చూ
తలత ధరించెఁ బుంస్పికవిదారిత మాంసవల్లవంబు నెచ్చెలి? గను
గొంటివే? యని వచించుచెలిం గని దీర్ఘికాతటిన్
గలికి కుచాధరోష్ఠములు గప్పికొనెన్ బయటన్ గరమ్మునన్. ౩

వీరేశలింగముగారు చేయు విధవావివాహములను గుఱించి.

సీ॥ "మాడబ్బు చెడద్రొబ్బె మాప్పబుద్ధు" లటంచు మంగలివాండ్లు తన్నుం
గుణింప । పెండ్లములకు వండిపెట్టఁగా సుఖయించు వారలెల్లరు త
న్ను దూఱుచుండ । విద్యార్థులును మెట్టవేదాంతులును గూడి తన్ను
నేవేళ నిందను నొనర్ప । "ముసు చచ్చినట్టిమగనితద్దినం బెట్టు?,
లని బుధవరులు వాదోనరఁ జేయ,

తే॥ గీ॥ నన్నిఁటికి నోర్చి విధవలా నంగనలకు
"భ్రూణహత్యలు జరగక పోవుఁగాక,,
యంచుఁ బెండిండ్లు సేయ యత్నించుచుండెఁ
గందుకూరివీరేశలింగప్రధాని. ౪

ప్రకృతప్రభువు- మందాక్రాంతావృత్తమ్.

స్మేరం వక్త్రం హృదయ మమలం॰ శీతలా చ ప్రవృత్తి
రూపం తాపాపహ మమృతవాగ్వారణీ ధోరణీచ
తుష్టి స్తుష్టా బహు వితరణం పుష్టి రత్యంతపుష్టా
జాగర్తి శ్రీకలితనిలయే నారసింహాక్షితీంద్రే॰

రాజోత్తముఁడు.

శా॥ సారాసారవివేకయుక్తుఁడు యశస్సంపాదనాత్యంతశో
భారోచిష్ణుఁడు, రూపవంతుఁడు కళాభ్రాజిష్ణుఁ డత్యున్నతా
గారారామవిశేషభాసురుఁడు శృంగారప్రధానుండు సు
శ్రీరమ్యుండు కరమ్ముఁ జెన్నలరు లక్ష్మీకాంతరా జెల్లెడన్. ౬

మన్మథుఁడు.

క॥ కలుకులకన్గొనలనున, మ్ములఁగొని విటరాజహృదయముల్ వగలఁగ గా
సిలఁజేయుచుమారుఁడు తొయ్యలులకు దాసానుదాసుఁడై చరియించున్.

రామాయణము.

తే॥ గీ॥ శివునివిల్ ద్రుంచి జనకునిచెల్మి గాంచి
సీతఁ బెండ్లాడి వనికి వేంచేసి పిదప
రావణునిఁ దున్మి శ్రీరఘురాముఁ డతివ
డఁ బట్టాభిషిక్తుఁడై నాఁడు నాఁడు. ౭

## నలచరిత్ర.

చ॥ నలుఁడలయించ కారణమునన్ దమయంతినిఁ బెండ్లియాడి పె
న్గలుముల నందె జూదమునఁ గాఁగలకార్యము లొంది మీఁదఁ గా
నలఁ బలుకష్టముల్ వడి యనంతర మాఋతుపర్ణుఁ జేరి వే
డ్కలు చెలువార నావయి సుఖమ్మునయుండెను గానుఁబత్నియున్, గా

## సోమరితనము.

ఆ॥ వె॥ చదువు మట్టుపడును సంపృతి చెడిపోవు
సంపదలు తొలంగు సౌఖ్యముడుగు
గౌరవంబు వ్రాపుఁ గావున సోమరి
తనముకన్న హీనదశయుఁగలదె. ౧౦

## వైష్ణవులు స్మార్తులు.

సీ॥ శివునియాఖ్యానమ్ము చెవి సోకినంతన నిప్పుత్రొక్కిన కోఁతినియతిఁ
గాంత్రు । శివు నాలయంబు కన్గవఁదాకినంతన గాలిసోకినరీతిగాఁ జ
రింతురి । శివదేవుఁ దూరేగునవసరమ్మునఁ దల్పు మూసిపెట్టుక యి
క్కమూల నుంద్రు । వెలిబూది నొసఁటను బెట్టువారల జూచి హ
కనకనగుచుఁ జప్పట్లుచరతు,

తే॥ గీ॥ రహహ యేమందు? వైష్ణవులైనవారి
చర్యలను, శివకేశవస్వాములందు
స్మార్తులగువారు సమభక్తి సలుపుచుందు
రదియ న్యాయ్యం బటంచు మాకభిమతంబు ౧౧

దుర్ముఖి సం॥ ఆశ్వయుజ కార్తికములలో రెండవసారి కాకినాడ
లో జరగిన యనేకావధానములలోఁ గొన్నిపద్యములు

(సమస్య) మాకులదాస! యెంతయభిమానము లేదుర చంద్రశేఖరా.

ఉ॥ నాకు విభూతిరాయఁ డోకనాయకుఁడా యని నీమభార్య ర
త్నాకరుచెట్ట వట్టు టది యారసి యుండియు సిగ్గు లేక ర
త్నాకరుఁ జంకఁ బెట్టికొని యక్కలటన్ దలఁ దాల్చితౌర! భా
మాకులదాస! యెంత యభిమానము లేదుర చంద్రిశేఖరా. ౧

‹‹యః కౌమారహరః›› అనుశ్లోకమునకు తెలుఁగు.

సీ॥ చిన్నారిపొన్నారిచిఱుతప్రాయము చూఱఁగొన్న వాఁడె ప్రియుఁడు కోమలాంగి! తఱపివెన్నెలలతో నెఱపు గల్గిననాఁటి చైత్రరాత్రులె కదా? సరసిజాక్షి! మాలతీపరిమళ వ్యాలోలములు నాఁటినీపవాయువులెకా? నీరజాస్య! తలఁపులొక్కటిగాఁగఁ గలసి నుల్కిననాఁటి దాననే కద? యేనుఁ దలిరుఁబోఁడి,

తే॥ గీ॥ నాఁటిసురతప్రసంగమే బోఁటిమిన్న
యైన నామన మది యేమొ కాని మేటి
నాఁటి రేవానదీతీర వాటి నెప్పు
వేతసీతరుమూలమ్ము వెదకఁబోవు. ౨

ఈ ముందుపద్యములో రెండుచరణములన్నరవఱకును సమస్యగానీఁబడ్డది.

సీ॥ (నిలువుటద్దము మోముట నిలిపి చూపితిఁగాని పలు కెంపు లేమని పలికినాన పసమిూఱునప్పటి పైనిఁగప్పితిఁ గాని పసపురం గేమని పలికినాన విరులసురటిదెచ్చివిసరుచుంటినిఁగానిఁ) చెమటదేమనిపృచ్ఛచేసినాన పవళింప విరిపాన్పుసవరించితినిఁ గాని యామూసమేమని యడిగినాన,

తే॥ గీ॥ మొగము వెలవెలఁ బోయినమూల మేమి?
మెఱుపు గనులందుఁ గల్గిన హేతు వేమి?
నాథ! నాయందు లోపమున్నను క్షమింపఁ
బాడి యగుఁగాక తప్పులు పట్టఁ దగునె? ౩

(సమస్య) రండలదర్శింపఁగోరు రాజులమనముల్.

పూర్తి.

క॥ పండితవాక్యశ్రవణము, దండుగఁగానెంచి దానఁదగులు కొనప్రస్రా
కుండలుగడిగెడి దాస్యపు, రండల దర్శింపఁగోరు రాజులమనముల్.

(సమస్య) ఒడ్డాణమలంకరించెనువిదకుచంబుల్.

పూర్తి.

క॥ అడ్డమయినట్టి విటులకు, బిడ్డలఁగని బిసుసుదక్కి బింకము చెడి యా
బిడ్డలుపాలకునీడ్వఁగ, నొడ్డాణమలంకరించె నువిదకుచంబుల్.

వాడకట్టు బుల్లిరాజు జాతకమును గూర్చి.

మ॥ శనిమూటన్ శశిరెంటభార్గవబుధుల్ షష్ఠంబునన్ సప్తమం
బున రాహ్వష్టకరుల్ పదింటగురుఁడున్ భూపుత్రుఁడున్ ద్వాదశ
మ్మున నొప్పారఁగ వృశ్చికంబునను దాఁ బుట్టెన్ దగన్ వాడక
ట్టునువంశమ్మున బుల్లిరాజు తనయుండై కామమాంబాఖ్యకున్.

శ్రీ శ్రీ. శ్రీ.

దుర్ముఖినం॥ మార్గశీర్షములో పిఠాపురములో వాడ్రేవువారి తో
గిటిలో జరగినయవధానములోఁ జెప్పిన70 పద్యములలోఁ గొన్ని పద్యములు

పార్థసారథి, పృథ్వీవృత్తమ్.

కశాంకరతలే వహన్నపిచ చోదయన్ సత్వరం
తురంగమచయం జయం సహకిరీటినా ప్రిస్తువన్
రణే ఽతనుత సారథిత్వకృతి మాదరాద్యః పుమాన్
స మా మవతు దేవకీరచితపూర్వపుణ్యోదయః. ౧

చర్ల బ్రహ్మయశాస్త్రులుగారు.

సీ॥ బాల్యమ్ములోనన పండితుల్ మెచ్చంగనఖిలవిద్యలు కాశి నభ్యసించెఁ
దరువాత దేశాన కరుదెంచి ధవళేశ్వరమ్మున సన్నసత్రమ్ము వెట్టె
నిదిగాక విద్యార్థు లెందఱినో పండితులఁ జేసి దాన సంస్తుతులు
గనియె। నదియట్టులుండ ద్రవ్యము లేనితనశిష్యులెందఱికేనిఁ బెండ్లిం
డ్లుచేసె.

తే॥ గీ॥ పొట్ట పోషించికొనియెడిబుధులు పెక్కు
కలరు గాని జగమ్మునఁ గలరె? యిట్టి
పండితు; లటంచు నుతియింపఁ బ్రబలె నౌర!
చర్లవంశ్యుండు బ్రహ్మయశాస్త్రిఘనుఁడు. ౨

రామపట్టాభిషేకము ప్రహర్షిణీవృత్తమ్.

సోదర్యైర్మునిభిరపిప్రహృష్టచిత్తైస్సుగ్రీవప్రభృతిభి రుత్తమైః కపీశైః
యుక్తశ్శ్రీరఘుకులనాయకస్సభాయో। రాజ్యశ్రీవిలసితపీఠమారురోహ

### తిరుపతివేంకటేశ్వరుఁడు.

సీ॥ కాచినాఁడవుకదా కరిరాజుప్రాణమ్ము కఠిననక్రమును జక్రమునఁద్రుంచి
ప్రోచినాఁడవుకదా పూర్వదైతేయడింభకుని వేవేగఁ గంబమునఁ బొడమి
దాచినాఁడవుకదా ద్రౌపదీమానమ్ము సభలోనఁ బెక్కువస్త్రమ్ము లొసఁగి
చూచినాఁడవుకదా సోదరున్ విడనాడి శరణుచొచ్చినవిభీషణుని బ్రీతి
తే॥ గీ॥ ననుచు నిను, జేరినార మత్యాశచేత
మమ్ము రక్షించు టెంతయుమ్మక్క నీకు
సరసతిరుపతివేంకటేశ్వరకవీంద్ర
శరణ తిరుపతివేంకటేశ్వర! నమోస్తు ౪

### కుంతీమాధవుఁడు.

మ॥ స్థిరభక్తిన్నుతియింతు నెమ్మదినిఁ గుంతీమాధవున్ శ్రీధవున్
చరణద్వంద్వమునన్ శిరంబునిచి వేసారుల్ నతుల్ సల్పుచున్
గరుణాసాగర కావవే! ననుజగత్కల్యాణ రక్షింపవే
పరమోదార యనుగ్రహింపు మనుచున్ బల్మారు వాక్రుచ్చుచున్. ౫

అమర, భ్రమర, సమర, కొమర, అనుపదములు వచ్చునట్లుచెప్పుట

### మధుకైటభయుద్ధము

చ॥ కొమ కలరంగ నెంతయును గోర్కె దలిర్ప మనోజసంగర
భ్రమ రహింపఁగా రక్కసులు పద్మదళాక్షునితోడఁ జేయు నా
సమరము మాని దేవిని వెసన్ గొన నెంచి పరాంబమోముపై
నమర నిగుడ్చ సాగిరి కటాక్షములన్ జెలరేగి మాటికిన్. ౬

### యౌవనప్రాదుర్భావము శార్దూలవిక్రీడితమ్

వక్షోజా లికుచోపమా ప్రతిపదం వృద్ధ్యున్ముఖా దృష్టయ
స్సారంసార మధీయతే ప్రతికలం చారుత్వవక్రత్వయోః
మధ్యం కార్శ్య ముపైతి గచ్ఛతి గతి ర్మాంద్యం విలాసోదయా
న్నాపిందంతి వచాంసి నీరజదృశ స్తారుణ్యబాల్యాంతరే. ౭

విప్రలంభము మందాక్రాంతావృత్తమ్.

తౌ వక్షోజౌ తదపి వదనం తాదృశౌ దృష్టిపాతా
స్తద్వై యానం, సచ కచభర స్తాదృశ శ్శ్రోణిభారః
ఇత్యంగానా మనుకల మపి స్ఫూర్తి మాలోకమానః
కాలం నిన్యే ప్రియసహచరీవిప్రయోగేణ కశ్చిత్ ౮

రంభారావణసంవాదము.

చ॥ పలికితి వీవు కోడలను బట్టకు నన్నని, వారకాంతకున్
గలుగునె? యిట్టిభేదములు గన్గొను తండ్రియుఁ బుత్రుఁడున్ క్రమ
మ్ములరఁగఁ గూడి యొక్కనదియందునఁ గ్రుంకుట లేదె? యేల యీ
చల, మధరామృతం బిపుడొసంగి నన్ దయఁ జూడు కోమలీ. ౯

కుమారలింగేశ్వరుఁడు ప్రహర్షిణీవృత్తమ్.

భక్తానా మభిమతదాయినం మహాంతం
ధ్యాయామో మనసి సదా కుమారలింగం
నీరేజాసన ముఖదేవతా వతంసా
యన్నామ ప్రతికల మాదరా జ్జపంతి. ౧౦

పరకీయావిషయికయోజన.

మ॥ మితికాలం బరుదెంచునే? చెలియు నా మేలెంచి కీలెంచునే
ధృతి పూనన్ సమకట్టునే? యితరసందేహంబు పోకార్చునే
పతి గ్రామాంతర మేగునే? యితరనిర్బంధమ్ము లేకుండునే
కుతుకమ్ముల్ నెఱవేఱునే? ప్రియసఖా! కోర్కుల్ తుదల్ ముట్టునే. ౧౧

ప్రసంగవశమునఁ జెప్పినది.

చ॥ ఇతరకవుల్ ప్రయాసపడి యెంచి రచించిననూటికెన్ని పె
ద్దతనము గాంచి చిత్తమునుదన్నును మే మవధానసంగత
స్థితిగని యాశుగా రచనచేసినపద్యములందుఁ జూచినన్
శతమునకన్ని పద్యములు చక్కఁగనుండు నసంశయమ్ముగన్॥ ౧౨

హేమలంబి సం॥ చైత్రమాసములో గుంటూరులో జరగిన యవధానములోని 30 పద్యములలోఁ గొన్నిపద్యములు.

ఆంజనేయునిచర్య, వీరరసము.

శా॥ అక్షుం జంపి తదీయపక్షమునఁ బ్రోద్యత్ప్రౌఢవిస్తారసం
రూక్షాక్షిపరిఘ నొప్పి యెంతయును బోరుం గోరి పైవచ్చునా
రక్షస్సైన్యము నెల్ల మాపి తను వీరవ్రాతముల్ మెచ్చ బ౯
దక్షుండై దశకంధరాత్మజుని బ్రోల న్నిల్చెఁ గీశేశుఁడున్. ౧

శరత్కాలచంద్రికలో నౌకావిహారము- వసంతతిలకావృత్తం

నౌకాం గతస్య మనుజస్య శరత్క్షపాయాం
గాఢాంధకారయుజి వేగవతీప్రవాహే
బింబీభవద్విమల సద్గణపంక్తి రాసీ
ద్దృష్టేషు వజ్రశకలస్య సమానకాంతిః. ౨

గ ద్య.

ఇది శ్రీ కింకపిందరి ఘటాసంచానన విద్వత్కవి బాలకలానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వర కృతం
బగు శతావధానసారమ్మునఁ బూర్వార్థము.

| పేజి | | పంక్తి | | తప్పు | | ఒప్పు |
|---|---|---|---|---|---|---|
| 1 | — | 5 | — | లబ్ర | — | లఁబ్ర |
| 2 | — | 11 | — | రిపెం | — | రిపం |
| 3 | — | 22 | — | డుగు | — | డుఁగు |
| 12 | — | 20 | — | మీర | — | మీరి |
| 13 | — | 9 | — | కటా | — | కట |
| 24 | — | 15 | — | తీరు | — | తీఱు |
| 33 | — | 11 | — | కిర్తి | — | కీర్తి |
| 36 | — | 25 | — | రాము | — | రాము |
| 40 | — | 8వ పంక్తికి 9వ పంక్తికినడుమ 'రామాయణము' అని చేర్పవలెను. | | | | |
| 52 | — | 4 | — | పుండు | — | వుండు |
| 54 | — | 4 | — | రిపె | — | రిప |
| 54 | — | 3 | — | ఊరు | — | ఊఱు |
| 55 | — | 10 | — | తోవాటి | — | వాటితో |
| 61 | — | 23 | — | వల్ల | — | వపల్ల |
| 67 | — | 19 | — | నిర్భం | — | నిర్బం |

శ్రీమత్పరదేవతాయైనమః.

# శతావధానసారము.

## తిరుపతి వేంకటీయము.

(ఉత్తరార్థము.)

విలంబిసం॥ ఆశ్వయుజమాసములో కిర్లంపూడిజమీందారు శ్రీ యినుగంటి చిన్నారావుగారుచేయించిన యష్టావధానములోఁ గొన్ని పద్యములు.

రత్యంతమునందు స్త్రీలమార్పు.

ఆ॥ వె॥ కనులు వింతలైనకళలను వర్షించు,
మేన మిగులఁ గ్రొత్తమేల్మిదోఁచు
నూర్పు లినుమడించు నున్నత గన్పట్టు
నంగనలకు నిధువనాంతమందుఁ 2

సమస్య॥ గణచతుర్థి నాఁడు ఫణిచతుర్థి.

ఆ॥ వె॥ "ఎన్నిదినములాయె నిట నన్నుఁ డించి నీ
వరిగి" యనినఁ బత్నికనియె భర్త
నేఁటి కెన్నఁగఁ బదినెల లాయెఁ గా? నేఁడు
గణచతుర్థి, నాఁడు ఫణిచతుర్థి. 3

ప్రకృతప్రభువు

సీ॥ ఏవేళఁ జూచినఁ బ్రావీణ్యమల రారుకవులతోఁ గాలమ్ము గడపువాఁడు। ఎపుడు చూచినను నింపెసలారుమందస్మితంబు వక్త్రంబునఁ దనరువాఁడు। దారిద్ర్యబాధ నెంతయును జిక్కెడివారిపైఁ గరుణాదృష్టి వఱపువాఁడు। ఎన్నిసార్లడిగిన నిచ్చుటయేకాని లేదుపొమ్మనుమాట లేనివాఁడు;

తే॥ గీ॥ మేలుమేలనఁ బ్రజలను నేలువాఁడు
చిన్నభూపాలరాయుండు శ్రీవిశాలుఁ
డనుచు జనులెల్ల నుతియింతు రనుదినంబు
నమ్మహారాజు రక్షింపు మఖిలజనని. ౭

ఉపరతి.

మ॥ చెమటల్ చిమ్మఁగ నూరుపుల్ నిగుడఁగన్ జిన్నారిపొన్నారిమేన్
కమరన్ జక్కనిగుబ్బదోయిపయి మేల్కాంతుల్ పిసాళింప నా
రమణీరత్నము దాఁ బెనంగి సుఖపారవ్యంగమ్ము గన్పట్ట సి
గ్గుమెయి న్నాథునియక్కుఁ జేరె మదిఁగోర్కుల్ లొల్కముల్ గ్రమ్మఁగన్

మంచిగందపు చెట్టు.

ఉ॥ మలయనగమ్మునందుఁ దగుమన్కిని జన్మము నంది చుట్టునుం
జెలఁగెడి చెట్లకున్ మిగులఁ జేవ ఘటించుచు నొప్పు నీకు నే
వహువున సంభవించె ఫణివర్గముతోడను జెల్మి మేటి దా
తల కతిలుబ్ధసంగతివిధమ్మునఁ జందనవృక్షరాజమా. ౯.

సభజరగిన తారీఖు.

సీ॥ లలితమై యొప్పువిలంబివత్సరమున నాశ్వయుజమ్మున నలచతుర్ద
శీశుక్రవారాన శ్రీకరంబగునట్టి యింద్రమహాలునం దిందుర్చిఁ బోలు
నినుగంటివంశపావనుఁడు శ్రీచిన్నావనీశుండు మిత్రు గణేశరావుఁ
గలసి వెన్నెలలోనఁ గడుమోదమునఁ గూరుచుండి యాదరరీతి నొం
డుకొనఁగ,
తే॥ గీ॥ సరసతిరుపతివెంకటేశ్వరులచేత
మిగుల శృంగారరసమున మేల్మిగాంచి
యనుపమానమ్ము లనఁదగునట్టిమంచి
పద్యములు చెప్పఁజేసె సంపత్కరముగ. ౭

వికారిసం॥ చైత్రమాసములో పెద్దాపురముతాలూకా వీరవర
గ్రామములోనియష్టావధానములోని కొన్నిపద్యములు.

(రాయబారము) శార్దూలవిక్రీడితమ్

త్వ య్యేవం విముఖే నితాంతమనసా వేశేన సా సాంప్రతం
త్వా మే వాలపతి త్వదీయసుగుణాన్ గాతేహి వీణాదినా
దూతీః ప్రేషయతే పునఃపునరహో అస్వాదృశ స్త్వం తతో
ధీరోదాత్తగుణోత్తరో భవ నతే కోపోఽస్తుతస్యాం వృథా. ౮

(చంద్రాస్తమయము) మాలినీవృత్తం.

కువలయసముదాయే కాంతిభాగ్యేన శూన్యే
విరహిజనసమూహే శాంతకామాగ్నితాపే
ధనయువతికదంబే ముక్తనైపథ్యవేషే
చరమదిశిపయోధౌ చంద్రబింబం పపాత. ౯

(సమస్య) సరసుని వైపు పీపు నలచాన మొగం బటుగోడ వైపు,

చ॥ సరసుని వైపుపీపు నలచాన మొగంబటుగోడ వైపు నా
సరసుఁడు కేలుచాపు నలచానయుఁజన్నులఁజేయిమోపు నా
సరసుఁడు కొక్కుఁజూపు నలచానదొడందొడలోనఁద్రోపు నీ
వరుసనె తెల్లవారె నొకవైఖరి నొక్కని కొక్కవేశ్యతోన్. ౧౦

(సభకు వేశ్యలను పిలువకూడదనుట.) వసంతతిలకావృత్తం

వర్ణేన వా నచగుణై ర్నచవృత్తిరీత్యా
నో వా గుణై ర్నచప్రవర్తనతోఽపి నూనం
ఆహూయతే తదపి గానవినోదనార్థం
వారాంగనాజనవిశేష ఇదంతు దుష్టం. శ్రీ. శ్రీ. శ్రీ. ౧౧

వికారిసం॥ ఆషాఢమాసములో కోటరామచంద్రపురం రాజుగారు చేయించినసభలో రచియించినపద్యములలోఁ గొన్ని.

తెల్లవారుసమయమందలినక్షత్రములు.

మ॥ పరమంబైనతిరస్కృతిం గని సభన్ భావింపఁగా రానిమాః
ఖరసావేశత నొప్పపండితులువక్త్రమ్ముల్ విడంబించుచున్
జరమప్రస్థిత పాండుకోగివఖరచ్ఛాయానుకారిస్థితిన్
ధరణిన్ దారక లొప్పె నస్తమితుఁడౌ తారేశుకాలమ్మునన్. ౧

సమీపమందున్న యురిశిక్షకలవాఁడు.

ఉ॥ లోకము క్రుంగినట్లు వనిలోపల వ్యాఘ్రిముఖమ్మునందుఁ గా
నూకొనిపడ్డభంగిని ననూన రుజాన్వితుఁ బోల్కె నెంతయున్
"ఛీ! కటుదుష్టమైనపని యేల యొనర్చితి" నంచుఁ జింతమై
నాకులుఁడయ్యె నొక్కఁడు సమాగతమృత్యుముఖాంతరాళుఁడై. ౨

ఇంద్రచాపము.

మ॥ పరిణామోజ్జ్వల పంచవర్ణయుతమై భవ్యోదయంబై మహా
పరితోషాస్పదమై మయూర విలసద్బర్హోపమానమ్మునై
సరవిన్ హాలికజాతి కెంతయును నుత్సాహంబు సంధించుచున్
వఱలెన్ మేఘగతంబునై మఘవచాపం బెంతయున్ వింతగాన్. ౪

వికారి॥సం॥ శ్రావణమాసములో అలమూరులో జరగిన యువ
ధానములో రచించిన 55 పద్యములలోఁ గొన్ని.

(శ్యామలాంబ) మత్తకోకిల.

కోమలాంఘ్రిసరోరుహన్ మదకోకిలాప్రతిభస్వనన్
శ్యామలాంబ నుతింతు నెంతయు సంతసం బిగురొత్తఁగన్
భూమినే జగదంబఁ గొల్చిన పూరుషుండు సదా సుఖ
శ్రీమహత్త్వవిభుత్వకీర్తులఁ జెంది చెన్నలరారెడిన్. ౧

ప్రకృతావధాన విషయమై సభ్యుల యోజన.

సీ॥ "శతఘంటకవనమ్ము సల్పుటెట్టిదియొక్కొ? తెలిసెనేఁగాఁడని లోన నులుకు
వారు। "మొదటఁ జెప్పిన పాదమున విస్మృతియు లేక చెప్పిరే"యని ప్రీ
తిఁజెందువారు। "ఇది యబ్బెసము లేక యే దేవు కరుణయో గురుకృ
పయో" యంచు గొణుగువారు। "కాదిది యుచ్ఛిష్టగణపత్యుపాసనా
ఫల" మంచు లోలోనఁ దలఁచువారు.

తే॥ గీ॥ "బైందుశక్తియ యిది" యంచుఁ బలుకువారు
"పూర్వజన్మసుకృత" మని పొగడువారు
నైరి సభనున్నవారు శతావధాన
మరసి తిరుపతివేంకటేశ్వరు లొనర్ప. ౨

(మన్మథోపాలంభము) తోటకము.

అనయమ్మును బాంధులయుంగనల౯
ఘనబాణపరంపర గాటముగాఁ
జెనకం దగు నయ్యు యిసీ! మదనా
పనిఁబూనకు మియ్యది పౌరుషమా. ౪

నీరీయుని డెల్లాసూపరెండెంటు.

మ॥ పౌలముల్ కాంతికిఁ దక్కె నాకు మదుల౯ బొత్స్నైదెఁ ద్రావంగఁ జె
అవ్వలనీరైనను లేకపోయె మఱినీరొక్కమ్ముఁ జెల్లించిన౯
జలమీవైతివి నీకొకింతయును విశ్వాసమ్ము లేదాయె మా
టలచే నేమగుచంద్రుడు రైతులాగి డెల్లాసూపరెండెంటుల౯. ౫

---

This is to certify that the poets and the men of wisdom, Venkatasastri Garu and Tirupati Sastri Garu paid a visit to this place and performed Sethakhanta-Avadhanam at a meeting held for the purpose, including the Gentry, the elite, the officials and pundits. The performance is a complete success, nay admirable, astonishing and astonishing to the whole Audience. In short, the avadhanam is made to the perfect satisfaction of all present. They are proficient to perfection both in Telugu and Sanskrit literatures and I want words to describe their eloquence, flowing of thought, presence of mind and proficiency in Telugu & in Sanskrit poetry in as much as they seem more or less to be the incarnations of the Goddess Saraswati herself. I can confidently and with certainty say that their inestimable services cannot be sufficiently recompensed even by the liberal purses of the riches ef the richest except by offering thousands and thousands of numberless thanks. I pray to the Almighty that similar success may await them in similar meetings whereever and whenever held.

ALAMUR.
11th August 1899.

(Signature illegable.)
*Sub Registrar of*
*Alamur.*

(అర్ధనారీశ్వరుఁడు)

ఉ॥ ఏశతపత్త్రనేత్రకును నెట్టిమగండు నొసంగనట్టి బల్
పేశలమైనదేహమును బ్రేయసి కిచ్చినదేవదేవు వా
గీశరమేశసన్నుతు నహీనవిభూషితకాయు నర్ధనా
రీశు నుతింతు మ్రొక్కెదు నతీంద్రియసౌఖ్యము గోరి నిచ్చలున్. ౬

తాపేశ్వరమ్మున నుండునగస్త్యేశ్వరుఁడు.

శా॥ వాతాపిన్ వెసమై వధించిన జగద్వంద్యుం డగస్త్యుండు తు
ల్యాతీరమ్మున నాగమోక్తముగు లీలన్ దాఁ బ్రతిష్ఠించె ఖ
ద్యోతుండున్ శశి యుండునంతకును నెంతుం గీర్తి వాటిల్ల శో
భితంబై తగు లింగ మొక్కఁడు నగస్త్యేశాఖ్య చెన్నారఁగన్॥ ౭

శ్రీ. శ్రీ. శ్రీ.

వికారి సం॥ శ్రావణమాసములో నమలాపురం తాలూకా క్రొత్త
పేటలో రామయ్యర్ గారు చేయించిన యష్టావధానములోఁ గొన్ని

(తునాను) స్రగ్ధరావృత్తమ్.

అత్యాభీలానిలేన ప్రచలదురుమహాభంగసంగే సముద్రే
గ్రామాస్సత్త్రీరసంస్థా విలయముపగతాః కించ వృక్షాశ్చ భగ్నాః
పశ్చాన్నౌకాస్సమస్తా అపి జలమథితా మగ్నతా మాపురుచ్చైః
స్సర్వేషాం కష్టమాసీ త్సుఖమితి తు పరం ద్యోసుమప్రాయమాసీత్

శార్వరి సం॥ వైశాఖమాసములో బొబ్బిలివద్దనుండు పాలతేరు
గ్రామమున జరగిన యవధానములో జెప్పిన 41 పద్యములలోఁ గొన్ని,

(పాలతేరు) లయగ్రాహి.

ఇమ్మగు కవిత్వము రసమ్ము లినగాన మధికమ్ము లినశాస్త్రములును సౌ
మ్ముగ సదా యు। కర్తమ్ముగఁ జరించుసుకృతమ్మునఁ జెలంగు పుడమి మ్మ
నెడి వేల్పులుఁ గరమ్ముఁ జెలువమ్మున్ । సౌమ్మును భరమ్ముగు యశమ్ము
నెపుడుం గలిగి తమ్మఖిలసత్కవులు సమ్మతి నుతింపం । గమ్మెలయు
వెల్మదొరలు మ్మహితరీతిఁ దగ నిమ్మహిఁ బయోరథపురమ్ము
(పాలతేరు) తనరారున్. ౧

(వసంతర్తుః) వసంతతిలకావృత్తం.

సన్యాసినోఽపి హృదయం భవసక్త మాసీ
ద్వర్ణీ వివాహవిషయే యతమాన ఆసీత్
వేశ్యా నిరంతరరతాభిరతా బభూవుః
ప్రాప్తే వసంతతిలకే సుమనోభిరామే. ౨

బొబ్బిలిరాజుగారు.

సీ॥ పోషించుచున్నాఁడు బుధవర్గములఁ జాలినంతద్రవ్యము నిచ్చి యనుదినంబు । ఆర్జించినాఁడు ద్రవ్యంబు లక్షలకు లక్షలు స్వీయమైనరాజ్యమ్ము పెంచి । కట్టించినాఁడు చక్రనికేతి గోపాలదేవున కొప్పగుదేవళంబు । కాంచించినాఁడు నౌకామార్గమున లండనున కేగి రాణిదర్శనసుకృతమును,

తే॥ గీ॥ ఏలుచున్నాఁడు బొబ్బిలి నేలఁగలఁడు
పోషించుచున్నాఁడు ప్రజలను బ్రోవఁగలఁడు
ఇచ్చుచున్నాఁడు కవులకు నీయఁగలఁడు
రమ్యగుణపాళి శ్రీరంగరాయమౌళి. 3

---

ఉ॥ శ్రీకరమై లసత్కవివశేఖరమై సుకుమారవాక్యశో । భాకరమై కవిప్రవరభావితమై సుమనోమనోజ్ఞమై । మీకవితాలతాంగి లలిమీఱుటఁగాంచి, యపారమోద ర । త్నాకరమందుమున్గితి, నహో? మిము నెన్నఁగ నాకుశక్యమే ౧ ॥ సీ॥ ప్రతిపదశ్లేషకావ్యము వ్రాసి వన్నెకెక్కిన రామరాజభూషణకవీంద్రుఁ । డతులితచిత్రభారతము రచియించి తనరిన చరికొండ ధర్మసుకవి । త్ర్యర్థికావ్యమును సత్కవులెల్ల మెచ్చఁగ వ్రాసిన నెల్లూరి రామువుండు। "ఘనవింశతి నిరోష్ఠ్య కావ్య కర్త" యనం జెలంగు మతింగంటి సింగరార్యుఁ ॥ గీ డమితసాహితీవైభవు లనఁగఁబుడమిఁ । బరఁగు తిర్పతివేంకటేశ్వరమహాక । వీంద్రులం బోలి గ్రంథములెన్నియేని । వ్రాసియశమొందఁజాలిరే? వసుధలోన ॥ ౨ ॥ సీ॥ 'ఏభవ్యగుణులు' దేవీభాగవతము, సుధీమణులలర నాస్థిరీకరించి । రేసత్యరతులు కాశీసహస్రము సంస్కృతంబునవ్రాసి యశంబుఁజెంది । 'రేకవుల్' ధాతురత్నాకరంబు నొనర్చి యందఱుపకార మాచరించి । రేమహామహులు కవీంద్రులెల్లరు మెచ్చుకొన శ్రవణానందమునురచించి॥ గీ॥ 'రేమహాకవి

సభ్యులలో నొకరిచ్చినకల్పన.

చ॥ మొగమనుపద్మమందుఁ గరముం జెలువారెడిమోవి తేనెఁ గ్రో
లఁగ భ్రమరద్వయంబు మిగులన్ దమి నయ్యెడ కేగుదెంచి "నా
సగనకపుష్ప" మంచు మది సందియ మంది గతాగతమ్ములన్
దగులక నిల్చెనో యనువిధమ్మునఁ బొల్చెను గన్ను లింతికిన్ ౪

బాలవిధవలు,

ఉ॥ శీల మదెంత గల్గినను జిన్నతనమ్మున భర్త పోవున
బ్బాలిక లందఱున్ గడు నపారవిషాదము పాలుగా మదిన్
సోలుచు సౌఖ్యమున్ దమకు సూనశరుం డతివైరి యంచు న
మ్మాలవిధాతఁ దిట్టుదురు మాటికి మాటికిఁ దాప మూపమిన్. ౫

---

సింహుల' నామమువిని । యెడఁదఁ గుకవులు గడగడవడఁకుచుందు । రట్టి తిరుపతి
వేంకటాహ్వయుల నెన్న । నలవియే మర్త్యమాత్రుల కవనియందు॥ ౩॥

పాలతేరు.
16-5-00.

ఇట్లు సుకవిజనవిధేయుఁడు,
వాహినీపతి సూరకవి.

శ్రీరామాయనమః

క॥ తిరుపతివేంకటకవిదిక్కరియుగ్మమునిచటఁ గూర్చి కరుణ మెయిన్ దా । మె
రవెంకటరాయేంద్రుం । డరుదగు మోదంబు మనల నందఁగఁ జేసెన్॥ ౧॥ ఉ॥ విందుము
ముందు నీసుకవివిద్వదుదారచరిత్రమిప్పుడా । నందరస ప్రపూరసుమనః కమలౌఘము
లమాచుఁ గంటి మిం । పొంద శతావధానము నహో! కవిదిక్కరులైన వీరిచే ।
చందము నస్మదాదులకు సన్నుతిఁ జేయఁగ శక్యమా సుధీ । బృందములార యిష్టమగు
వృత్తము కల్పనయున్ ఘటింపుచున్ । దంతరగాఁగనైన గుతిదప్పని చొప్పు గనుం
గొనంగనిం । కెందునునిట్టి సత్కవన మెవ్వరిచే వినఁజాలమిత్తఱిన్ । వందలు వేలు
గా నయిన వందనముల్ పచరించి దన్పఁగా । నిందఱు మెచ్చఁగాఁదగు నిఁకేమిటఁ
దృప్తులఁ జేయఁజెల్లునే॥ ౨॥

పాలతేరు
1900 మెయి తే 15 ది

మండపాక కామశాస్త్రి.

పూలతోఁట.

ఉ॥ సారసశోభితమ్ము లగుచక్కని మేటిసరస్సులున్ మహో
దారము లైనతీవలు నుదాత్తము లైనధరాజముల్ ముదం
బారఁగఁ జేయు నెంతయును నొప్పెసలారెడిఁబూలతోఁట కే
కారవకోకిలారవవికస్వరమై సుమనోభిరామమై. ౬

వేశ్యలు.

చ॥ కులమును వృత్తమున్ వయసుఁ గోవిదభావము రూపవత్త్వయున్
దలఁపక ద్రవ్యమే తమమనమ్ములఁ గోరెడివేశ్య లెల్లరున్
దలఁపఁగ రాసిరా లని తాగు మదిం దెలియంగలేక చం
చలమతు లైనదుర్విటులు సారెకు వారి రమింతు రెప్పుడున్ ౭

సూర్యుఁడు.

క॥ జగమునకు లోచనంబై, ఖగరాజత్వమ్ము గాంచి కడు వెల్గెడు సూ
ర్యుఁ గడున్ భక్తిం గొల్తు న,పగమితసకలామయున్ బ్రభాసంపూర్ణున్

ప్రకృతావధానులనుదీసికొనివచ్చినశ్రీచిన్నారావుగారు.

క॥ "తిరుపతివేంకట కవులన్, సరసముగాఁ దోడి తెచ్చి సభ నవధానం
బు రహిన్ జూపించెను జిన్న, రాయనరపాలుఁ" డని జనము లనిరిచటన్.

---

ఆర్యావృత్తములు.

౧. తత్రాదృష్టౌ కవితానుత్త విపశ్చౌ లసత్ప్రజ్ఞౌ। వ్యాకరణపారగా వాజ్ఞాక
ఘునీసదృశమమలహృదయంచ ౨. శ్రీమచ్ఛతావధానాష్టవధానాదిప్రశస్తవిషయేషు।
శ్రీమత్తిరుపతి వేఙ్కటకవిరాజౌ ప్రథమగణనార్హౌ॥ ౩. ఏతాదృక్కవిరాజౌ నపురా
దృష్టౌమయానచైవాన్యైః। జయతస్తిరుపతివేఙ్కటకవివర్యౌ కుకవిహస్తిపంచాస్యౌ॥
౪. కాళీసహస్రదేవీ భాగవతప్రముఖ సద్గ్రంథాన్। స్వకపోలకల్పనాభిశ్చాంధ్రీ కర
ణేనచస్వచ్ఛం॥ ౫. పండితపామరముఖ్యాన్ సంతోషయితుంనిబద్ధ సద్దీక్షౌ। ప్రభ
వతఆర్యౌ శ్రీమత్తిరుపతిశ్రీవేఙ్కటేశ్వరాభిఖ్యౌ॥ ౬. ద్విజరాజౌ మద్దత్తం శ్లోకా
నాం పంచకంకృపయా। ద్విజరాజస్తంతుమివ స్వీకృత్యమహాముదం యాతాం॥

పాలచేరు
16-5-00. }

పండితకవిప్రియశ్శ్రీదామరంచిన వెంకటరాయః,

శార్వరిసం॥ వైశాఖమాసములోనే గజపతినగరములో చేసిన యష్టావధానములోని కొన్ని పద్యములు,

ఇష్టదేవతాప్రార్థన.

చ॥ ఉత్తరతమభావ మెన్న కిటు తల్పమునందుఁ బరుండె నెవ్వఁడో?
తరుణీ కపర్ది నాఁడయినతల్పమునందుఁ బరుండియుంటి, నా
వరుఁడు తదేకభూతి గలవాఁడు దరిద్రుఁడు గాఁ డటంచు శం
కరుని హసించుగౌరి యొసకంబిడు మీకును మాకు నిచ్చలున్. ౧౦

విజయనగరంమహారాజావారిమరణమునుగూర్చి జనులుచింతించుట.

సీ॥ వర్షాశనార్థంబు వచ్చుపండితకోటి పొలుపుమీఱఁగ రాకపోక లుడి
గె। నెలజీతముల గృహమ్ముల నుండి జీవించుగాయకుల్ పరదేశగతి
నేఁజెంది। రతులితైశ్వర్యమ్ము లలరారునుద్యోగితతుల కుద్యోగ
ముల్ తప్పిపోయె। నతిదూరమున నుండి యరుదెంచుపాంథుల కన్న
దానంబు లేదనుట గల్గె;
తే॥ గీ॥ కవులువచ్చుటమానిరి గాయకులు వి
చారవారిధి మునిఁగి యిచ్చటికి దూర
దేశములనుండి రారని తెలివి గల్గు
వారలానందస్పృహనెంచి వంతగాంత్రు. ౧౧

శ్రీ. శ్రీ. శ్రీ.

---

సీ॥ ఎఱుఁగని భాషలో నెరపెవ్వస్తాక్షరి యహహ జ్ఞాపకశక్తియనినుతింప। మాటలసందడి మఱపించి వాయించుగంట లెన్నటగాంచి గణుతిసేయ। నంత్రలోఁ జతురంగ మందెత్తువేసెడు బుద్ధిచాతురిగాంచి పొగడుచుండ। కోరినపద్యముల్ కొనల నందీయకముందె చెప్పఁగ మోదమంది మెచ్చ॥ తే॥ గీ॥ నడుమను బురాణమును నర్థముసుగఁజెప్పి। యీరయష్టావధానము నాచరించి। మేల్మిఁబొట్టాపెదచ్చన మెప్పుగాంచి। రరిసి తిరుపతి వెంకటేశ్వర సుకవులు॥ ౧॥

గజపతినగరం,

దేవగుప్త సన్యాసిరాజు.

ఈశార్వరివత్సర వైశాఖమాసములోనే మరల విశాఖపట్టణము
లో జరగిన యష్టావధానములోఁ గొన్ని,

ఇష్టదేవత.

ఉ॥ విక్రమదేవవర్మ పృథివీపతిరత్నముకోర్కెమీఁద స
మ్యక్కృతికర్తలా ననఁగ నష్టవధానము చేయువార మీ
ప్రక్రియయందు లోపములు పాల్పడకుండఁగఁ జేసి ప్రోవుమీ
వక్రవచఃప్రసంగిమద వారిణి! యోజగదంబ! సత్కృపన్. ౧

రామాయణము, మత్తకోకిల.

సారసాప్తకులమ్మునందు వెసన్ జనించి యరణ్యమున్
జేరి మీఁటి విరాధముఖ్యులఁ జీరి వాలిని మారి వి
స్ఫారశక్తి మెలర్ప జాలను వార్థిఁ గట్టి చలంబునై
క్రూరు రావణుఁ జంపి సీతను గొన్నరాముఁ దలంచెదన్. ౨

(సమస్య) పాదమ్ములు లేనితరులు పరుగిడఁజొచ్చెన్.

క॥ ఏదెస వానలు గురియన్, గోదావరి పొంగివచ్చె గుములుగ నందున్
వే దొరలి నీట దృఢతర, పాదమ్ములు లేనితరులు పరుగిడఁ జొచ్చెన్.

(సమస్య) సతి సతిఁ గవియంగఁ బుత్రసంతతి కలిగెన్.

క॥ అతికుతుకం బలరారఁగఁ,జతురత మెఱయంగ మదనశాస్త్రవిధమునన్
వితతం బగుతనసాధవ,సతి సతిఁ గవియంగఁ బుత్రసంతతి గలిగెన్. ౩

---

సీ॥ సంస్కృతాంధ్రమ్ములఁ జక్కఁగమీప్రజ్ఞలను జూపమోదంబుగను పెకాని భాగ్యవంతులరీతి బహువిధసత్కారముల నాచరింపఁగఁ గలనెమీకు । విద్యాధికుల భాతి వినిమెచ్చుటయెకాని సరసతనొప్ప తప్పరయఁగలనె॥ తే॥ గీ॥ కుకవినికరంబు చాడ్పునఁ గూయఁగలనె । యెందు నను మందుఁడను గాన నెఱిఁగినాదు । చిన్ని వి న్నపమాలించి యన్నలార । తగువిహితులార సుకవివతంసులార॥ ౧॥ తే॥ గీ॥ ఒక్క పూటైననాయింట మిక్కిలిదయ । గలకొలందిని భోజనంబుల నొనర్చి । నన్నుసంతోష పెట్టుఁడు నాఁటివలెనె । యింతకంటెను గోరనేనెద్ది మిమ్ము॥ ౨॥

విశాఖపట్నము.
28-5-1900 }

విధేయుఁడు,
మంతెన ఆదినారాయణమూర్తి పంతులు.

(సమస్య) బిగిచను లేతమాడఁగను బియ్యము దంచె లతాంగి వేడుకన్.

ఉ॥ అగణిత మైనవేగమున నట్టిటు వంగుచు లేచుచున్ ఘనం
బుగఁ దగుకీర్తిఁ బాటలను బొల్పుగఁ బాడుచు "సువ్విసువ్వి" యం
చూగి ముసలమ్ము కేలఁగొని యూగుచు జోగుచు, ఱొమ్ముగొట్టుచున్
బిగిచను లేతమాడఁగను బియ్యము దంచెలతాంగి వేడుకన్. ౫

శ్రీ. శ్రీ. శ్రీ.

ఈ శార్వరి సం॥ జ్యేష్ఠమాసములో ఈవిశాఖ పట్టణమునందే రచియించిన మఱియొక యష్టావధానములోఁ గొన్ని.

(సమస్య) గుమ్మములో నున్న ముద్దుగుమ్మన్ గాంచెన్.

క॥ కమ్మవిలుకానిచిల్కన, నమ్మద మొనరించుచున్ బ్రశస్తం బగురీ
తి మ్మనమునుగరఁగఁగఁదా, గుమ్మములో నున్న ముద్దుగుమ్మం గాంచెన్.

(సమస్య) చంద్రుం డెక్కడి కెంతదవ్వు చెపుమా? పంకేజపత్రేక్షణా

శా॥ సాంద్రా? కావలె నంచు నే నడుగ నాకుం బల్లెవా రందఱున్
జంపింగిం గల దంచుఁ జెప్పి రది నాభావమ్ములో నెంచి యు
ద్యానేంద్రన్ మెచ్చుచు గానిఁగొంటకయి యీప్రాంతస్థిలిన్ జేరితిన్
చంద్రుం డెక్కడి కెంతదవ్వు చెపుమా? పంకేజపత్రేక్షణా ౨

(సమస్య) శృంగాగ్రాదపత న్మృగస్య రుదతో బాష్పాంబు భూమండలే.

శ్లో॥ గత్వా కస్మిన భూపతి ర్మృగయార్థం ఘనాకులం కాననం
దృష్ట్వైకం ధనుషా శరం ప్రహితవాన్ మార్గం శిశుం కోపతః
పుత్రీం బాణహతం విలోక్య సరతో భీత్యా తదా భూమిభృ
చ్ఛృంగాగ్రా దపత న్మృగస్య రుదతో బాష్పాంబు భూమండలే. ౩

(సమస్య) రంగులు ఘోషించె మేఘరావముపోల్కెన్.

క॥ రంగుమెయి హారములందఱుఁ, బొంగుచు పందలకొలందిబోయ రనపయిన్
సంగతముగఁ గాల్పించుచు, రంగులు ఘోషించె మేఘరావముపోల్కెన్.

(సమస్య) సింగములన్ మట్టె గంధసింధుర మయయో.

క॥ పొంగుచుఁ గొందఱు రాజులు, సింగారము లొలుక వేట సేయుంజని వే
ట్కన్ గెలువఁ దిరుగ నారా, సింగములన్ మట్టె గంధసింధుర మకటా!

శ్రీ. శ్రీ. శ్రీ.

శార్వరి సం॥ ఆశ్వయుజములో నర్సారావు పేటలో జరగిన యవధానపు రికార్డు దొరకనందున 1 టి మాత్రిము.

కొండవీటిసీమనుగూర్చి.

సీ॥ నదిలోన స్నానమేనాఁడెఱుంగవుగదా? పాతాళగంగా జపమ్మెకాని।
శాల్యన్నమునకున్న సౌరెఱుంగవుకదా? గోగాకులును జొన్నకూడెగాని। శాకపాకాదుల చవిరెఱుంగవుకదా? దోసకాయల యడియాలెకాని। సౌధమ్ముల వసించు జాడెఱుంగవుకదా? మట్టిమిద్దెలయు న్కివట్టెకాని.

తే॥ గీ॥ "ఒక్కకోటీశ్వరుండు నాయొద్దనుండె"
ననుచుఁ గడువిఱ్ఱవీఁగెదవతఁడుఁ గూడ
నాదిభిక్షుకుఁడంచు నీవరయవొక్కొ
విగత సుఖభూమ యోకొండవీటిసీమ.

శార్వరి సం॥ మార్గశీర్ష మాసములో కేశనకుర్తిలో అకొండి కామన్న గారియింట జరగిన యష్టావధానములోఁ గొన్ని

రామాయణము. సీసము.

దశరథేశ్వరునపత్యంబయిజనియించి యవనిపుత్రికను బెండ్లాడి మించి। పరశురామునివిల్లు భగ్నమ్ముగావించి యటుపిమ్మట నయోధ్య కరుగుదెంచి। తండ్రియానతినిఁ గాంతారమ్మునకు నేగి ఖరదూషణాదిరాక్షసులఁ జంపి। యమ్మ్యేడ భార్యాపహర్త యా రావణుఁ జెనక సుగ్రీవుతోఁ జెలిమి చేసి

తే॥ గీ॥ కొని, వనధిఁ గట్టి యవ్వానిఁ దునిమి పిదప
సీతతోఁ దనపురికి విచ్చేసి పట్ట
భద్రుఁడై యొప్పు శ్రీరామభద్రుచరిత
మెవ్వనికినేని శుభముల నీయకున్నె. ౧

చంద్రోదయము. కందము.

కుముదమ్ములు వికసించెన్
కమల మ్ములయందుఁ దగువికాసములడఁగెన్
దమి హెచ్చెఁ గాంతసతులకుఁ
క్రమమునఁ జందురుఁడు వెలుఁగఁగా నంతంతన్. ౨

ప్రతిభనుగూర్చి. ద్రుతవిలంబితము.

అనుపమానతయా ప్రతిభాత్వై, సులలితా ప్రతిభా గతిభాసురా
ఇయమితీవలసేదితి నిశ్చయం, రచయితుం భువి కో నుభవేత్పుమాన్ 3

ప్లవసం॥ నిజశ్రావణములో రెడ్డిపోలవరపు సంస్థానములో జరిగి నయవధానములోఁ గొన్ని,

పట్టసపువీరభద్రుఁడు. ఉత్పలమాల.

కాశశరత్సుధాకరవికాసశరీరుని భూషణీకృతా
హీశు మహేశు సర్వజగదీశు సతీశు నతేశు ద్యోస్థలీ
కేశుఁ గృపానివేశు నలకేశహితు న్నవపట్టసంపు
వీరేశు నుతింతునాకు శుభమెప్పుడు గల్గుటకు న్మనమ్మునన్. ౪

---

మ॥ ఇతఁ డాసేతుహిమాచలాంతర ధరిత్రీశానసంసత్ స్థలీ।వృతదుర్వాదిజనోత్తమాంగపటలీవిన్యస్తపాదాంబుజో । ద్ధతిసంతోషితతన్నృపాత్తధనముక్తాహారభూషాదిసత్కృతులఁ జేకొ నహించె నీ సుకవిని న్గీర్తింపఁగా శక్యమే॥

కేశవశర్మ. నిశ్శంకుల కృష్ణమూర్తి.

---

క॥ కరుణావరుణాలయుఁడును । వరదాయకుఁడు నయిచెలఁగు వాగీశునికిం గరములు మోడిచి యొకకృతి। వరు నవధానాష్టకంబు వర్ణనసేతున్॥ సీ॥ కడియము న్గ్రామంబు కాపురంబైయొప్పు ధవళేశ్వరాన విద్యాభివృద్ధి। ఆసేతుశీతాచలాయతదేశంబు వేఁడుకలైచూచునిపణివీధి గద్వాలవిజయనగరమాది ప్రభుసభాభవనముల్ క్రీడాభవనసమములు।సుభయభాషాకవితోక్తిస్వభావసంభావణం బైనవాగ్భూషణంబు॥ తే॥గీ॥ లేక విప్రగ్రామణికి నొప్పు నెల్లయెడల। నట్టివెంకటశాస్త్రి శుభాభిధానుఁ।డతులచతురతఁ జేసె నష్టావధాన। మిప్పు డీపోలవరమున నొప్పుమీఱ॥ చ॥ వడిగలవాక్ప్రవాహమును వర్ణనసేయుఁట

(శ్రీపోలవరపుజమీందారుగారు) లయగ్రాహి.

కమ్మవిలుకాని సొగసు మ్మెఱుఁగు వెట్టఁ జాలునిపు ... బాహు ...
తివివేకి, త్వమ్మదగుపోలవరపుమ్మహీపుఁ డెల్ల విధ ... 
తృకవిధమ్ము గనుపట్టన్, ఎమ్మెలుని ... 
మ్మి చెలఁగున్ జగతి నమ్మహీపుఁబోలఁ, గ ... 
జమ్ముగను లేఁడతఁడు నమ్మతని చిత్రచరితమ్ము వినిరబ్బున్.

సైరంధ్రీసింహబలులను గూర్చి, మందాక్రాంతావృత్తము.

సైరంధ్రీం తాం ... 
దోష్ణా చేలాంచల ... 
సా ప్యైతస్మాత్ ... 
ప్రభ్రష్టాత్మా ప్రకటిత ... 

స్లవసం॥ అన్నెయు ... లోని యవధానములో
నికొన్నిపద్యములు.

సూర్యులు, కందము.

పలుమందికి నుపయోగం, బొలయ నవకపల్లెలోన నుప్పారుమ్యాని
స్వాములు వారిస్తూలుదానం, గలగునుపులు బాలకులునుగడుసాధుమతుల్.

---

కష్టమేమనం। గడియకు నూఱుపద్యములఁ గల్పనఁ జేసెడిశక్తియుక్తికిం। గడియము వేదము రాజులకుఁ గైవసమై దగుగేలు ముద్దుగా। పడిపడి నమ్ముబల్కులను వెంకటశాస్త్రికిఁ జెల్లియుండుటన్। సీ॥ కవనమొందఁ దిక్షణఁ గానలెననుకిత గాఁ జెప్పెఁ గ్రొత్తవైఖరులతోడ। సంస్కృతాంధ్రములం బ్రసంగంబులనొనర్చి నటపనుతారఁద మందపదోఁప। నొక చెంతను బురాణ మెక్కుచదువంగి నడి పెనదము కల్పనోక్తులరఁ। జతురంగమున నెత్తులు తురంగగతిఁ జూపి న్యస్తాక్షరియొనర్చె నద్భుతముగ॥ తే॥ గీ॥ పుష్పములనెంచె బాణములొప్పఁగఁ జెప్పె। నంతస్యస్తాక్షరిం జేసె నచటిసభికు। ... వెంకటశాస్త్రికి నరయసములు। గానరాఁ బధానాష్టకంబున'' నన॥ క॥ అవధానం బొనరుచుచెడ। నవధానిరచించెనని యాపద్యములు। న్వినరింతు నిందుఁ గ్రిందను। గవులారా? భ్రాతృబుద్ధి గనుఁడీమ్ముక్ష॥

రెడ్డిపోలవరం. ...రెలియదేసు.

జగత్తుమిథ్యయనుట, వసంతతిలకము.

ఏత జ్జగ న్నహి మృషేతి సదాపి మూఢో
మత్వా పునశ్చ రమతే పరమార్థహీనః
జ్ఞానీ త్వసత్య మితి చేతసి నిశ్చినోతి
ప్రీతిం పరం త్యజతి తత్రి తతశ్చ హేతోః. ౨

పోలీసు జవానులు.

క॥ యమదూత లెట్టిరో యెఱుఁ, గమనెడిలోపమ్ము దీర్పఁగా పోలీస్వా
రి మహిఁ బ్రభువు లేర్పఱచిరి, కుమతులకే వారు వీరుఁగూర్తురుబాధల్.

"యాంచింతయామి" అనుశ్లోకమునకు తెలుఁగు.

తే॥ గీ॥ ఏను గోరెడియింతి దా నితరుఁ గోరు
వాఁడు మఱియొక్కరితఁ గోరు వనితఁ వేఱొ
కర్తు నను గోరు నేమనఁ గలదు మదను
వర్తనమునకు మామనోవైఖరులకు. ఛీ. ఛీ. ఛీ. ౪

ప్లవనం॥ కార్తికమార్గశిరమాసములలో శ్రీకాకుళములో జరగిన శతావధానాష్టావధానములలోఁ గొన్ని,

చ॥ తిరుపతివేంకటేశకవిధీరులలో నొకకుండ వేంకటే
శ్వరుఁడను వాఁడ నిన్నొకటిప్రార్థనఁజేయుఁగఁబూనినాఁడ నీ
కరుణ శతావధానకృతికారణమాటను నేఁడు నాకు మా
తిరుపతిశాస్త్రి కానివెలితీఱ సవరింపుము దేవి ప్రొక్కెదన్. ౧

సీ॥ విజయనగరమున వేంకటగిరిలోనఁ బ్రభులసమ్మానమ్ముఁబడసినావు। ఆత్మకూరు క్షితీంద్రార్పిత చంద్రహారాది సత్కారమ్ములందినావు। గద్వాలభూపాలకపరిదత్తంబైన బంగారుపతకంబు బట్టినావు। ఆనేబిసంతిస్వహస్తాక్షరాంకిత యోగ్యతాపత్రంబునొందినావు॥ తే॥ గీ॥ మఱియు నితరమహీపతి మణుల పండి। తాగ్రణులమన్ననకుఁ బాత్రమైతివీవు। "చందురునకు నూలి పో" గన్న సాటి నిద్ది। గైకొనుము చెళ్లపిళ్ల వేంకటకవీంద్ర॥

అనకాపల్లె. బులుసు పాపయ్యశాస్త్రి.

పరమాత్మునింగూర్చి.

చ॥ సిరులిడు నేమహామహునిసేవన, మెవ్వరికేని సౌఖ్యముల్
పరఁగఁగఁజేయు నేమహితుపాదసమస్మృతి, జ్ఞాన మిచ్చు నే
పరమునినామసంస్మరణ, భద్రద మెవ్వనివృత్తి, తాదృశుఁ
జిరతరు నాదిపూరుషు భజింతు యజింతు సృజింతు సత్కృతుల్. ౨

భక్తినిగూర్చి, వసంతతిలకావృత్తమ్.

దారా స్సుతాశ్చ ద్రవిణం గృహమంబరాణి
కాయం చ నిత్యమితి మాభ్రమ మూఢచేతః
భక్తిం కురుష్వ పరమాత్మని నిర్గుణేవా
నోచే స్స్వహాగుణయుతే తరణాయ నిత్యం. ౩

సప్తసంతానములలో కృతియధికమనుట.

తే॥ గీ॥ తనుజుఁడు తటాకమును గృతి ధరణిదివిజ
వసునినిల్పుట నిధియును వనము శివుని
కాలయము గట్టుటయు నివి యగును సప్త
సంతతులు వీనిలోపల సతము కృతియ. ౪

తలిదండ్రులలో తల్లి హెచ్చనిసాధించుట.

తే॥ గీ॥ కనుట యెంతేని నుత్కృష్టకష్టముననుu
సేవమున కియ్యకొని పెంచు టెంచుకంత
సేగి గల్గిన నెమ్మదిఁ జింత గొనుట
తల్లి కగుటను నాపె యిద్దఱను హెచ్చు. ౫

ఉభయులలో తండ్రి హెచ్చనిసాధించుట,

క॥ తలిదండ్రు లిరువురందుఁ, సులలితమతిశాలి నాత్మజునిఁ జేసెడివాఁ
డిలఁ దండ్రి గాన నతనిఁ, బలుకంగఁ దల్లికన్నఁ బ్రబలుఁడటంచుఁ.

అద్వైతసిద్ధినిగూర్చి.

క॥ క్రమమున నజ్ఞానము నాశమగుచు నశ్యమగు నెల్లజగ మాపైఁదఁ
త్త్వమసీయనెడివాక్యము నిక్కమగుట నద్వైతసిద్ధిగలుగుఁ దానఁ.

సభలో నొకరిచ్చిన కల్పన.

ఉ॥ సారయశస్కులౌ ఘనులసచ్చరితమ్ములు గాంచియున్న్యలున్
ధీరతఁ గాంతురి వారిఁ గని తెల్వినిఁ గొందరు వారివంశ్యులున్
భూరిరజోవలిప్తమయి పొల్చెడిత్రోవను బట్టి యేగున
వ్వారిపదమ్ముల్ దెలియవచ్చెడిఁగా పథ మెట్టిదేనియున్. ౭

అన్నదానప్రశంస.

శా॥ దానమ్ముల్ వివిధమ్ము లుండినను నద్దానమ్ములందెల్ల నా
త్మానందం బొనఁగూర్పఁ జాలు నది యన్నాఖ్యంబ, ద్రవ్యంబు నిం
తేసిన్ దెచ్చియొసంగినన్ మనము తృప్తిం జెందఁగాఁబోవ దే
రేనిన్ దృప్తిని గాంతు రన్నమున నేరిద్దాని శ్లాఘింపరో. ౮

అగ్గిపెట్టి.

క॥ ప్రతిదినము నగ్గికంచున్, సతి ప్రతిగేహంబు దిరుగఁ జనుపని తప్పెన్
మతిమంతు లగ్గిపెట్టిని,గతిగాఁ గల్పించుటన్ సుఖం బలరారెన్. ౯

బాలవిధవలకుఁ దలగొరగఁ దగదనుట.

సీ॥ అతిబాల్యమున భర్త గతియించినట్టియక్కన్నెకు విజ్ఞానమన్న సున్న,
యట్టిచిన్నతనాన నప్పసిగోలకుఁ దల గొరిగింప యత్నంబొనర్చు, కన్న
ను నజ్ఞాన మున్నె? యేమన్న సన్న్యాసికే యది గొను టతిభరమ్ము,
గాఁ దోఁచు నెల్లెనిఁ గానిమ్ము ప్రకృతమ్ము వచియింతు సర్వానుభవ,
మగుగతి,

---

చం॥ ఘటికకునూఱుపద్యములు కల్పనసేయ సమర్థునాహ్వయా । నటుల శతావధానములనైన నొనర్పఁ బ్రవీణుసంధ్య నా । నటదగజేశమాళి చలనభ్రమ దభ్రఘుసీమకీ పము । త్కటవచన ప్రవాహు సముదగ్రమహోభయ సాహితీవధూ । విటుని సభామనోహర నవీనకథారచనాధురీణు ది । క్తటసముదీర్ణకీర్తిలతికాతతి శాబ్దిక తార్కిక వ్రజోద్భటుఁ బటుగానకోవిదుని బ్రాహ్మణసత్తము చెళ్లపిళ్ల వేంకటకవి సార్వభౌమునిఁ దగన్ వినుతింపగ శక్యమే ధరన్॥ ౧॥

— ముక్కవిల్లి సాంబయనామకవి రచితం,

తే॥ గీ॥ నేరకేనియు వైరాగ్య మూరయుఁగ స్వ
బుద్ధిసమ్మతమైనచోఁ బొలుచు సుఖద
మై, బలాత్ప్రాప్తమైన సయ్యది యసహ్య
మగుట వారికిఁ గామంబు లడఁగుటెట్లు. ౧౦

సభలో నొకరుచదివిన శ్లోకమునకు తెలుఁగు.

చ॥ నలుదెసలన్ భ్రమించు మదనాగ మనర్గళను నిమ్ననమ్ము వే
గ లలి రమేశుపాద మనుకల్జను గట్టఁగ సారమైనజ్ఞా
నలవము తాను సంకెల యనర్గ దనరారు మఱెట్టివారికిన్
సులభము గానిదయ్యదియె సూ, ధరణీసురవంశరత్నమా. ౧౧

పునర్జన్మము మాన్పుకొనుట కుపాయము.

సీ॥ యోగ్యతగాఁ గాల మొక్కరీతినిఁబుచ్చి సంసారమొకభంగిసాగఁజేసి
యనివార్యగతిఁ గర్మజనితమ్ములై వచ్చుకష్టసుఖమ్ములకలిమి గనియుఁ
బద్మపత్రము నీటఁ బరిథవిల్లెడిరీతి సకలకార్యమ్ములఁ జక్కఁజేసి
తనమన మెవ్వేళఁ "దత్త్వమసీ"తి వాక్యార్థమ్మునందుఁదానతుకఁ జేసి,

---

శ్రీమద్వేంకట పరబ్రహ్మణేనమః.

క॥ శ్రీకాకుళపురవిబుధా । నీకంబా? విన్నవింతు నేనొకవితన్ । పాకాశుక వనవిలస । త్ప్రాకము లోకులకు ముదము పాటింపదొకో॥ ౧॥ తే॥ గీ॥ వంగపెరటికి మసిబొమ్మ వడువుదోఁప । వెంకటార్యుని సరసకవిత్వమునకు । దృష్టిదోషంబు వగులక దీప్తిగలుగఁ।బల్కెదను గొన్ని కొక్కిరిపద్యములను॥ ౨॥ తే॥ గీ॥ వేంకటేశ్వరభక్తుఁడ వేంకటేశ।భట్టపోష్యుఁడ వెంకటపదముఖ శివ।రామమాన్యుఁడ వెంకటార్యశ్రితుండ। గాన వెంకటశాస్త్రి సత్కవితనెంతు॥ ౩॥ క॥ తిరుపతిఁబాసిన వెంకన । స్థిరమతి వెంకనను బాయఁదిరుపతిశోభా । కరతంబరఁగునెయనుద్వా । పరమెడయును నేఁడు మనకుఁ బరికింపంగన్॥ ౪॥ ఉ॥ ఆశుకవిత్వమందు రసమబ్బుట దుర్లభమన్నయట్టి యీ । యాశ నిరర్థకంబనఁగనాను స్వబాంధవ బుద్ధిచేత నా । నాశను లేనివాక్యముల నాడుటకాదు నిజంబువల్కెదన్ । పేశల చెళ్లపిళ్లకుల వేంకటశాస్త్రిని నన్నపార్యుఁగన్॥ ౫॥ చ॥ యమకము నర్థగౌరవము నాశువు పేశలమైనశైలి పొం। కము రసపుష్టి సౌష్ఠవము కల్పన చాతురి వ్యంగ్యవైభవం। బమలత శాస్త్రసిద్ధతయు నాదిగ

తే॥ గీ॥ యెవఁడు చరియించు నాతఁ డహీనుఁ డతఁడె
యోగి యవ్వాని కిహమున నొక్కఁడేని
లేదు కష్టమ్ము సంతతామోదుఁ డతఁడె
వానికిఁ బునర్జనియు లేదు వాస్తవ మిది. ౧౨

మహిషాసురమర్దని.

చ॥ చిరమున నుండి మత్తతను జెంది త్రిలోకవిభూతి దానవై
వరమున మేను గానక ప్రపంచము నష్ట మొనర్పఁ
బూను దుర్భరు నఃకాసరాసురునిఁ బట్టివధించి ముదమ్ముగాంచి శాం
కరి మధుపానమత్త యయి గ్రాలె సురల్ తనచుట్టు వాలఁగన్. ౧౩

మి త్రుఁ డు.

క॥ ప్రతిఫల మపేక్ష సేయక, ప్రతికార్యమ్మునకుఁదోడుపడుఁ గష్టసుఖా
న్వితుఁగాంచి తాదృశుండగు,హితునకుఁదుల్యుండుగలఁడెయెందు వెతకినన్

స త్య ము.

చ॥ తప మొకఁ డేల పెక్కు లగుదానము లేల యనేకతీర్థముల్
నెపమునఁ బోయి గ్రుంకిడఁగ నేల యనేకపురాణజాలముల్
చపలతఁ జూడ నేల బహుశాస్త్రములన్ బఠియింప నేల స
త్యపు వెల గుఱ్ఱెఁగిన మహాత్ముల కూరక యేల జన్మముల్. ౧౪

---

గల్గు కవిత్వధర్మముల్ । సమత నెసంగు చెళ్లపిళ్ల సత్కులవెంకటశాస్త్రి భారతిన్ ॥౬॥
చ॥ ఉభయకవిత్వ తత్త్వనిధియున్ ద్రిముహూర్త శతావధానియున్ । సభఁగలయట్టి
సత్కవుల స్వాంతములం గరఁగింపఁజాలు వాగ్విభవము గల్గువాఁడు గురువిద్యల కెల్ల
ను బెన్నిధానమై । శుభకర చెళ్లపిళ్లకులసోముఁడు వెంకటశాస్త్రి యొప్పెడున్ ॥ ౭॥
క॥ తెలియక మూఖ జనంబులు । దెలిసియు విద్వజ్జనంబు తీవ్రానూయా । విలులయి
నఁగవులకష్టము। దెలియఁగఁబడు నెట్లుమనకుస్థిరమతులారా॥ ౮॥ క॥ శతలేఖినీకవిత్వం
బితఁడారచియించునంచు నెంచుచునీర్ష్యన్ ।మతిఁజొనుపక సద్గుణమే। వెతకుచుసంతసము
నొందవీలగుమనకున్ ॥ ౯॥ ఉ॥ ఎందఱుపండితుల్ ధరజనింపక యుండిరి వారిలోపలన్ ।
గొందఱిపేరు నూరుమనకుం దెలియంబడ దెంచి చూడ న । స్పందరసాస్వదంబయిన స
త్కవనంబొనరించువారలే । యిందుఁ బ్రతిష్ఠ నొందెద రహీనకవిత్వము నెన్నటొప్పు

చ॥ అరియును మిత్రుఁడొక్కటియె యాత్మజుఁడున్ బెఱవాఁడు నొక్కటే
కరియును దోమ యొక్కటియె కానుకయున్ మఱియొండు నొక్కటే
పురి పసి యొక్కటే మఱియు భూషయు నెమ్మును నొక్కటే సమ
స్తరతులు వీడి వర్తిలు బుధప్రవరేణ్యుల కన్ని యొక్కటే. ౧౯

విఘ్నేశ్వరుఁడు.

చ॥ కరములు మోడ్చి మ్రొక్కెదుఁ గంజభవాదినతున్ మహోన్నతున్
బరువగు బొజ్జవాని సులభమ్ముగు చిత్తము వాని నారికే
ళరసరసాదనాదరు నలంఘ్యపరాక్రము నాగరాజశే
ఖరు గణనాథు భక్తజనకంజదివాకరు సద్గుణాకరున్. ౨౦

---

గున్॥ ౧౦॥ చ॥ ధనమనఁ బుత్ర మిత్ర పశుదారగృహాదికమౌనె వట్టిదం । ధనమిది శాశ్వతంబె "కవితాయదిరాజ్యత ఆస్తికింపరియో । జన"మితి సూక్తిచేత బుధ సమ్మతమైన పచాద్యజంతసా । ధనమున స్నేహదంబు కవితాధనమే ధనశబ్దవాచ్యమౌ॥ ౧౧ క॥ మనుగుడుపుల ముచ్చట, లం । ఘనములఁ జెప్పికొననేల కవితాకష్టం । బునుబడితి కొన్నిదినములు । గనుక నితనికవిత కేను గౌరవ మిడుదున్॥ ౧౨॥ ఉ॥ నేను శతావధానము ననేక నృపాల సభాస్థలంబులన్ । మానుగఁ జేసి పెక్కుబహుమానములందితి శాంతి నొందితిన్ । మానసవృత్తిరోధకసమాధిని గావున నిద్దినాగురు । స్థానమటంచు సెంచెదను స్వాంతము నిశ్చల మాటదీనిచేన్॥ ౧౩॥ చ॥ "దినమున కొక్కకబ్బమును దేటగఁ జెప్పెదు వానికొక్కరాత్రిని నెడమీయఁగాఁదగునె తెంపుగ నూటిటిఁ గూర్పనోపఁడే", యనఁదగ దొక్కరే నిదురహానినిఁ బూనిన వానికే గతిన్ । మనమున స్ఫూర్తికిన్ బెఱ దినంబున వచ్చును? నూఱుపద్యముల్॥ ౧౪॥ తే.గీ॥ హద్దులేనట్టి వెంకటార్య మహిమంబు । నెన్న నామాటలకు శక్తి యెట్లు గలుగు । నంతమింతయుఁ లేనియనంతమందు । దిరిగి తుదిఁజూడ ఖగములకరయఁ దరమె॥ ౧౫॥ క॥ వియ్యంకుఁడు నాకగుటన్ । నెయ్యమునన్ జెళ్లపిళ్ల నిర్మలకుల వెం । కయ్యకుఁ గట్నంబొసఁగితిఁ । జయ్యనఁ నీపద్యమాలఁ జంద్ర గుణముగన్ । ౧౬॥ క॥ త్వరితంబుగ నీఛందము । విరచించితిఁ గాన నిందు విస్మృత దోషో । త్కరముండు దానిఁ బెద్దలు మఱచి దయారసముచేత మన్నింపఁదగున్॥ ౧౭॥ ఇట్లు,

వఝ్ఝుల నారాయణశాస్త్రి.

## లక్ష్మి.

క॥ సరసిజగేహనివాసిని,
గురుదారిద్ర్యమ్ము పగులఁ గొట్టెడిదానిన్
హరియురము శయ్యగాఁ గా
పుర మొనరుచుసిరిని మ్రొక్కఁ బోలదె యెఱుఁగన్.

## రామాయణము.

క॥ ఇనకులమునఁ బొడమియు సీ
తనుఁ గొని వన మేగి వార్థి దాఁటి తనసతిన్
గొనిన దనుజుఁ గడతేర్చి సు
ఖనిధి యయి యయోధ్య కేగుఘను మది నెంతున్. శ్రీ. శ్రీ. శ్రీ. ౧౯

ప్లవ సం॥ మార్గశీర్ష మాసమున నుర్లాము సంస్థానములోఁ జరిగిన శతావధానాష్టావధానములలోని కొన్ని పద్యములు.

## అరఁటిచెట్టునుగూర్చి.

సీ॥ కాయలు కూరకే కాక పండ్లకు నుపయోగించు నాకులు నెక్కుఁ భోజనమునకె యౌ దొప్పలు మఱియయ్యవి లేనియప్పుడు విస్తళ్ళు యయ్యె నుపచరించు దూటయు నావ నించి పచ్చడి చేసికొన నౌను దుంపయుఁ గొన్నియౌషధములకు ననుపానక్రియమున నుపకరింపఁగ దశ చెందుఁ గానఁగదళి కెన యగు,

తే॥ గీ॥ తరువు గేస్తున కిఁక లేదుధరణి నిదియు
దియ్యనీటికూపమ్ము గేదెయును గాదె
గలుగుగేస్తు లయింటి కెక్కాలమందు
బందుగులు వచ్చినను గౌరవమ్ము జరగు.

---

ఉ॥ శ్రీమహాలక్ష్మిపాలితము సేవ్యము పండితకోటికర్థి సం। ఘామర [illegible] మార్యజనతాదరణీయము శారదాపరీ। ష్కామలమణ్డపంబు నగునం దుసుధీతతియిచ్చ మెచ్చ నుర్లామున నెయ్యరారఁ? తోవరాఁదలపూవుగఁ బూను కాళికన్। నేమముతోడఁ గొల్చి మదినిల్చిన కోర్కుల నెల్ల నందియుం। తే మనవీనులందనదు తేజున రాజిలు [illegible] ముత్తెపుం। గోమల కర్ణపూరములకుం దగువానిఁగఁ జేసెనన్నచన్। బూమెలు గాఁపు వీని

వేశ్యావమానితుఁడగుపేదబ్రాహ్మణునివిచారము.

ఉ॥ ఏను జిరమ్ముసుండియును నేటిసవిరాపములందు మేటిక
ష్టాన గడించుకొను నకటా! వృథ చేసితి «నేల వచ్చితం»
చానలినాయతాక్షి నను హాస్యము చేసె నిఁకేటిజన్మ మీ
మానస మెంత చేసె నవమాన మి దెవ్వరితోడఁ జెప్పినన్. ౨

జప్తుబంట్రోతు.

మ॥ «అరెసర్కార్ హుకుమండిజల్ది» యనియత్యాలాపముల్ సేయుచున్
ద్వరతో వంటయిలున్ జొరంబడి పోయిం దాన్కన్నపాత్రమ్ము వి
షక్రురుణుండై వెలికీడ్వ గేస్తు పడ హో! సాహేబుల్ మాకుమా
కరుణన్ జెందుము రూకకై కొనుము నన్ గాపాడు మీమాటనున్. ౩

దరిద్రురాలైన తల్లి పిల్లవాని నూరార్చుట.

ఉ॥ «కోరెద వెన్నియేనియును గోరిక తేమియొనర్తుఁ దండ్రి నీ
వారయఁ జాల వింటఁ గలయట్టిదరిద్రత, పూర్వజన్మసం
స్కార మ దీదృశం బయినఁ గల్గునె సంపద లేదికేని» యం
చూరడఁ బల్కుతల్లులకు నుయ్యాల దేవ్రఁడు కల్గు లిచ్చురన్. ౪

---

సరిబుద్ధిగలాఁడలవేల్పునోజ్జ పే। మోములవాఁడితండెమనకుఁ [illegible]
గంటముల్ । నేమముదప్పకుండఁగ బలే! యిటులైతను జెప్పె నా [illegible]
చిరా తనూభవుగాఁదలిదండ్రు లీమహా। ద్రాముఁడు [illegible]
త గెల్వలీతనిన్ । శ్రీమహలక్ష్మి కొల్వనను జేకి [illegible]
డాడిగ ననేకులఁగాంచి వినోదమందు [illegible]
తమిూవెకున్ । దామరసాప్త జన్ముఁడిపుత [illegible]

[illegible]

ఉర్లాము.

భూవతాకోపినహి దృశస్సుకవిరాత్రే [illegible]
ధీపరీక్షణ విధా ప్రత్యక్షతాం నోగతా । [illegible]
యాలంబనం । సోఽయం వెంకటసత్య [illegible]
లాకేయద్వ్యాపిసస్తు నామకవయ [illegible]
చాతుర్య [illegible] నాం । [illegible]

(సమస్య) మహోదరీమారవధూర్విభాతి. పూర్తి.

శ్లో॥ శిరీషపుష్పాదపి కోమలాంగీ విశేషకాంత్యా పరిభాసమానా
ప్రపూర్ణగర్భేణ విరాజమానా మహోదరీ మారవధూర్విభాతి. ౫

ఈప్రయాణమునందలివిశేషములను తిరుపతిశాస్త్రితోచెప్పినట్లు.

సీ॥ శ్రీకాకుళము నుండిచెచ్చెరలుకులాముత్రోవనుల్లాసుసంతోషమెసఁగ
నేగితి నయ్యెడ నెల్లయుద్యోగులు గౌరవ మొంతేనిఁ గడలుకొలిపి
మొదల శతవధానము నొనర్పఁగాఁజేసి యష్టావధానమ్ము నంతమీఁదఁ
జేయించియధికసుశ్రీనొప్పపూర్వరాజులుకవులకు నిడుసూటిగబహు;

తే॥ గీ॥ మతి యొసంగించుటయ కాక మానపూర్వ
కముగ ‹‹శ్రావణపూర్ణిమ కరుగుదెండు
వార్షికము మీ కిదియ›› యంచు వారు ప్రతిన
చేసి యున్నారు వినుమోయి శ్రీపతికవి ౬

ప్లవనం॥ పుష్యమాసములో మందసా సంస్థానములోని యవధా
నమునందలి కొన్నిపద్యములు.

శ్రీరాజుగారి కుమారుఁడు పట్టదేవుగారినిగూర్చి, భుజంగప్రియాతము
శ్రియో వాస ఏష ప్రసిద్ధప్రతాపో గుణై రుత్తమైస్సంతతంభాసమానః
ఉదారప్రచారో రతీశావతారో జయే త్పట్టదేవో మహారాజపుత్రః. ౧

ధః । శోవావర్ణయితాస్తి వెంకటకవేశ్శేషం వినా మృగ్యతాం॥ ౨॥ లోకా స్సద్గుణా చాతురీముపగతా సూక్తి ప్రదా సుందరీ।సద్వృత్తా సరసా ఽసమా సమగతా సాలం క్రియా శాలినీ। లోకానన్దవిధాయినీ సుకవితా నూనం హినోత్పేక్ష్యతే। వద్రవె వెంకటసత్కవీశ్వరవరం నోచెదిదంకింభవెత్॥ ౩॥ శ్రావం శ్రావమతీవలోలుపతయా శాతావధానీం గిరం। కర్ణాకర్ణికయా విదేశ విషయాం గస్తున్న శక్తావయం, ఇత్యేతన్మనసాతురాం సుజనతాం యా తద్విధిం కారయి త్వాప్రమోదం నయ తీశ్వరో ఽవతు సదాతా మత్ర లక్ష్మ్యంబికాం॥

ఉల్లాము. చాగంటి సీతయ్యశాస్త్రి.

## ప్రభాతకాలము.

శా॥ నీరేజమ్ములు కాంతిఁ జెన్నలరె వన్నె౯ గోకముల్ గాంచె సు
శ్రీ రంజిల్లె దెసల్ నభమ్ము వెలిఁగె౯ జెన్నారి రెల్ల౯ జనుల్
సూరుల్ సూరున కర్ఘ్యముల్ విడువఁగా శుంభద్గతిన్ స్నానముల్
ప్రారంభించిరి తారకల్ జణఁగె నప్పట్లన్ బ్రభాతమ్మునన్. ౨

(సమస్య) ప్రాతః పశ్చిమపర్వతేదినమణిఃపూర్వాచలేచంద్రమాః (పూర్తి)
శ్లో॥ ధాత ర్యేరుమహీంధ్రలంఘునధియా వింధ్యాద్రిణా సర్వతో వ్యాప్తం
వ్యోమతలం, దివేతిచ నిశే త్యస్తం పరీతీతి ర్గతా
దూతే నైవ మభాషి సత్య మిత నోసత్యం "గతే వాసరే
ప్రాతః పశ్చిమపర్వతే దినమణిః పూర్వాచలే చంద్రమాః" శ్రీ. శ్రీ. శ్రీ.

ప్లవసం॥ మాఘమాసమున కిర్లంపూడివద్దనున్న తిరుమాలియను
నొక్క-పల్లెటూరికిఁ బోయినప్పు డచ్చటికరణంగారియింట వారికోరికమీఁ
ద నాశుగా రచించినకొన్నిపద్యములు.

ఆయూరికరణములోగిటినిగూర్చి.

మ॥ కలుముల్ గల్గఁగఁ జేయునింతి కిరవై కళ్యాణభూయిష్ఠమై
పలుచిత్రిమ్ముల కాకరంబయి సుసంపన్నమ్మునై దోసతోఁ
టలలిన్ బుత్రులుఁ బుత్రికల్ దగ నిగూఢంబై నయోరేటికోం
డలరాయుండు వసించుగేహముపరిభన్ దారాజిలున్వ్యాస్యమై. ౧

పరకీయాసక్తుఁడు.

సీ॥ "రాత్రి యెప్పుడు వచ్చురా దైవమా" యంచుఁ బలుమాఱు మది
ని జప మ్మొనర్చు ! నది వచ్చుపైఁ దనదైనసంకేతమ్ము చేసి చెప్పిన
టంచుఁ జింత గాంచుఁ । జింతించి యచ్చోటు చేరిసమిమ్మటఁ, గలికి
రాదే" యని కళవళించుఁ । గళవళించుచు దేని, గాంచిన "నదియే"
యఁటంచు విభ్రాంతిచే నాత్మ నెంచు,

తే॥ గీ॥ నెంచి కాకున్నఁ దత్పతి నెంచి తిట్టుఁ
దిట్టి యేమేమొ మదిఁ గోర్కె దీటుకొలుపుఁ
గలచు పాము నెఱుంగఁడు పలచుభూత
మెఱుఁగఁ డన్యాంగనాసక్తుఁ డేని జనుఁడు. ౨

## ఉపరిసురతము.

సీ॥ అతిరహస్యపుఁజోటు లరయఁగా నుంకించుధవునికన్గవ మూయఁ దలఁ
చి మఱచు। నేమాటయో చెప్ప నెదలోనఁ దలపోసి పలుకు వేఱొ
క మాట పలికికొంకు। సిగ్గేడఁ బోవునో చేటెడ కేగునో నిశ్శం
క రతికృతి నేర్పు చూపు। నెదురొత్తుల నొసంగునెడ మోదమందు
నాయొసకమ్ములేనిచో సేవగించు,
తే॥ గీ॥ ఇట్లు పలుభంగుల నటించి యిత్తుధన్వ
శివ మొకించుక డిగె నేనిఁ జెలువఁ గాంచు
సిగ్గుఁ జేటును వచియింపఁ జెల్ల దేరి
కది తమఃకారి యగుకంతునానఁ గాదె. శ్రీ ౩

శుభకృత్సం॥ మాఘమాసమున నూజవీడుసంస్థానములోని సం
పూర్ణ శతావధానములోని కొన్ని పద్యములు.

### చంపకమాల, లక్ష్మి

సిరినరవిందవాసిని వి, శేషతనూరుచిభాసమాన సుం
దరి హరిరాణి రిక్తజన, తాపరితాపనివారిణిన్ బురం
దరముఖదేవతాబ్జవద, నానతపాదసరోరుహన్ గృపా
కర నరవిందలోచనఁ ద, గన్నుతియించెద సంపదర్థినై ౧

### శార్దూలము, నిర్గుణబ్రహ్మము.

నీరూపు న్నిగమాంతపండితగతి, న్నిష్కామసేవ్యున్మహా
ధీరు న్నిర్గుణు నిర్మలు న్నిరుపముం, దేజోమయు న్భాస్వరున్
వైరాదిప్రతిబద్ధచిత్తులకు, నెన్నండేనియుంబొందఁగాఁ
జేరంగా నతిదుర్లభుం బరు మదిం, జింతింతు నశ్రాంతమున్ ౨

### మత్తేభము, ఎడ్వర్డుచక్రవర్తి.

ఘనుఁ డత్యంతకలావిదుండు రుచిరాకారుండు శాంతాత్మకుం
డనఘుండెంతయు దానశీలుఁడు సితా, స్యస్వచ్ఛవంశ్యుండు స
జ్జనమాన్యుండు సమస్తరాజమకుటీ, సంలగ్నరత్నప్రభా
కనదంఘ్రిప్రతిభాసమానుఁడయి పే, ర్గాంచెందు నెడ్వర్డిలన్ ౩

సీసము, దారిద్ర్యము.

ఎద్దానిఁగనినవాఁ డెంతయుత్కృష్టుఁడై, ననుగవ్వకైనను, బనికిరాఁడు
ఎద్దానిబాధచే, నిల్లాండ్రకునుభర్త, లకునువివాదంబు, లనుఘటించు
కామరోగాదిదు, ర్గంధిచ్ఛిదంబయి, యెయ్యదివిజ్ఞాన, మెసఁగఁజేయు
రైలుపుట్టకమున్నె, రహిఁబరదేశముల్, త్రిప్పునెయ్యదితన, దీను
సమున. ४

తే॥ గీ॥ అద్దిదారిద్య్రమనఁగ, నయ్యదియ మాశ
తావధానమ్మునకుముఖ్య మైనహేతు
విదియునిఁకమాకుదూరమై యొసఁగుఁగాక
రసికుఁడగురామచంద్రాప్ప రావుకృపను॥

ఉత్పలమాల, యౌవనము.

హీనతగాంచెనెన్నడుము, హెచ్చుగఁ దోఁచెఁగటీతటంబు స
న్మానము నేర్చెనుంబలుకు, మన్నన చూపులయందుఁదోఁచెన
న్యూనరసాతిరేకముగ, నుగ్గలికిన్ వయసంకురించు నా
లోనన చిత్తమెంతయును, లోలత కాస్పదమయ్యె భూవరా. ५

మత్తకోకిల, వార్ధక్యము.

చూపుతగ్గుట దేహదార్ఢ్యము, సున్న యౌట మనమ్మునన్
గోపమబ్బుట చిన్నికుఱ్ఱల, కుక్ హితంబులు దెల్పుటల్
"శ్రీపతీ! కరుణాకరా? ననుఁ, జేరఁబ్రోవర" యంచున
య్యాపదుద్ధరువేఁడుకొంటయు నబ్బువృద్ధతగూరిచక్. ६

సంస్థానపండితులగు శ్రీమాన్ రంగాచార్యులవారిచే వ్రాయఁబడినది.

శ్రీ శోభనాద్రిస్వామినస్సహాయోస్తు.

శ్లో॥ శోభనాచలశృంగారః శ్రీనృసింహవపుర్హరిః। సర్వదస్సర్వదాపాయాదప్పా రాయమహీభృతః॥ కృష్ణామండల మండనాయమాన నూజవీడ్డనగరాధినాథే శ్రీమదప్పా రయప్పారాయ ప్రభుతిలకపుత్రరత్నే సతతవిబుధగోష్ఠీ వినోదసహృదయ హృదయే। పుత్రమిత్ర బంధుబృందపరిధాన పరిజనపరివేష్టితే। కాణాదపాణినీయాది సకలతంత్ర పారీణ పండితమండలీ పరిశోభితే। హూణభాషావిచక్షణైరధిగతసకలకలా కౌశలై రుపాధ్యాయై ర్నిత్యబృంహితే రభినందితే। శ్రీరామచంద్రాప్ప రాయ నామని వరప

చంపకమాల మద్దిచెట్టు.

సలలితమైనకొమ్మలను జల్లనినీడను గల్గఁజేయుఁబే
శలతరమైనయాకులఁ ద్విజన్ములకున్ బొనరించుసత్కృతిన్
సలనగునట్టిపాల బలవద్రుజలన్ బెడఁబాపనోపు నీ
యిలఁగలచెట్లుమద్దికెన యే? పరికించిన నప్పరాడ్విభూ! ౭

స్రగ్ధరా నూజవీడుపురం.

విద్వద్రాజైర్మహద్భిర్ధరణిసురగణైస్తాదృశైర్భూమిపాలై
రన్యైర్ధన్యైశ్చవైశ్యైస్తదితరమనుజైశ్శీతలాక్రీడజాలైః
దివ్యైర్దీవ్యత్సరోభిర్విలసతినితరాం నూజివీడ్రాజధానీ
యామాహుస్స్థానమాఢ్యంచిరతర యశసామప్పరాయాన్వయానాం.

తేటగీతి చీపురుపుల్ల.

తిరుమణియుఁదిరుచూర్ణంబు తివిరిదాల్చు
వైష్ణవమతస్థులకునెక్కు వయుపయోగ
మెద్దియుసు దానియోగ్యత నెన్నఁదరమె
పుల్లమాత్రంబెపూచిక పుల్లభూప. ౮

---

తిశేఖరే నిజసభాభవన మలంకుర్వాణే । నృపవరానుదేశానుసారతః । తదాస్థానవిపశ్చి త్ప్రవరై రభిచోదితః । అధిగతపాణినీ యాదితంత్రః । ఆంధ్రగీర్వాణ భాషాద్వయకవితాకల్పనాకుశలః । గౌతమీసరిద్వర పరిసరవర్తి శతావధాని బిరుదాంచితః । బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రీ సభాజనసంతోష సంధాయినీం । ప్రష్టృజనాభిలషిత పరిపూరణ కుశలాం । ఆంధ్రపద్యపంచాశతం । అపిచ అతివిచిత్ర వృత్తఘటిత గైర్వాణ పద్యపంచాశతం దినత్రయపర్యాప్తేనకాలేన అనతి పరిశ్రమ భాజాప్రయత్నేన విరచయన్ సభాస్తారాన్ అమితానందసాగరసమ్మగ్నాన్ స్కుర్వాణః । అదృష్టపూర్వాం । అతివైచిత్ర్యదాత్రీం అవధాన వైచిత్రీం అభిదర్శయన్ స్వబిరుదమన్వర్థయాం చకార । తతశ్చావధాన కలాసందర్శన సంజాత సంమోదసంభరితః । సరసహృదయః । శ్రీరామచంద్రాప్పారాయః । ఏలా లవంగ జాజీ క్రముక శకలసంమేళిత నాగవల్లీపర్ణపూరప్రదానపూర్వకం రాంకవసౌవర్ణరేఖాభిరంజిత పట్టాంబరాది సహిత షోడశాధిక శతద్వయముద్రికాః పారితోషిక మకల్పయత్ ఇతి । తదవధానసమయ సంకలిత హృద్యపద్యావళిః మంజువాణీముద్రాక్షరశాలాయాం సముద్రితా విజయతేతమాం॥ శ్రీ. శ్రీ. శ్రీ.

శార్దూలవిక్రీడితం, ఎడ్వర్డుచక్రవర్తి.

శ్వేతాస్యాన్వయదీపకంనృపవరై రారాధ్యమానంముహు
ర్విక్టోర్యాకృతపూర్వపుణ్యనిచయం విజ్ఞానచింతామణిం
సచ్ఛీలాన్వయసద్గుణోజ్జ్వల దెలగ్జాండ్రాసనాథంజనా
నందంతేసమవాప్తశాసన మహో ఎడ్వర్డుభూపాలకం ౧౦

ఆటవెలఁది, పెన్సిల్.

కవితసెప్పికొనెడిఘనులకు మఱియును, గవిలివ్రాయువర్తకగణమునకుఁ
బెనిసి యుపకరించు బెఱలేఖనులకన్న, దీని నెన్నవలదె మానవేంద్ర.

శార్దూలవిక్రీడితం, శ్రీరామచంద్రప్పరావు.

శ్రీరామంహృదయేన సంతతమహో యస్సేవతేభక్తితో
యస్యాఽభాతిమతిస్సదాసుకవిరా ట్సమ్మానతేభూభృతః
యచ్చిత్తంసహజప్రచారవశతశ్శాంతం స జేజీయతాం
సీతాకాంతకృపావశాచ్చిరతరం శ్రీరామచంద్రాప్పరాట్. ౧౧

కందము. దారము

హారములుఁ గుచ్చికొనుట కు, దారములగువస్త్రములనుదగఁగుట్టుటకా
ధారమగుదారమునునే, వారేనియుమేటియనుచుఁబలుకఁగవచ్చున్.

---

సీ। ఆశుధారనుమాట లట్టిట్టు గాకుండ నూఱుపద్యము లొక్కనాఁటఁజెప్పె।సభికులందఱు మహాశ్చర్యంబునందఁగాఁగోరిన వృత్తముల్ కూర్పినర్చె। నొనరనేర్చినదాని నొప్పగించినరీతి నష్టప్రకల్పనలమరఁజేసె।ఔర? జ్ఞాపకశక్తి? సహహా? యేమనవచ్చుననఁగ నూటిని దుదనర్పెచదివె॥ తే॥ గీ॥ రహిని శ్రీరామచంద్రప్ప రాయవిభుని। మందిరంబున దొరలు నానందమంద। శంకలేకను వెంకటశాస్త్రిఘనుఁడు। మేలుభగవంతుఁడైనను మెచ్చుననఁగ॥ సీ॥ ఆంధ్రగీర్వాణంబు లందెల్లవృత్తముల్ రవలు కెంపులుగాఁగ రాల్చిపోసె। వరుసగాఁదాఁజేయు వర్ణనలందున నింపుసొంపులను వర్షింపఁజేసె। సమయమబ్బినచోట శాస్త్రప్రమాణముల్ నూర్లకొలందిగ మార్చిపోసె। సభికుల హృదయాంబుజంబులనానందవార్ధిలోఁదేల్చి దెప్పలుగఁజేసె॥ తే॥గీ॥ వారువారనువారను వర్ణనలను। కోరి వేఁడినయట్టుల కుమ్మరించె। శంకలేకను వెంకటశాస్త్రిఘనుఁడు। మేలుభగవంతుఁడైనను మెచ్చుననఁగ॥ సీ॥ చెప్పనా? యీతని శాస్త్రవిజ్ఞానంబు మిసిమివన్నెలఁజిల్కుప

జలధరమాలా, భారతయుద్ధం.

భీష్మద్రోణప్రభృతిపిశితాశనాన్యా,మశ్వత్థామాకదనకలాఢ్యకర్ణః
పాంచాలైఃపుత్రైర్ఋజుతరచారిత్రైస్త్రై,ర్యుద్ధ్వాప్రాప్తాఃపరిభవమన్యైస్సానేకం.

ఉత్సాహ, పకోడి

సెనగపిండియుల్లిపాయ చిన్నిమిర్పకాయలుం
జొనిపియందునల్లమింత చొనిపిముద్దచేసియున్
అనలతప్తమైననేతి యందువైచివేచినం
జనుఁబకోడియనెడుపేరఁ జక్కనైనఖాద్యమై. ౧౫

ప్రహర్షిణీ, వేంకటేశ్వరః.

సేవేహంతిరుపతి వేంకటేశ్వరంతం, శ్రీవాణీధవముఖ నిర్జరాభివంద్యం
శ్రీశైలాధిలసిత పార్శ్వభాగముద్యత్, తేజస్కంకలియుగ దైవతంజనానాం.

సుగంధి, చంపకపుష్పము.

చంపకమ్ముభాసిలుం బ్రశస్తమైనశోభచే
నింపుపుట్టఁజేయుచున్ మహీశుపూలతోఁటలో
లంపటంబుగాదుభృంగ రాజిదీనియందు నీ
కంపు దానికింపుగామిఁ గంపమానచిత్తమై. ౧౬

వాతోర్మీ, కాముకః.

ద్రష్టవ్యేష్టేస్వసతీమానసేఽలం, దుష్టేఽకీర్త్యాం పరిసరంత్యామతీవ
శంకాంనాప్నో త్యథయద్యప్యభవేద్వా, కామీస్వర్గంసురతం వీక్షమాణః.

---

వీఁడిగాదె । వ్రాయనా? యీతని వాక్యమాధుర్యంబు కండచక్కెర పానకంబుగాదె । మెచ్చనా! యీతని మేల్కవితాకన్నె మించిరాజులవలపించుఁగాదె। పొగడనా? యీతని పూర్ణాశుధారను రంగుమీఱినపాలపొంగుకాదె॥ తే॥ గీ॥ ఇట్టిప్రాజ్ఞులచేత హా! యేమిచెప్ప । నష్టెసభికులనెల్లఁదాఁ గట్టివైచె । శంకలేకను వేంకటశాస్త్రిఘనుఁడు । మేలుభగవంతుఁడైనను మెచ్చుననఁగ.

Raja's High School
Nuzvid, 22-2-03.

B. BHAGAVANTA ROW,
DRAWING MASTER.

ఉత్పలమాల, ఉగాది.

కాలనుగ్రుచ్చుకొన్న మొలు గ్రీష్మసదీర్ఘనంగ బట్టలన్
మేలిమిఁగట్టుకొంగ నెలపింగరణంబుల యొప్పునందలోఁ
బోలఁగనేర్చు వస్తువును భూమిని కోకిల [illegible]
కాలము నందు జీవనము గానిది యెంతయో [illegible] మున్నదో.

శార్దూలము, సస్యము.

శ్రీరంజిల్లెడి లంకయాకుఁగొని [illegible] బోళ్ళప్రాయంగి పి
నారూఢమ్ముగ సున్నముం బూనిపి యం తత్త్వమ్ము సొక్కింతయో
తే రంజించియు బిల్వపత్రములనం దెక్కించియాచూర్ణమున్
పారంబీల్చుటకన్న వేఱుగలదే యానందము గ్రీష్మనా.

సీసము, హూణకాంత.

మంచుడాలును జూచి యించుమించుగ నవ్వు, మేని తళ్ళిగి మిటుమిట్లు
[illegible] నము నందొక వింత బె
డఁగు దెల్పు । తిలకశూన్యంబయ్యు [illegible] సమ్మోహము, నిష్కళంకాబ్జు
ని నేరమెంచ । అత్యంతమృదులమ్ములై యొప్పు పల్కులు, వినువారి
వీనుల విందుగాఁగ.

తే॥ గీ॥ భర్తృసంగృహీత బాహాయై చల్లని
గాలికై షికారుగా సుమాళ
మైనరీతి రాఁగ నరసితి నొక హూణ
కాంత, దానిచెలువు కనులవిందు. ౨౧

సీసము, నూజవీడు.

ఎచ్చోటఁ జూచిన నింపుమీఱెడి రాజసౌధమ్ము లెన్నులు సంచునించు
నెయ్యెడఁ గనుఁగొన్న నెలపు నించెడి మంచియశ్వముల్కానులకు హా
ళి నొసఁగు । నేచక్కి నీక్షింప రాచబిడ్డల షికార్సారటుల్ గను వారి
నూరఁ జేయు। నేవంకఁ గనినఁ బారావారపర్యాయములు తటాకము
లు పెన్నుదము నించు,

తే॥ గీ॥ నెచటఁజూచినఁ బెంకుటిండ్లెచటఁ గన్నఁ
బూలతోఁటలు మదికి మేల్ పాళిఁ బెంచు
నూజివీడుపురంబది రాజధాని
యప్పరాయాన్వయజులైన యధిపతులకు. ౨౨

చంపకమాల, కవిత్వము.

సరసతచక్కఁగానెఱుఁగుసజ్జనులన్ ముదమందఁ జేయుచున్
విరసులవంకఁబోక పృథివీతలమొల్లెడ స్వానువర్తులన్
దిరుగఁగఁజేయుచున్ నృపుల తేజము శాశ్వతమైనఫక్కిమై
వఱలఁగఁ జేయుసత్కవితవంటికళల్ మఱియొందుఁగల్గునే. ౨౩

శార్దూలవిక్రీడితము, పట్టుదల.

ఎంతేద్రవ్యమువమ్మొనర్చుటకు లో నింతేనిశంకింప రా
వంతన్ ధర్మమధర్మమంచుమదిలో నాలోచనంజేయ ర
త్యంతంబాత్మజుఁడంచు దమ్ముఁడనుచుం దారంచునెడ్లంచునన్
బంతంబున్ గనువారుచూడరిలఁ గోపంబొందుదక్కన్ నృపా. ౨౪

కందము, జూదము.

వ్యసనములన్నిఁటికన్నను, బసగలయదిజూదమగును బాండవులిద్దా
నసిచెడియడవిపాలై, వసమరిరనివినమె దీని వలవదుతవులన్. ౨౫

కందము తేలు.

తనసహజగుణముకతనన్ బనిగొనియెద్దానినేని పడగుట్టెడి తే
లునకున్ ఖలునకుభేదము, గనుఁగొనిననొకింతయేనిఁ గనుపడదునృపా.

శార్దూలవిక్రీడితము, బైసికిల్.

నీరుంగోరదుగడ్డినడ్గదొకకొన్నే నుల్వేఁన్వేఁడ దే
వారేనెక్కినఁగ్రిందఁ ద్రోయదొకఁడు న్బజ్జన్భటుంఠుంట చే
కూరంగావలదెందు బైసికిలునకుం గోపంబొకింతేనిలే
దారా! వాజికిసాటియైనయిది విశ్వామిత్రసృష్టంబొకో. ౨౭

మౌక్తికమాలా, గుర్రపునవారు.

వేగవశేనపరిచలతివాహే, చిత్రవిచిత్రైర్మృదుగతిభేదైః
తద్గతపుంసోభవతిహిసామ్యం, వ్యస్తవిలాసానుగతతరుణ్యాః. ౨౮

కందము, తమలపాకు,

కడుతెలుపుగలిగియెంతయు నిసువును వెడలుపునుగలిగినిగనిగమైఁజొ
ప్పడుతమలపాకుభోజన, మడరిన్నపై లేకయున్న నదిభోజనమే. ౨౯

శార్దూలవిక్రీడితం ఎడ్వర్డుపట్టాభిషేకః

త్రావన్కూరునృపాలకోఽపిచమహీశూరాధిపో హైదరా
బాదాపట్టణసార్వభౌమ యవన శ్చాన్యేపిభూపాలకాః
యస్యాసన్కరదా స్సభాతి నితరామెడ్వర్డుభూపాలకో
విక్టోర్యాకృతపూర్వపుణ్యవిభవః పట్టాభిషేకోత్సవే. 30

ఉత్పలమాల ఆంజనేయులు

వారిధిదాఁటినావు బలవంతులరక్కసులన్ జయించి శ్రీ
భూరమణీసుతన్ గని విభుండగురాము నిక్షేమవార్త నిం
పారఁగఁదెల్పినావు జగదాద్యతమౌఁగ [illegible]
ధీరనుతా! కపీం [illegible]
[illegible]

ఆబాల్యమునసుండి యర్థ [illegible]
మనకపౌన్నారన కనయమ్ము విద్యకై పలుపాట్లుపడిమీఁద [illegible]
యాపయిఁగోర్టున కరుదెంచిపట్టాను [illegible] చేయు
నేర్పుసంపాదించి నీతిబాహ్యుఁడుగాక న్యాయరీతినెవంగున్యాయవాది
తే॥ గీ॥ పేరుఘృతకోశసామ్యమ్ము గూర దింక
నూరకజమీనుదారుల కుబ్బానర్చి
వ్యాజ్యములువేయుమనెడి కపటమతులకు
న్యాయవాదిత్వమేరీతి సార్థకమగు. 32

శార్దూలము శ్రీరంగాయప్పారావుగారు.

చంగత్కీర్తి విరాజమానుఁడు కలాసామ్రాజ్యధౌరంధరీ
భంగీసంగి మహానుభావుఁడు కృపాపారంగతుం డన్నదా
నాంగంబుల్పలుసత్రముల్నిలిపె నే యాధ్యుం డతండొప్పశ్రీ
రంగాప్రావభిధానుఁడుత్తమకవి వరిష్ఠాభిధేయాఖ్యుఁడై. 33

### సీసము స్నానపు రేవు.

పాసిబట్టలనువిప్పి తడిబట్టలనుగట్టు పేరటాండ్రొకవంక సొంపునింప
సిగ్గువిడోవతుల్ నేర్పుమైనుదికెడి వర్ణిసంఘమ్మొక్క వంకఁజెలఁగ
“నాకిమ్మురిక్తుఁడ నాకి” మ్మనుచునీరుకాసు బాపలును నొక్కఁటఁజెలంగ
నాభరణాములనపహరింపఁగఁ జూచుపశ్యతోహరు లొక్క ప్రక్కఁదనర

తే. గీ॥ తీర్థములయందు రేవులెం తేనెసంగుఁ
గనెడి వారల కెంతయుఁ గనులపండు
వగుచు శ్రీయప్పరాయవంశాబ్ధిచంద్ర
యఖిలకవిగేయ రామచంద్రాప్పరాయ. ౩౪

### శార్దూలవిక్రీడితం ఆశీర్వచనం.

శ్రీరాజత్సుతరాజితో విజయతాం శ్రీరామచంద్రాప్పరా
ట్సద్ధత్తేరపివార్షికైః కవివరా గచ్ఛంతు మోదం భృశం
తద్దీవ్యత్సదసి ప్రవృత్తమిదమప్యాస్తాం వధానం చిరం
యేనాత్యంతముదం సుధీసముదయో యాతుం చ బోభూయతే. ౩౫

శోభకృత్సం॥ వైశాఖమాసములో తోట్లవల్లూరు సంస్థానములోని యవధానములోని కొన్ని పద్యములు.

### అవధానస్థలము.

క॥ బంగాళాతోటను ముద్దు ముంగోలుప శతావధానముఁ జేయించెన్
సంగతమగుగతిఁగవులు, ప్పొంగఁగ శ్రీ భాష్యకారభూపతి బళిరే. ౧

### వల్లూరి గోపాలుఁడు.

మ॥ వరముల్ భక్తులకెల్ల వేళనిడు శ్రీవల్లూరిగోపాలకుం
డు రహిన్ బ్రోవుత బమ్మదేవరకులాఢ్యున్ భాష్యకారాధిపున్
గుణసాగరు సర్వలోకహితుఁ జంగత్ప్రాభవోపేతు భా
స్వద్వల్లూరిపురార్థపాలకు యశస్సత్యప్రభాభాసురున్. ౨

పట్టాభిషేకమునుగూర్చి.

సీ॥ అన్నతోఁబోరాడి యున్నికోరుటలును విడిగి [illegible]
గాంచి। బహుసంపదలతోడ భవనిపీఠమ్ముఁ [illegible]
మున।మాధవమాసాన మంత్రి పురోహిత [illegible]
షమెసఁగ। బత్నియుఁదానును బ్రిజతోడఁ [illegible]
సుశోభిదలిర్ప;

తే॥ గీ॥ ప్రజలకెల్లను గన్నులపండువయ్యె
జూపరులకెల్ల మిక్కిలిసంతసమయ్యె
బండితులకెల్ల మనముఁబ్రేమ మయ్యె
భాసురంబయ్యె నల్లూరిపట్టణంబు.

పట్టసవీరభద్రః, స్రగ్ధరా.

యోవాపితపోర్ధ్వరేఖాభూజితికు విరళివస్త్వదధారావళిభాలో
యోవై తూర్ణంచ కారప్ర [illegible]
[illegible]
దక్షుద్రోవీరభద్రో [illegible]

శోభకృత్సం॥ జ్యేష్ఠమాసమున మరల నేలూరులో జరగిన యష్టా
వధానములోని కొన్ని పద్యములు.

హయగ్రీవః, స్రగ్ధరా.

శ్రీమంతం సర్వవిద్యావిహరణ వసతిం వాజివక్త్రం మహాంతం
విద్వద్భిర్నమ్యమానం దురితవనహరం దుష్టరక్షోపహారం
త్వాంగతాం కారుణ్యపూర్ణం సకలభువనసంరక్షణే బద్ధదీక్షం
భక్త్యాబద్ధాంజలిస్సన్ శుభవిభవకృతే నౌమిలోకైకనాథం

ఆయాహియాహి, యనుశ్లోకమునకు తెలుఁగు.

చ॥ జనకజ! రమ్మిటుల్ చనుము సాధ్వి నగస్త్యనిభామఁజూచి పై
వినుచుము రావణాదులను వేచినసంగతి నిర్భయమ్ముగా,
వననిధిగట్టుముచ్చట రవంతయుఁ దెల్పకు మాపెదాని మిం
గిన మునినాథుభార్యసుమి ముగ్ధరొ? నీకెఱుఁగంగఁ జెప్పితిన్

నారికేళః, రథోద్ధతగతిః.

కుజేష్వతితరంఫలానిదధతే, ఫలేతు జలమప్యలం ప్రసరతి
అనేకవిధయాకరో త్యుపకృతిం, తతోలసతు నారికేళపదపః. ౩

పద్మినీలక్షణము.

క॥ తెలుపగుచీరలుగట్టున్, సలుపున్ బతిభక్తి మిగుల సద్గుణగరిమన్
బొలుచున్ స్త్రీజనమునఘున్, దిలకంబై యొప్పుఁబద్మినీభామభువిన్.

శ్రీ. శ్రీ. శ్రీ.

క్రోధిసం॥ పుష్యములో నూజివీడులో జరిగిన అష్టావధానము లోని కొన్ని పద్యములు.

జపాన్ రష్యాయుద్ధము, రథోద్ధతావృత్తము.

వర్తతేఖలు జపానుభూపతే, రష్యకాననిపతేరపి ప్రియై
సంయుగోఽయమసమానకక్షయా, వృద్ధిరస్తు జపానుభూపతేః

(సమస్య) అల్పాచమాన మరవిందముఖీచకార (పూర్తి)

భర్తుర్గృతీవవిటశేఖరతాంప్రియాతే తత్రైవచిత్తమనఘం సతతంచకృత్వా
తస్మిన్ కదాచిదభిగచ్ఛతికోపభంగ్యా ఽనల్పాచమానమరవిందముఖీచకార.

---

సుమారు రెండుసంవత్సరములక్రిందట నియ్యెడ సంపూర్ణ శతావధానము నొనర్చిన బ్ర॥ శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి శతావధానిగారు, ప్రతివత్సరము నిచ్చటికి వచ్చుచుండుట కలదు. ఈసంవత్సరము వారే పుష్య శు ౮ శుక్రవారమునాఁడు వినోదముగా నొక యష్టావధానము నిచ్చుట నొనర్చిరి. అష్టావధానమనఁగా * * * * అని వారే దీనికిట్టిలక్షణమును పురాతనుల వాడుకంబట్టి రచించియున్నారు.

1. ఇందులోఁ గావ్యపాఠమునకుఁగా నొక బాలకునిచే రఘువంశములో॥ శ్లో॥ అథవేలా సమాసన్నశైలరంధ్రానునాదినా, స్వరేణోవాచ భగవాన్ పరిభూతార్ణవధ్వనిః॥ అనుశ్లోకము చదువఁబడఁగా నర్థము చెప్పఁబడినది. 2. పురాణమునకుఁగా భాగవతములో పరీక్షిజ్జనన మొకరిచేఁ జదువఁబడఁగా దానికిఁ జక్కఁగా నర్థము చెప్పఁబడినది.

## లోలస్త్రీ.

చ॥ తనవయసెల్లఁబోవుటయుఁ దద్దయుడస్సిన మేనిచాయకున్
గొనముఘటింపనెంచి తనకున్ గలసొమ్ములు లేనిసొమ్ములున్
బనిగొనిదాల్చి ప్రాయమున భాసిలువారల మోహపెట్టఁగాఁ
గను మదిఁదృప్తిఁగాంచను సుఖమ్మున లోలఁ త్యజించుటొప్పగున్. 3

## ప్రకృతసభ.

శా॥ సారాచారులు పండితోత్తములు విశ్వస్తప్రియులా భూపులున్
ధీరుల్ పూర్ణకలాప్రవీణులును వర్ధిష్ణుల్ సముద్యోగులున్
శ్రీరంజిల్లఁగ నెల్లచోట్లఁ దగఁబొల్చున్నేఁటికచ్చేరి య
ప్పారావారగభీరుఁడైన మనయప్పారావుగారామునన్. ౪

(సమస్య) వటబీజములంతలేసి వనితకుచమ్ముల్.

క॥ చటులాక్షివయసుముదురన్ [illegible] యో
విటః కొబ్బరిబొండాల్ గా, వఁట బీజములంతలేసి వనితకుచమ్ముల్. శ్రీ. శ్రీ.

---

3. నిషిద్ధాక్షరికి నొకయనుష్టుపు చెప్పఁబడినది. (శ్రీదేవిని గుఱించి,—శ్రీదా గోదాచ, నఃపూజ్యా, మాబా, మాం, ప్రేమతోఽవభో, త్వంనీపగా, సదా, హ్రీంధీ భీమద్రూఘా, ప్రికాస్తిదా). 4. లోకవిషయములకుఁగా నెవరేయేసంగతి ముచ్చటించిననుతదనుగుణముగా మాటలాడఁబడినది. 5. వ్యస్తాక్షరికి నొక సంస్కృతశ్లోకమీఁబడినది. (ఇతోబపిఽః పంచ పరాంచిఖాని, ప్రత్యంచితానిస్యురితోంతరిద్ధం, జ్ఞొపాధికేభ్యో నిరుపాధిభోగ్యే, ప్రత్యాహరద్వైత్రవరం వ్రిజామి,) దీనిలో నొక యక్షరమును దప్పక చిగురున వినిపింపఁబడినది. 6. చతురంగ మొకరితోఁ జక్కఁగానాడుటయేకాక కట్టుటకుఁగూడ సిద్ధముచేయఁబడినది. 7. పుష్పములప్పుడప్పుడువైవఁగా నయ్యవి 17 అనిచెప్పఁబడినది, కాని వేసినవారు 18 యనియనిరి. ఈప ద్వైషమ్య మవివక్షితముగనుక దానివిషయమై వివేకులకంతగాఁ జర్చింప వలసియుండదు. 8. కవిత్వము 10 మందికి సంస్కృతాంధ్రములలో రచింపఁబడినది. అందులో నొకసమస్యగూడ పూర్తిచేయఁబడినది. ఆయాపద్యములే యిందుముందుదాహరిం

సమస్య, సుధేఽసుధేఽవాఽరివధాత్సురాణాం —పూర్తి.

శ్లో॥ అయంహరిశ్చందరిసుతః కలావాన్, మృతోభవత్సర్పవిషాభిఘాతాత్
పునస్సజీవం విరచయ్యశీఘ్రం సుధేఽసుధేఽవాఽరివధాత్సురాణాం.

పరాభవసం॥ మాఘబహుళములో నూజివీడులోనే శ్రీవానమామల జియ్యంగారి సన్నిధిని జరగిన సంపూర్ణశతావధానమునఁ గొన్ని.

ఆస్వామింగూర్చిన మంగళము.

"ఏమోయి నెప్పుదేవుఁడెవ రెచ్చట నుండు" నటంచు వేదవి
ద్గామణు లెవ్వనిం దెలియఁగాగమకింతురొ యట్టిదేవుఁడే
యీమెయి నుద్భవిల్లెనని యెల్లరు నెప్పెడి వానమామల
స్వామి యె తోడు మాకు వెలివ న్ననిలే దవధానపూర్తికిన్. ౧

స్రగ్ధరా, శ్రీరామచంద్రప్పారావుగారు,

శ్రీమాన్ ధీమాన్ కలావాన్ గుణనికరనిధి స్సాధుసంతానశాలీ
దాతా నేతా వినీతో విబుధవదరజోభూషితాగారవ్రాతః
రాజాఽనాదిప్రసిద్ధో వ్యవరిగతమహైశ్వర్యగర్వోఽనపాయో
దీర్ఘాయుః పుత్రిపౌత్రై శ్చిరమవతుమహీంరామచంద్రాప్పరాయః ౨

స్వార్థపరత, చంపకమాల.

సుకృతము దుష్కృత మ్మనుచుఁ జూడఁగనీ దిసుమంత యేని యె
ట్టికృతులు సేయుటందును గడిందిమగంటిమిఁ జూపుచుండు నిం
దకు జడియంగనీయదు సదా ధనతత్పరతాపిశాచి, దీ
నికిఁ గలదుర్గుణంబులు గణింపఁగ రావు బహూక్తు లేటికిన్. 3

---

పఁబడుచున్నవి. అందఱి మంచిచెడ్డలను గుణగ్రహణపారీణులే గుఱితింప నర్హులుగాన నీవిషయము నింతతో విరమించుచున్నాను.

నూజవీడు,
13-1-05.

ఇట్లు,
R. R. APPA ROW.

వరవరముని వసంతతిలకమ్.

శ్రీవైష్ణవప్రవరసన్మతతత్త్వవేదీ
తోతాద్రినాథపదసారసచంచరీకః
జ్ఞానీ మహా న్మునిజనై రపిపూజ్యమాన
స్సోఽయం ముని ర్వరవరశ్శరణం మమాస్తు. ౪

ఆలంకారికః, మత్తమయూరమ్.

తత్త్వద్వస్తూ న్యాత్మనిబుధ్వా నిజబుధ్యా
చిత్రంమార్గం స్వాద్యరసానాం ప్రతిపన్నః
రమ్యం వ్యంగ్యం కల్పయమానః కవికృత్యే
కర్తుః ప్రజ్ఞాం భూషణిక స్సంపిత నోతి. ౫

విదేశవస్తుత్యాగము, చంపకమాల.

ఇతరుల దేశమందలి మహీయము లై తగువస్తు [illegible]
చి తనదు దేశమందు [illegible]
గతి [illegible]
గతి నొనరించిన మనకు [illegible]

హంసపరమహంసశ్లేషః, మౌక్తికమాలా.

శుద్ధతయా మానసపరిరోధా, ద్ధంస సమానో భవతిహ హంసః
యద్వచనాని శ్రవసి నిధాయ, ప్రీతిమనంతాం [illegible] ౭

స్త్రీవిద్యా, శార్దూలవిక్రీడితమ్.

విద్యాభ్యాసవశేన నీతిరుదయ త్యాచార ఉజ్జృంభతే
సాధ్వీనాం చరితైర్మతిః ప్రయతతే తన్మార్గ మాలంబితుం
ఆదాయవ్యయయోః క్రమం విలిఖితుం శక్తాచ కాంతా భవే
త్తస్మాత్ స్త్రీషు కలాకదాపి నకరో త్యేవాపకారం బుధాః ౮

వ్యాసః, వాతోర్మీ.

వ్యాసోవక్తానీ నిగమానాం విభేత్తా, దాసీకాంతః కురువంశప్రతిష్ఠా
సూత్రౌఘానాంకవిరాసీన్మహాత్మా, వృత్తంచిత్రంభజమానాహిసంతః.

వేదః, శార్దూలవిక్రీడితమ్.

పూర్వార్ధం పఠతాంతు కర్మనిచయే ష్వాసక్తిరుజ్జృంభతే
వాక్శుద్ధిం భజతే నివాసమయతే తేజోముఖేబ్రాహ్మణం
అర్ధజ్ఞానవివేకశూన్యహృదయో హ్యాలంబతే యోగ్యతా
మన్యార్ధం పఠతాంతు ముక్తివనితా వామాంకమారోహతి, ౧౦

జ్యౌతిషం, ఆర్యా.

ఆకాశవర్తమానా, గ్రహాః ప్రమాణంహి యస్య శాస్త్రస్య
తచ్ఛాస్త్రరత్నమేత, న్నేత్రం లోకస్య కేవలాంధస్య. ౧౧

తిరుపతివేంకటేశ్వరస్య ప్రకృతకవిభ్యాంశ్లేషః, ప్రహర్షిణీ.

సేవేహం తిరుపతివేంకటేశ్వరంతం బ్రహ్మోయద్గురురభవన్మహానుభావః
లక్ష్మీర్యత్ప్రియతరుణీప్రసిద్ధశీలా, నిత్యంయస్తిరుపతినాకృతానుషంగః

సేవకవృత్తి, చంపకమాల.

వృతిగననెంచినన్ సమయమీయదు సౌఖ్యముమాటటుండఁగాఁ
జతురిమగల్గువాఁడయినఁ జాతురి లేదనిపింపఁజేయు స
న్మత మగువర్తనంబు గల మానిసికేనియు లోటు తెచ్చు మం
చితనమడంగఁజేయుఁ గద? సేవకవృత్తి మదెట్టివారికిన్. ౧౩

నూపురః, స్రగ్ధరా.

రత్నైః ప్రత్నైర్విచిత్రై రనుపమఘృణిభిర్మండితైః ఖండితాన్యై
స్సంయుక్తః కాంతిశాలీ ఘలఘలితరవః కామినీపాదలంబీ
నాట్యాదౌ కింకిణీభి స్సమమనుకరణం తద్ధ్వనే రాదధానో
వ్యస్తానాం కామినీనాం ముద మపి వితర న్నూపురో భాతు లోకే

స్వామికిరీటః, శార్దూలవిక్రీడితమ్.

రత్నై ర్యత్నతరై ర్విచిత్రఘృణిభి ర్నానావిధై రంచితో
మౌళిస్థో జయతి స్వయం మణిమయ శ్రీశేషశాయి ప్రభోః
యత్కాంత్యా విజితో రవిః ఖపదవీ మాలంబతే లజ్జయా
యద్దీప్త్యాతు పలాయతేఽంధతమసం భక్తాంతరస్థాయినా. ౧౫

### మోటార్కారు, మత్తేభము.

లలిఁబాశ్చాత్యులబుద్ధికల్మిఁ గడుహేలాగాములౌ వారు మి
క్కిలిగాఁ దాముపయోగము న్బఱపఁగాఁ గీర్తింపఁగా నేఁడి బై
సిక్కిలుకన్న జ్జన మెక్కుడెక్కఁదగుఫక్కి న్నైౖలువేగంబు జా
డలతోఁ బోయెడియంత్రరాజ మది మోటార్కారు సామాన్యమే.

### రంగనాథః, భుజంగప్రయాతమ్.

కవేరాత్మజా తీరవాసం మహాంతం
సదాపూజితం రావణ స్యానుజేన
నిరాధారభూతాన్ జనాన్ పాలయంతం
ముదా రంగనాథం భజామోఽర్థసిద్ధ్యై. ౧౭

### రంగనాథః, మత్తకోకిలా.

రంగనాయక మాశ్రియేగుణరంగ మంగజసుందరం
మంగళాస్పద మంఘ్రిసంభవగంగ మద్యు[illegible]
సంగహీనజనానుషంగ[illegible]
సంగతం సతతం శ్రియా రుచిభృంగ[illegible]

### కీచకశ్లేష, ఉత్పలమాల.

పాచకుఁడైనభీముఁడు సెబానని సజ్జనులెల్ల మెచ్చఁగాఁ
గీచకమట్లుగాఁ బ్రిబలుకీచకుని న్వధించె న్నటాలున
"న్నీచకృతుల్ పొసర్చునవినీతుల కెల్లర కిట్టి శాస్తి[illegible]
కోచము లేదు కల్గునిదిగోఁ గనుఁగొం" డని తెల్పుకై వడిన్[illegible]

---

శ్రీ పేరుందేవీసమేత శ్రీదేవాధిరాజస్వామి నేనమః,

శ్రీమతేరామానుజాయనమః

శ్రీవానాచలరామానుజయతీంద్రగురవేనమః

శ్లో॥ సదా తనోతు మంగళం సవానశైలయోగిరా । ట్సమస్త లోకకాంక్షిత స్వపాదపద్మదర్శనః । వదంతి యస్యమందిరం రమాగృహం నటద్రమం । సమస్తలోకమానితం సరోజయుక్తదీర్ఘికం॥ ౧॥ మధురకవినామభాజం । వానాచలయోగిరాజమనసుం తం। మానవకేసరినామా నమామి దాసోహ మన్వహం భక్త్యా॥ ౨॥ వందామ

చెన్నపురి, స్రగ్ధరా; ప్రతీపాలంకారః

చెన్నాఖ్యారాజధానీ విలసతిసితరాం సాగరస్యానుతీరం
రాకాచంద్రోదయాస్యై ర్గజగతిభి రలం కామినీనాం సమూహైః
ఆకాశాగ్రప్రచుంబి ప్రవిమలవిలస త్సౌధరాజై ర్ధరాజైః
కాంతాదేహానుకారి ప్రతతివితతిభి ర్భాసురోద్యానభాగైః ౨౦

గుఱ్ఱపుసవారు మత్తకోకిల.

కాలిడెక్కలతాఁకుచే వడిగాఁ బరాగము రేఁగఁగా
హేలగాఁ జను వారువమ్ములనెక్కి యింపుఘటింపఁగా
గాలితో సమమైనవైళముగాఁగ వేడుకతోడ వా
హ్యాళికేగెడి వారిఁజూడఁగ హాళిపుట్టకమానునే. ౨౧

నూజివీడుచెఱువు, రథోద్ధతా.

శోణితస్యసదృశేనవారిణా, పర్వతోపమ విశాల సేతునా
నూజివీడునగరాంతికే సరో, రాజతే సకలజీవజీవనమ్. ౨౨

కాంచీవరదరాజః, శార్దూలవిక్రీడితమ్.

కాంచీపట్టణవాసినం గుణఖనిం కందర్పరమ్యాకృతిమ్
నాభిస్థోరుమణి ప్రభాకరచితస్వావాసదేవాలయమ్
వేధోయాగసమిద్ధసంస్కృతవపాగంధోజ్జ్వలోష్ఠం పరం
దేవీనాథ ముమాసతీపతినుతం దేవం శ్రియైసంశ్రయే. ౨౩

---

హావిబుధ బృందానతాంఘ్రియుగవందారుదుష్కృతిహరం । కుందాభదంత మరవిందా
ననం శ్రితసుమందారభూరుహావరం। స్కందాదిసన్నుత ముకుందాంఘ్రి భక్తిరుచి సందా
యిమానసతలం భేదాభిదాదిమతవాదాపనుత్తిపరవానాద్రిలక్ష్మణమునిం॥ ౩॥ ప్రత్య
స్తద్వ్యయతత్త్వసారసరణీసంచారబద్ధాదర । శ్రీమత్సౌమ్యవరాష్ట్రదిగ్గజవరేష్వాద్య
సనాథస్థితః। వానాద్రీశకృపాఝురీజలనిధిః కారుణ్యపూర్ణో నిశం। శ్రీవానాద్రి కలిన్న
లక్ష్మణముని ర్జేజీయతాం సంతతం। ౪॥ శ్రీవానాద్రికలిన్నలక్ష్మణమునేః ప్రఖ్యాత
విద్వజ్జుషి । శ్రీమచ్ఛ్రీపతి వేంకటేశవిబుధా విద్వచ్ఛిరోభూషణౌ । గీర్వాణాంధ్రక
లాకవిత్వరచనా చాతుర్యలీలాగృహా।లోకేఽదృష్టచరంసదస్యకురుతాం చిత్రావధా
నక్రమం॥ ౫॥ శ్రీరామచంద్రాహ్వయభూపతీశ, సంచోదనా ద్వేంకటశ్రీపతిభ్యాం।

హంససూర్యయోశ్శ్లేషః, శిఖరిణీ

సరోజైస్సంబంధం వ్రజతి భజతే సత్పథగతిం
సదా ప్రీత్యాధత్తే కుసుమశరసూనుం తమసఘుం
పదం రక్తం ధత్తే సుధృగుపకృతిం చాపి తనుతే
తతో హంసో నూనం భవతి ఖలుహంసో యతిపతిః

గ్రామోఫోను, మందాక్రాంతా.

యేయేగానప్రకలితధియో యత్ర గీతాని గాతే
యాయాగానప్రకలితధియో యత్రి [illegible] గాతే
తేషాం తాసాం ధ్వనిముపగతో భేద [illegible]
గ్రామోఫోనో రచయతి తమానంద [illegible]

రథః, ఉపేంద్రవజ్రా. ఉల్లే[illegible]
పికాం రసాలాగ ఇతి భ్రమంతి, సురా [illegible]
జనాస్సువర్ణాద్రి రితిభ్రమంతి [illegible]

ఆయ[illegible]
ఉంగరేఖ [illegible]
రింపలేరు । [illegible]
నవాల్పట్టలేను । కష్టపెట్టి [illegible]
తతామరయలేను,

---

కృతానిపద్యాని శతావధానం విలోక్యకౌతూహల [illegible]
నాగిరిలక్ష్మణముని స్సర్వజ్ఞచింతామణి । శ్రీరామాను
రకః। వేదాన్తాదిమసర్వతంత్ర చతురో యస్సా[illegible]
నాగ్విహృతయే సైషా [illegible]
నేకాన్యహం। పద్యాని [illegible]
కవివాగ్వి జృంభణరుచిరీతియూ[illegible] । [illegible]
గంపినా ఉలంబయే। ౧॥ పూర్వం భోజవిశ
శేషో భూ ద్భవభూతిరన్యకవిరా ట్ఛ్రితాళి।

తే॥ గీ॥ ఒకులఁ బోషించుకొొఱకుఁ గాకుండవలెను
భాగ్య మిదియంతయును స్వానుభవముకొఱకె
యనుచుఁ దెలియంగనేర రయ్యయ్యొ? కొంత
మందిరాజులు వారి నేమనఁగవచ్చు. ౨౭

సులోచనము, ఉత్సాహ.

మసలితనము చేత నేత్రములకుఁ దెరలుగప్పినన్
పసిగఁ గన్పడంగఁగాచసంస్కృత మగుయంత్రమున్
బూసఁగఁదాల్చి దానికల్మిఁబొత్తముల్ పఠింతు రిం
పెసఁగ నవసరంబు గల్గవృద్ధపండితౌఘముల్. ౨౮

విశిష్టాద్వైతసిద్ధాంతః, మందాక్రాంతా.

భక్తిర్ముఖ్యా నిగమవిహితే కర్మజాలేసిరాస్థా
సర్వత్ర శ్రీహరిపదసరోజాతబద్ధా ప్రపత్తిః
స్వస్వస్వత్వ స్వగుణవిషయా బుద్ధి రర్చా సమగ్రా
లోకే రామానుజమత మిదం సర్వత స్సుప్రసిద్ధం. ౨౯

అద్వైతం, ఉపజాతిః.

మృషాప్రపంచ స్స్వయమేవ చాత్మా, సమస్తవస్తుష్వపిచాత్మనైక్యం
వదంతి యచ్ఛంకరపాదగుప్తా, స్సమగ్రిమద్వైతమిదంయతీంద్రాః 30

---

నృపతివ్యూహం జరీజృంభితా। మన్యే శ్రీపతి వేంకటేశ విబుధాభిఖ్యాం వహంతావితి॥౯॥ ఇమౌకవీపూర్వకవీంద్రతుల్యౌ। వితీరితుం నాల మహం కదాపి। ఇమౌతు దేవాంధ్రభాషా ప్రవీణౌ। శుభంకరౌ తత్కృతాంధ్ర పద్యం॥ ౧౦॥ శ్రీమచ్ఛ్రీపతి వేంకటేశ కవిరాణ్ణా సావధానక్రమం। శ్రోతుం వీక్షితు మేకఏవ ఫణిరాట్ ఛక్తోహి చక్షుశ్రవాః శ్లాఘానూచి నిజోత్తమాంగచలనం కర్తుం సహస్రానన। స్సోప్యేవేతి విదామ హేంకువలయే నాన్యోస్తి నద్వాపరః॥ ౧౧॥ కింబహునా॥ శ్రీమచ్ఛ్రీపతి వేంకటేశ కవితా మాధుర్యభుక్తేః పరం। ద్రాక్షాక్షారసమాభవ న్మధుసుధామాధుర్య శూన్యాత్మకం। అశ్రాంతేక్షపరాన రాస్సమభవన్ మోచారసాస్వాదనే। పీయూషే జనితంచ భేషజమతి ర్దేవాసురాపేక్షితే॥ ౧౨॥ సన్మానసాంబురుహచింతితపద్మజేశ। న్సార్యాప్త విష్ణుపద సేవన లాలసాత్మా। భూయాదభీష్ట ఫలదస్సభికాగ్రిగణ్య। విద్వద్గణస్య గగనాచలరాజహం

మంత్రులయవ్యక్తత, సీసము.

యశమెట్టిదో యపయశమనట్టిదో, యించుకేనియులోన నెఱుఁగలేరు
కార్యమెట్టిదొకో యకార్యంబదెట్టిదో, యర్థపరిసక్తిచే నరయలేరు
ద్రోహమెట్టిదియొ యద్రోహంబదెట్టిదో, కార్యప్రసక్తిచేఁ గాంచలేరు
ఉచితమెట్టిదియో యనుచితంబదెట్టిదో, యైశ్వర్యమదమునుచే నరయలేరు
తే॥ గీ॥ కల్లకృత్యములను బన్ని కానుకొఱకు
గుల్లసేతురు రాజుఁ గోటలెల్ల
వారిననేల యట్టిది వానులకును
జన వెనఁగుచున్న రాజుల ననఁగవలయు.

ఆర్బతునాటుక్షౌర

ఉద్యోగములు చేసి యూళ్లెల్లఁ
కొంత । భూములన్నిఁటినమ్మి పా
మదికొంత । వ్యవసాయ...
టిరొకు ...
ద్రవ్యంబుకొం...
తే॥ గీ। దేశదేశము...
యార్జనము చేసికొ...
ఆరుబతునాటు హరి...
క్షౌరమున కీడువచ్చెడి

---

స॥ ౧౩॥ చిరంతనోక్తిమాళియుగ్మతత్త్వ -
జార్యయోగినః । కృపాకటాక్షవీక్షయా చిర...
రామచంద్రయప్పరా కే॥ ౧౪॥ శ్రీవానాద్రియతీశాజ్ఞా -
నృసింహావిదుషా శ్లాఘాపూర్వకపత్రికా॥ ౧౫॥ పరాభ-
భృగోర్దినే శతావధానంకలితం సభాయాం ఖాద్రియో
గద్య. శ్రీనూజివీడాఖ్యపత్తనే శ్రీమత్తోతాద్రి రామానుజం
జిగుంభితేసదసి శ్రీమద్రాజాధిరాజ శ్రీరామచంద్రప్పారావుః
మహీపాలవర్యేణ ప్రచోదితాభ్యాం శ్రీపతి వేంకటేశాఖ్య క

గర్వముగలవాఁడు గాడిద, మత్తకోకిల.

మానవుం డెవఁడేనియుం దనమానసమ్మున గర్వముల్
బూనినం దన కెంత తెల్వియుఁబోల్పు గెల్పును గల్గినం
గాని వానిని గాడ్దెయం చనఁగావలె న్మదిఁగొంక కే
వాని కైనను గర్వమన్నదివంచనల్ ఘటియింపదే. ౩౩

ద్రౌపదీకృష్ణానద్యోశ్శ్లేషః, మణిమాలా,

సద్వర్తనశీలాంసాధ్వీమమలాంగీం। నీరేరుహవక్త్రాంహంసేంద్రగతింతాం
కోకస్తనభారాంకూర్మప్రపదాంశ్రీ। కృష్ణాంకమలాభాంమనుతేకిలకృష్ణా.

ద్వైతమతము, మత్తకోకిల.

జీవుఁడున్ మఱియాత్మయు న్వెసఁజేరుటన్న హుళక్కి యా
దేవుఁ డుండెడిచోటికిన్ దమదేహమే చను దివ్యమై
యీవసుంధర యెల్ల నిత్యమనేకులుందురు జీవు లీ
త్రోవ ద్వైతమతమ్మునం గలత్రోవ పండితమాన్యముల్. ౩౪

విదూషకః, స్రగ్ధరా.

స్రగ్ధారీ దండధారీ వివిధవసనయుక్చోళధారీ వికారీ
సంచారీ హాస్యకారీ కుటిలతరవచో భాష్యకారానుకారీ
దూరీభూతోచితోక్తి ర్వినయవిరహితో నామధారి ద్విజాతీ
రాజ్ఞా మత్యంతమిత్రం రహసి విజయతే దూషకోయం విపూర్వః ౩౫

ధానకవితాచాతుర్య సందర్శన సంతత సంజనితసమ్మోద భరితేన శ్రీమద్వానాద్రికలి
ఘ్నలక్ష్మణయతీంద్రాజ్ఞానుసారిణా శ్రీమత్తత్సన్నిధి శ్రీకార్యదర్శి విబుధవర్యేణ శ్రీమ
ద్వీరలతాకులపయః పారావారరాకాశశాంకేన స్వస్తికరహస్తిగిరిమస్తకతలస్వస్తరు శ్రీ
పెరుందేవీసమేత శ్రీదేవాధిరాజచరణ సరసీరుహాలాంఛిత శ్రీమత్కాంచీపురనివాస రసి
కేన లక్ష్మీనృసింహాచార్యకవినా ప్రకటితా లిఖితా పఠితా ప్రదత్తా చేయం శ్లాఘాపుర
స్కృతిపత్రికా విలసతు తరాంసమ్మదే,

రాజద్రోహము: చంపకమాల.

క్రమముగ నాఁడునాఁటికి విగవ్వకునేనియుఁ జేయి సాచు రా
జ్యమునకు హానిఁజేయుఁ గడునద్భుతగోప్యకృతుల్ పొనర్చును
త్తములకు భారమౌఁ దుదకుఁదాఁజెడి పోవును దిన్నయింటివా
సములనులెక్క పెట్టునృపసత్త్వము వంచకుఁడెంత మన్ననే. ౩౭

రాజభక్తిః పంచచామరః

నృపస్యసత్కృపావశా దభూన్మమాస్యజీవనం
తతోఽస్యసేవనం సదాకరోమి జీవనావధి
ఇతిస్మయస్తనోతి చింతనం సదాసదాత్మకం
సఏవ రాజభక్తిమాన్వరం నతస్య నశ్యతి. ౩౮

స్వదేశాభిమానము, శార్దూలము.

సొమ్మున్వమ్మొనరింపఁబోకుఁ [illegible]
[illegible]
సమ్మానంబును జూపిరేని మనదేశస్థుల్ [illegible]
రిమ్మార్గమ్ము పరిత్యజింపకెటులే నీదేశముం బ్రో[illegible]

వర్షాకాలః, మంధాక్రాంత[illegible]

మేఘా విద్యుత్కనకరుచిభి ర్భాసమానా అభూవ[illegible]
వర్షాకాలో విలసతి తరాం నీరగర్జన్నదీకః
సర్వేపూర్ణా గిరిఝరవశా దాతటాంతం తటాకా
జాయాపత్యో స్సమజని సుఖం సంతతాశ్లేషజన్య. ౪౦

దారిద్ర్యమేమంచిదియనుట, మత్తేభము.

పరమేదో యిహమేదో మాన్యులెవరో వి్రఖ్యాతినా నెట్టిదో
యెఱుఁగన్వచ్చును భక్తిహెచ్చుహరిపై నింతిం తనర్రానిద్దే
కరమబ్బుం దయ, హింసయున్న వెఱవంగాఁజేయు దారిద్ర్యమే
పరమాధారః సమస్తసద్గుణములం బ్రాపింపఁగాఁజేయుటన్. ౪౧

జడ వెనుక నుండుటకుఁ గారణము, మాలిని.

పలువురు! గనరంచున్ భామకుం వెన్కఁగూడన్
గలుగుసిరియుంచున్ గంటక మ్ముండదంచున్
గలికిచెయిదులందున్ నాట్యముం జేతునంచున్
దలఁచి నిలిచె నౌరా! తన్వికిన్ వేణివెన్కన్, ౪౨

సభా, ఇంద్రవజ్రా.

విద్వత్ప్రకాండై ర్నృపులాధినాథై। ర్విద్యార్థియతీంద్రై ర్విశ్చరకీర్తికామైః
సభావిభాతి శ్రియమాదధానా। వరా చతుర్వర్ణవిరాజమానా. ౪౩

కామినీగర్హణం. మందాక్రాంతా.

సంసారస్య ప్రబలకలుషాపారకూపస్య హేతు
ర్మోహాంధస్య ప్రచలితధియః కామినీలోకస్య మృత్యుః
జన్మాగారం ప్రతిపద మసత్యోక్తివాచాలతాయాః
కంఠేపాశః పురుషవితతేః కామినీ కేన సృష్టా. ౪౪

చెదపురుఁగు, శార్దూలము.

శ్రీమంతం బగునట్టి గేహమునకున్ జేట్పాటు వాటించు నెం
తే మేలై తగు నట్టిపుస్తకముల స్నిర్భిన్నముల్ సేయు న
త్యామోదం బొడఁగూర్చు వస్తువుల నత్యల్పంపుఁగాలంబులో
నే మాపున్ గద! వ్రమి యన్పురు వజుండేలాగు సృష్టించెనో. ౪౫

అచ్చతెలుఁగు, ఆటవెలఁది; వేణుగోపాలుఁడు.

వ్రేవెలందు లెపుడు వేవేలుగొలువంగఁ । బిల్లగ్రోవి నల్లనల్లనూఁదు
కొనుచు వేడ్కమీఱఁగను నాటలాడెడి । గొల్లపిల్లవానిఁగొల్తు మేము.

సంస్కృతభాషోపయోగః, పృథ్వీ

చతుర్నిగమసంగతా న్యఖిలధర్మమర్మాణిచ
ప్రకర్తు మనఘాం ధియం దిశతి తత్త్వదర్థోదయాత్
సువర్వజనభారతీ సకలధర్మసంబోధినీ
న కస్య ముదమాతనో త్యఖిలవేదవేదాంగభూః ౪౬

రాజనీతి, వసంతతిలక.

దీనాంధపంగుషు దయాం కలయేత రాజ్యే
వృద్ధిర్న యేత కరమార్యనుతం నిరాశః
విద్వత్కవీంద్రకృత సత్కృతిరత్నజాల
మంగీకరోతు నృపతి ర్యదికీర్తి మిచ్ఛేత్. ౨౭

సేతుబంధనం, శాలినీ.

తంపౌలస్త్యం!హంతుకామస్సరామ, స్సేతుంచక్రేసాగరస్యాంతరాళే
తద్ద్వారాదారాపహర్తారమేనం హత్వాయోధ్యాంప్రాపభూయోపికీశైః.

ద్రౌపదీవస్త్రాపహరణమ్—స్రగ్ధరా.

పాంచాలీ మేకవేణీంసదసినరపశు ర్వస్త్ర ఆకృష్య మూర్ఖో
దౌష్ట్యం!చక్రే తతస్సా "హర మురహర మే వ్యాపదం దీనబంధో"
ఏవం చక్రే నుతిం శ్రీ హరి రపి కరుణాసాగర [illegible]
క్షౌమా న్యన్యాని దత్వా [illegible]
[illegible]

స్వామీశ్రీమాన్ జియ్యర్నాథో! [illegible]
వానాద్రీట్పాదాబ్జాసక్తో! గేయశ్శిష్యై రస్యై ర్యాన్యైః శ్రీ. ౨౯

శ్రీ వానమామలాష్టావధానము.

(ఇంద్రేణసహ పరికృతయతీంద్రస్య సామ్యమ్ శార్దూలవృత్తమ్.)

సర్వైస్సేవ్యతమో బుధైస్సమధిక శ్రీదృక్సహస్రాంచితో
రాజా దివ్యనదీ సరోభవశతై స్సంపూజిత శ్శ్రీపతిః
దీవ్యద్దివ్యసుదృగ్గణై స్సతత మష్యామోది తాభ్యంతర
స్సోయం గోపురనాయకో విజయతాం రామానుజార్యోయతిః. ౧

చంద్రునిమణితోఁ బోల్చుట, మందాక్రాంతా.

మందాక్రాంతస్సురపతిదిశాపర్వతస్యాగ్రభాగం
దేశందేశం సరసకిరణచ్ఛాయ శుభ్రం వితన్వన్
నీకేజాక్షీ ప్రియజనసమాయోగ సంధానచేట
శ్చందోభాతి క్లమహరకరో వ్యోమపేటీమణిస్సన్. ౨

హరిశ్చంద్రేణసహ శ్రీరామచంద్రాప్పరాయస్య సామ్యమ్, స్రగ్ధరా.

విశ్వామిత్రాయ దత్వా సకలమపిధనం సత్యవాక్యప్రతిజ్ఞాం
నానాకష్టానుభూతిం దధదపి భువి యః పాలయామాస రాజా
సోయంరాజాగుణాఢ్యో భవతు బత హరిశ్చంద్రభూపాలవర్యో
యత్కించి త్కష్టశూన్యం పరిచరతిబుతం రామచంద్రాప్పరాయః.

ప్లవంగసం॥ చైత్రములో ఖాసింకోట సంస్థానములో నొకయష్టావధానము జరగెను గాని రికార్డు ప్రకృతము తటస్థింపదయ్యె.

ప్లవంగసం॥ మార్గశిర బహుళములో బెజవాడలో ఆకెళ్ల వెంకయ్య కోవెలమూడి రామయ్యగార్లు చేయించిన శతాష్టావధానములలోఁ గొన్ని

పరికృతపండితుల స్థితి, మాలిని.

నృపతిజనసమూహే రాజ్యహీనే కవీంద్రా
విమల తరయశస్కాః పండితా శ్శాస్త్రవిత్తాః
భృతకధనవశేన ప్రాప్తకుక్షిప్రచారాః
కథమపి నగరేషు ప్రాయశః పర్యటంతి.

వసంతఋతువు.

శా॥ కూయం జొచ్చెను గోకిలప్రతతి కూకూరావమొప్పన్ జగ
ద్గేయంబై తగుపల్లవప్రతతిచే దీప్తమ్ములయ్యెం దరుల్
మేయం జొచ్చెఁ జకోరదంపతులు మేల్మిన్ వెన్నెలల్, మారుఁడున్
డాయన్ జొచ్చెను బాంధభామినుల నాడంబంబుతో నామనిన్. ౨

కోవెలమూడి రామయ్యగారప్పుడున్నరీతి.

సీ॥ చలువఁ జేసినయట్టివలువ మూపున నుండి పకుమ్ముపై జీరువాఱు
చుండ। నాజానులంబంబులైన కరమ్ములు కోటుజేబులలోనఁ గొమరు
మిగుల। నాకాశమునకునై యభిముఖంబగు నాననంబు దా నాలో
చనంబు దెలుప। నంతగా నాభరణాడంబరము లేమి నెగడునిగర్వంబు
నీటుదెలుప,

తే॥ గీ॥ కవులు నుతియింపఁదగిన లక్షణములొప్ప
నేఁటిసభ నెంతయేనియు నీటుమెఱసె
నలరు కోవెలమూడి వంశాభ్రమునకుఁ
గోవెలయొనాఁగ రామయ కుతుకమలర. ౩

ప్రకృత హిందూదేశస్థితి.

ఉ॥ భూపతులందు రాజ్యమునఁ బొత్తిగ భక్తి నశింపఁజొచ్చె లో
లోపల రాజులెల్లరకు లోచన యెక్కువ కాఁదొడంగె "లో
కాపకృతుల్ పొనర్పఁదగునట్టిరు హూణు" లటంచు నెల్లచో
వ్యాపకమయ్యె నీవయిని వచ్చెడిచిత్రము లెట్టివో గదా. ౪

కనకదుర్గ.

మ॥ ఘనమై యొప్పెడి యింద్రకీలమున వేడ్కల్ మీఱఁగాఁ గాపురం
బునుజేయుం దొరకొన్న దేవి చరణాంభోజాతమత్తద్విరే
ఫనికాయాయితసర్వదేవ నిచయ ప్రస్తుత్య చారిత్ర చ
క్కనిమాయమ్మ కృపాబ్ధియో కనకదుర్గా? మమ్ము రక్షింపుమా. ౫

సువర్ణముఖి, కాళహస్తీశ్వరుఁడు.

సీ॥ ఏనదీజలము నొక్కింతేని గ్రోలినఁ బతితులెల్లరును బావనతఁగాంత్రు।
ఏదేవుపాదంబులెంతేని సేవించి తిన్నండు భక్తి సందీప్తుఁడయ్యె। నేనదీ
స్నానంబు నెనసి బోగపుఁగన్నెలిరువురు ముక్తికేఁదెఱవులైరి। ఏదేవుమ
హిమంబునెఱిఁగి తావ్యాళంబు మునులు గాంచఁగలేని మోదమందె,

తే॥ గీ॥ అట్టినది యట్టిదేవుఁడు నట్టిదేవి
యట్టిపట్టణమును భువియందెకాను
స్వర్గపాతాళములనేని దుర్గమంబు
కావునను దాని "దక్షిణకాశి" యంద్రు.

## సూర్యోదయము.

సీ॥ వృక్షపంక్తులమీఁద విరివిగాఁదగు నవశ్యాయమెల్లను రూపుమా
యుచుండఁ। జెట్లమీఁదను గూళ్లజీబులోనుండుకాకములు కాకారవ
క్రమముదెలుప। సచ్ఛాత్రులగుచు ద్విజప్రకాండమ్ములు స్నానార్థమై
సరస్తటులుచేర। సభిసారికాంగన లటునిటువంచబంగాళమై తమ
యిండ్లకడకుఁ జేర.

తే॥ గీ॥ కలఁగితేరెకు నీరంబువలెన కటికి
చీఁకటులు విచ్చిపోవఁగఁ జేసుచుండెఁ
బ్రాగ్దిశాభామినీ ఫాలభాగమందు
నలరు బొట్టన రవి యుదయాద్రికడకు. ౭

## నల్లి.

క॥ ఉల్లాసమెంత కల్గిన, నల్లీ? నీవున్నయెడల నరునకు నిద్రా
భ్యుల్లసనంబది సున్నయె, తల్లిగలుగువేశ్యఁ దగులుతసుఁణుసుఖగతిన్.

(గులాబి)

చ॥ పలుచనిరేకులన్ సొబగు పొల్పడునాకృతియున్ బరీమళం
బొలసెడి రీతియున్ సకలమున్నది నీకొకలోపమున్నదే
లలితగులాబిపుష్పమ? విలాసము నెల్లను డిందఁజేయుముం
డులు భవదీయమాలతఁ గడున్ వికృతిన్ గలిగింపకుండినన్. ౯

సమస్య—కవిగాంచునె పగఁటియుండుఁ గవికులతిలకా.

క॥ అవిశేషంబగుగతి జం, తువులు దివారాత్రములు గనుంగొన నేర్చున్
రవియునిన నడలునలఘూ,కవిగాంచునె పగఁటియుండుఁ గవికులతిలకా.

(సమస్య) అంగము లేనివాఁడు తనయాలిని గూడి సుఖించె నెట్లనో

ఉ॥ „భంగము వచ్చె నోహర? కృపాకర? మత్పతి దోషి కాఁడు పే
ర్మిం గరుణింపవే నుపశమింపదు నాపరితాప" మన్న నో
జాంగనకై హరుండు కరుణాకరుఁడై వరమిచ్చె మీఁద న
య్యంగము లేనివాఁడు తనయాలిని గూడి సుఖించె నెట్లనో. ౧౧

ప్లవంగసం॥ పుష్యబహుళమములో చెన్నపట్టణమున ప్రొఫెసరు రంగాచార్యుల వారింగూర్చియు, సంస్కృతపుఇనస్పెక్టరు ఆర్. కృష్ణమాచార్యులు వారింగుఱించియు నాశుగాఁ జెప్పినవి.

శ్లో॥ విద్వత్తైవ సుదుర్లభా యది భవేత్తే నిస్స్వతాదూషితా
స్తాదృక్షా అపి గర్వపర్వత శిరస్సంచారి పంచాననాః
కిం తేషాంధనసంచయేన భవతాం సర్వంచ సంపన్న మ
ప్యేకోపాపినదోష ఇత్యహమహో రంగార్యరంఘేముదం. శ్రీ.

---

TRUE COPY.

TRIPLICANE.
25th January 1908.

I have some knowledge of Pandit Satavadhani Challapilla Venkata Sastri's poetic composition in Telugu, and consider them to be of high merit. They indicate an extraordinary command of both Telugu and Sanskrit; and their linguistic accuracy and easy flow are quite striking. His power of appreciating and enjoying true poetry is also noteworthy, and it is indeed this power which has made him the poet that he [illegible] and accurate knowledge of Telugu and Sanskrit, combined with his power of producing as well as appreciating good poetry, ought to make him a very worthy and useful teacher of Telugu in Colleges where that language and its literature are taught. He is both rational and critical, and is in no way an old-fationed Pandit.

(Sd) M. RANGACHARIYAR.
*Proffessor of Sanskrit and comparative Philology*
*Presidency College*
*MADRAS.*

I am sincerely glad to record my impressions of M. R. Ry Venkata Sastrulu. I have read some of his published works with no less profit than pleasure. This morning he came to see me and I have spent over three hours with him, during which he recited to me a great many from his large store of verses still in M. S. form. They markedly display his versatile powers. He is one of three or four of his abilities I have come across these many years. Great as are his prodigious memory and the spontaniety of his extempore versification, which many others have admiringly testified to, what I specially value is his extensive, profound and accurate scholarship in Sanskrit and Telugu. Such is his vast and varied learning in both these languages, so lucid, simple and chaste is his style

శ్లో॥ గైర్వాణ్యాఅపి గౌరవం కవివరై రేవంపురా సంచితం
భోహయాణా అపితత్కలాకలనత స్సంప్రాప్త గర్వా బుధాః
హాణ్యేవ విశేషగౌరవమితి వ్యర్థామతి స్త్యజ్యతా
మిత్యేవం ప్రథయత్యయం ద్వితయమపి శ్రీకృష్ణమూర్త్యగ్రణీః. ౧

శ్లో॥ అభ్యస్తా భవతా సితాననకలా గీర్వాణభాషా తతశ్శా
బ్దం శాస్త్రి మధాన్య దేత దితరై రాలంబితుం శక్యతే
శాంతి ర్హ్యాణకలార్జనంకిల పరశ్రేయస్సహాత్వం కథంలబ్ధం
కృష్ణసుధీమణే నఖలు తన్నామ్నః ఫలం శ్రీహరేః. ౨

---

and so studded is his poetry with striking and, sparkling gems of wit and fancy, that if his lot had fallen on olden days, and Macaenas of those days would have eagerly taken him into his patronage. What is now open to him and the like of him is only one of the higher panditships in our Colleges and they are but few. By his mastery of Sanscrit as a foundation for his Teulgu learning, he will be quite an acquisition in the best of our Colleges. He is, besides, young and vigorous enough (humanly speaking) to put in a service of over twenty years I heartily wish he would have an early chance and a successful one.

Lakeside,
Kilpauk.
26th January 1908.

(Sd.) P. Ananda Charyulu,
*High Court Vakil.*

Office of the Telugu Translator to Government,
Madras.
27th January 1908.

Tirupati Venkateswara Kavulu, are twin-poets of a high order, well known in the Telugu Districts, for their ready, off-hand intelligent and superior compositions in Telugu and Sanskrit poetry. Their works are not a few and they display the rare merit of appreciation of what real poetry is. Besides they are Satāvadhānies, not as generally recognised by courtesy, by their actually tested exhibitions of their powers.

I have asked the Junior Pandit Venkateswarulu to teach an imaginary class in Amuktamalyada and Sringara Naishadamu, two of the great classical works in Telugu. He has satisfied me by giving critical notes to the class on modern lines, bearing on all important points—Grammar, prosody, rhetoric, allusions, &c.,

ప్లవంగ సం॥ పుష్య బ ౧౨ శుక్రవారం రాజమండ్రి కాలేజిలో జరగిన యష్టావధానములోఁ గొన్ని,

సభ, చంపకమాల.

పలువురు పండితోత్తములు పావనకీర్తులు సుప్రసిద్ధు లు
జ్జ్వల మతులైన టీచరులు సజ్జనులైన తదస్యులున్ దగన్
నలుగడలన్ జెలంగఁగ ఘనంబగు రాజమహేంద్రిపట్టణ
స్థలవిల సత్కలాలయము తద్దయునొప్పె సభావిభాసియై. ౧

వందేమాతరమునకు సంబంధించిన ప్రసిద్ధులు.

శా॥ శ్రీమంతుండగు పాలునన్ దిలకు వాసిన్ బొల్చురాయుండు ను
ద్దామంబా తమదేశ దుస్థితికిఁ జితంబొంది దేశంబు తా
నేమార్కిన్ దెలివొంద కష్టముల కొక్కింతేని సందీక ను
క్షేమంబందును యట్టిసద్విధుల లోఁజింతింతు రశ్రాంతమున్.

సమస్య-మందారముఁ జూడనెంతురె ఘనంబగునట్టి గులాబిముందరన్.

ఉ॥ ధీరతగల్గి చక్కనగు తెల్వియుఁ దేటయుఁబొల్చి మేల్మి బం
గారము రీతిగాఁ గవిత కల్పనచేసెడివార లుండ శు
ష్కారుతకోక్తులన్ గొనఁగ నొప్పుదురే సుకవీంద్రు లెందు మం
దారముఁ జూడనెంతురె ఘనంబగునట్టి గులాబిముందరన్.

---

within the prescribed time. Any college may be of its aquisition of him.

S. Rungaiah Chetty.

I have much pleasure to state that the bearer Satavadhanam Venkata Sastrulu Garu of Masulipatam is a well-known Telugu scholar. His poetical productions are good and his smoothflowing verses have won my admiration. This combined with his knowledge of Sanskrit makes him perhaps the best fitted to occupy a Telugu pandit's post in first grade colleges.

R. Krishnamachariar,
*Sub-asst Inspector of Sanskrit Schools.*
*MADRAS.*

Puraswakam
28th January 1908

సం। తసమీడేరని కారణంబునను నేత్రదీతిగా లేఖపైఁ। బొసఁగఁగ బంపెదరంచు వ్రాసితిమి సమ్మోదంబుగాఁ బంపుఁడీ॥ ఉ॥ మత్తకో॥ తామొనర్చిన నూజివీటిశతావధానము చూడఁగా। నేమనంబున సంతసంబు జనించెఁగాని మతోక్కచో। నోమహాత్మకులార సందియముండె దానిని దీర్తురం।చేము వ్రాసితిమద్ది యిచ్చటనెంచఁ బోకుఁడు వేరుగఁ॥

* * * * * *

కం॥ ఈవిధివ్రాసితిమంచని। భావంబునఁ గోపపడక బాలిశగతిమా। చేవ్రాయఁబడిన దీనను। నేవిధమగు తప్పులున్న నెంచకుఁడుదయఁ॥ ౮॥ గీ॥ మీరుజాబునువ్రాయు గుంటూరుజిల్ల। లోనఁగల వినుకొండ తాలూకయందు। వణలునీపూరు పోష్టు ముప్పాళ్లకనిన। మానుగాఁజేరును శతావధానులార?॥ ౯॥ కం॥ ఈకమ్మవారిశరత్కా। రీకపుబహుళంబునను విదియదినమునమా। చేకడఁగి వ్రాయఁబడియెను। గైకొనుఁడీ దీనిఁదాము గవివరులారా?॥ అనేకనమస్కారములు. చిత్తగించవలయును.

ఇట్లువిధేయులు.

గోపాలుని హనుమంతరావు. }<br>
పోతరాజు నరసింహము. } అష్టావధానులు.

శ్రీ * * * వెంకటశాస్త్రి గారికి.

అయ్యా? మీరంపించిన శ్రవణానందమందినది. దీనియందలి కవితాశైలియుఁ గథాసందర్భముగ లోకోత్తులం గూర్చుటయును మిగులమనోహరములుగ నున్నవి. "శ్లో॥ సాకవితా సావనితా యస్యాస్స్మరణేనదశ నేనాపి। కవిహృదయం విటహృదయం సరళం తరళంచ సత్వరంభవతి"॥ యను వచనార్థము ననుసరించియున్నది.

* * * * *

ఇట్లు,

పెదవేమలిపోస్టు. }<br>
విశాఖపట్నంజిల్లా. } శ్రీరాజా, కాకర్లపూడి నారాయణ గజపతిరాజు బహాదరుగారు, మురపాక.

సీ॥ శ్రీకాళికాంఘ్రి నాళీకమేధీర చిత్తాగార సంచారచారుతరము। అతులశతావధానాతి చాతురి యేబుధాధిపులకు వెన్నయారగింపు। నృపసభోపన్యాస నియతవైదుషి యేమహాకవీశ్వరులకు నాటపట్టు। నూతనగ్రంథ నిర్మాతృత్వజలధి కేఘునపండితులబుద్ధి కాలినడక॥ గీ॥ ఆలదివాకరచెళ్లపిళ్లాన్వయములు। కెవరియుదయంబు రత్నదీపవరమట్టి। ప్రథితతిరుపతి వేంకటేశ్వర కవీంద్ర। చంద్రులార? భవత్పదాబ్జములకడకు॥

కం॥ వరగుంటుపల్లి కులశే। ఖరుఁడగు గోపాలకృష్ణకవినగు నే వి। స్ఫురితవినతు లొ నఁగూరిచి। గురువిజ్ఞాపన మొనర్తుఁ గూరిమివినుఁడీ॥౧॥ కం॥ ఇట సౌఖ్య మచట యుష్మ। త్పటువిభవానంద భోగవైభవములవి। స్ఫుటముగ వ్రాయంగల రొ। క్కటనాపైఁగ లుగు కూర్మిఁగవివరులారా॥ ౩॥ మ॥ భవనీయోజ్జ్వల వాక్చమత్కృతిరస ప్రాగల్భ్యసం దర్భసం। భవశృంగారవిలాస భావకలనా ప్రాచుర్య నిర్దుష్టమౌ। శ్రవణానందము నాకునం పుఁడుకళాచంచన్మనీషావిశే। షవిహారుల్త్తమ రీయభీప్సిత మొగిన్సాఫల్యముం జేయుఁడీ॥ మ॥ గురులో శంకరులో విరించనులొ నాకుస్థానరాజన్యులో। శరసంభూతులొ యంచు ధీరజనులాశ్చర్యంబునొందంగ భా। స్వరవిజ్ఞాన శతావధాన కలనాచాతుర్య ముంజూపిహా। ర్షరసాంభోనిధిఁ దేల్చి తీఱుమిము నిచ్చల్నెన్నఁగా శక్యమే॥౪॥ గీ॥ అరయ గుంటూరు డిస్ట్రిక్టు నరసరావు। పేటతాలూక కొమ్మాలపాటిపోష్టు। చెన్నపల్లిగ్రామా రమిాస్థితిగ నాకు। నుత్తరముఁ బంపుఁ డీరలత్యుత్సుకముగ॥ ౫॥

చెన్నుపల్లి. 21—11—07 } ఇట్లువిధేయుఁడు, గుంటుపల్లి గోపాలకృష్ణయ్య.

ఉ॥ లాలిత శ్రీనివాసను [illegible] నర్మతిశ్వరో [illegible] మైన యుత్సవ ము [illegible] దేఁ జూచెనే। శ్లో [illegible] ఖిలమహోటి మహాకవీంద్రు లిక్కాలము నందు లేరని సగర్వముగన్ వచియింతు నెల్లెడన్॥ ౧॥ చ॥ తిరుపతి వేంక టేశ్వరసుధీమణులష్టశతావధాన వా। గ్ఝర పరితోష లీకృతిని సత్కృతులద్భుత మొందఁ దెల్గుగా। విరచనఁజేసి శాశ్వతప్ర విశ్రుతకీర్తి నిగొన్న సత్కవీ। శ్వరులనుతింతు సంతత విశారదులంచుఁ దలంచి నేర్పుగన్॥ ౨॥ ఉ॥ శ్రీయుత పేటి శావథవిశేషమునన్ గుణమాచునుండె నా। కాయము, పూర్ణమైన సుముఖత్వముగాంచి భవత్సుదర్శన। న్యాయము దీర్పుకొందు నిఁక బ్రహ్మకులాంబుధి పూర్ణచంద్ర విద్యా। యుత సర్వసద్గుణా మహాబలధీబల వేంకటేశ్వరా!

నాయుని శంభులింగం.

శ్రీరమాభామినీ చిత్తాంబుజోద్భవ భాస్కరపదపద్మ భక్తులార। భూవలయస్థిత బుధరాజకవిరాజ వందిత పత్కంజ వంతులార। రతిమనోహర శరీరసమాన మహిమా యుతవిమల సుకుమార తనువులార। అవ్యుత దిక్స్థూహాధవళ [illegible] కంధి మగ్నులార॥ తే॥ గీ॥ మానసస్మరణ విహతపాపులార। శివదివాకర చెళ్లపిళ్లవరవంశ। సాగర మృగాంకులార నీచక్షున్నులార। వరతిరుపతి వేంకటకవి వర్యులార॥ ౧॥ వరవ ర్ణిమువంశ భవుం। దరయఁగ నారాయణకవి వగు నేమాకున్। గరములు మోడ్చియ

విన్నప। ము రచింతుఁ వేడ్క మీఱబుధవరులారా॥ ౨॥ మ॥ * * * *
శ్రీవణానందము పంపుడయ్యాదయతో । శ్రావ్యంబు గావ్యంబొగిన్ * * *

వట్టెము నారాయణము.

చం॥ తిరుపతివేంకటేశకవి ధీరవరేణ్యుల సద్గుణాఢ్యులన్ । సరసజనాగ్రగణ్యులన్ గమలజాతకులాంబుధి శర్వరీశులన్। బరమకృపాళులన్ సకలపండితముఖ్యులఁ గొల్తులక్షణా । పరిణయమున్ గృపామతినిబంపుటకై నిరతంబుమిమ్ములన్॥ ౧॥ కం॥ ధరవిధిసర్వము నొకనికి । నరయంగల్పింపజాలఁ డదియే మొకొ మీ। కిరువురికినిట్టి చతురత।కరమొప్పఁగఁజేసెఁ బ్రజ్ఞగనుపఱచుటకై॥ ౨॥ తే॥ గీ॥ మిమ్ముసరిఁబోలు సుకవులీమేదినీత। లమ్మునందునలేరు నిజమ్ముగాను । కవులు కవులన మీరలే కవులుగాక। కవులనెడి నామమిడినంతఁ గవులగుదురె॥ ౩॥ తే॥ గీ॥ నాతరమె మీమహిమ నెంచ భూతలమున। చేతమునకును బ్రీతినిఁజేయనెంచి। వ్రాసితింతియెగాని యీపద్యములను। గానఁ గరుణింప వినుతింతు ఘనులమిమ్ము॥ ౪॥ ఇట్లువిధేయుఁడు,

రామడ్గు సీతారామశాస్త్రి.

కం॥ శ్రీతిరుపతివెంకటకవి । తాతరుణీ శంబరాహితసదృశుల మిమున్ । భూతేశకృపాపాత్రులఁజేతో మోదమునఁదలఁతు స్థిరమతితోడన్॥ ౧॥ మ॥ అవనీమండలమందు పండితసమూహంబెల్లఁ గౌతూహలం । బు వహింపన్ రసికాగ్రగణ్యహృదయాంభోజంబురాజిల్ల భూ। ధవసందోహ ముపాయనమ్ములొసఁగన్ ద్వత్కల్పితంబైన యా।శ్రీవణానందము పంపవేఁడెదను నేసంతోషచిత్తంబునన్॥ ౨॥ తే॥ గీ॥ పొల్పుమీఱఁగ నీపద్యముల రచించి। వ్రాయుటెల్లను మీకృపవడయఁదలఁచి। గాని ప్రాజ్ఞుఁడనని యొడిగర్వభార। మునను గానేరదు కవీంద్రముఖ్యులార॥ ౩॥ ఇట్లుసుజనవిధేయుఁడు,

గొడుగుల భీమయ్య.

శా॥ శ్రీరత్నాకర పుత్రికాహృదయ వాసిధ్యానపారీణులన్ । ధీరోదారగుణాధికాఢ్యుల వచశ్శ్రీనాట్యపద్మాస్యులన్ । సూరిస్తోమ నుతాంఘ్రిపద్ములను శ్రీసూర్యప్రభాతుల్యులన్ ధీరాగ్రణ్యుల మిమ్ము నేఁగొలిచెదన్ దెల్లంబుగా నెప్పుడున్॥ ౧॥ చ॥ తిరుపతివెంకటేశ్వరసుదీపకులార వరేణ్యులార ? భా। సురతనులార కారణయశోధనులార మహాత్ములార మీ । చరణపయోరుహంబులకు సంతసమున్ బ్రణమిల్లిసన్నుతిన్ నిరతము సేయువాఁడఁ గరుణించుచుమత్కృతిచూడరేతగన్॥ ౨॥ మ॥ భువనంబందు

సమస్తపండితులు మీపుణ్యంపుఁజారిత్రముల్ । శ్రవణోత్సాహముగాఁగఁ జెప్పవినియున్ సంతోషచిత్తంబునన్ । శ్రవణానంద సుదర్శనంబునకు మీజాడల్ విచారించితిన్ । శ్రవణానంద సమాభిధానమగు కోశంబున్ గృపం బంపరే॥ ౩॥ సీ॥ ధారుణి నష్టావధానశతవధానముల నుతికెక్కిన పుణ్యులయ్యు । గద్వాలవనపర్తిముఖమైన సంస్థానములఁ బండితుల నెల్ల గెలిచివచ్చి । త్రిభువనంబుల జనదేవతాపన్నగశ్రేణులు ధీరులై చెలఁగి పొగడ । తిరుపతి వెంకటేశ్వరుని కారుణ్యంబు తిరుపతివెంకటేశ్వరులనఁదగి॥ తే॥ గీ॥ సర్వలోకైకవిఖ్యాతినిర్వహించి । నట్టిమిమ్ములఁ బొగడంగనలవియగునె । ధాతకైనను బ్రహ్మమ్ము తాతకైన । మీకు సామ్యంబు నెవ్వఁడీ లోకములను॥ ౪॥ క॥ దోషములుగలుగ బాలుఁడు । భాషించిన దోషములను బహుభంగులసం । తోషముఁ జెందరె క్రియ నా । దోషములన్ బుచ్చరయ్య? తోషితమతులన్॥ ౫॥ తే॥ గీ॥ పద్యముఖమున వ్రాయుట భద్రమనుచు । గర్వమునఁగాదు మీకుఁ బ్రాకటముగాను । బద్యముఖమున వ్రాయంగఁ బరఁగు స్వర్గ । మర్త్యపాతాళములను సామ్యముగ నెవఁడు॥ ౬॥ ఇట్లు తమవిధేయుఁడు, పమిడి శేషయ్య.

చం॥ తిరుపతి వేంకటేశ్వర సుధీమణులార మహాత్ములార త్వ । చ్చరణపయోరుహంబులకు సంభ్రమ మొప్ప నమస్కరించుచున్ । నిరతము చిన్ని విన్నపము నెయ్యము మీఱఁగఁ జేయఁబూనితిన్ । గరుణను దీని మీర లతికౌతుక మొప్ప గ్రహింపఁగాఁదగున్॥ మ॥ భువనాతీత భవత్కవిత్వము మహాపుణ్యుల్ వచింపంగ నా । శ్రవణద్వంద్వమునందు సోకి మిగులన్ సౌఖ్యాంబుధిన్ముంచియున్ । శ్రవణానంద విలోకనార్థ మధికోత్సాహున్ ననున్ జేసె నా । శ్రవణానంద సమాభిధానమగు కోశంబున్ గృపన్ బంపరే॥ ౨॥ సీ॥ ధరణీతలమున శతవధానముల సర, సవరేణ్యులకు సంతసంబొనర్చి । పెద్ద సభలయందు విద్వజ్జనులు మెచ్చ, రసయుత కవిత సొంపెసఁగఁ జెప్పి । పండితసభల నుపన్యాసములఁ జేసి మాన్యులై ఘనబహుమతులనొంది, షడ్దర్శనములఁ బ్రశస్తి మిక్కిలి చెంది, దిగ్విజయముఁ జేసి ధీరులయిన॥ తే॥ గీ॥ మిమ్ముఁ గొనియాడవశమె? భూమినివసించు । మనుజులకు దివ్యులైనయమరులకయినఁ । గన్నులారంగ మిమ్ములఁ గనెడిభాగ్య । మెన్నటికిఁ గల్గునో నాకు నన్నలార? ౩॥ ఉ॥ దోషములుండిన న్సకలదోషహరుల్ సవరించి కూర్మి నా । దోషము లెంచక న్ముదముతో డుత నన్ను క్షమింపఁగాఁదగున్ । భాషణశూన్యుఁడైన పసిబాలుని శిక్షవిధింతురా? కలా । భూషణులార? నామనవి పూర్ణమనంబునఁ జిత్తగింపరే॥

ఇట్లు భవద్విధేయుఁడు,

నాదెండ్ల, 15-11-07. రామకుంగు సీతారామశాస్త్రి.

కం॥ శ్రీవరుఁడు కవినోడలవాఁ। డేవేళలబువ్వ గోరఁ డేసమయంబున్। రావక్కిఁగుఱుతు దయ్యము। సేవలుపచరించుమీకుఁ జేయుశుభంబుల్॥ ౧॥ ఉ॥ రిక్కల ఱేఁడుగాములకు ఱేఁడును గన్గవయైచెలంగునా। పక్షుల ఱేని నెక్కు కయిపాఱులటంచును వేల్పుదంటలం। చుక్కలటంచు సంతసము నొప్పగు డెందము చేతఁగాచు మి। మ్మక్కన నెప్పుడేనుగాని యాడెదఁగావరె కావరేతగన్॥ ౨॥ చ॥ వెఱతురు మిమ్ముఁజూచి కవివీరులు మీఁదలుడాసిరేనియున్। పలుకురు సంస్కృతాంధ్రముల బాగుగఁజెప్పెడివారలన్న మా। సరియగువారలెంత? మిము స్వాంతమునన్ దలపోతు నెప్పుడున్। దిరుపతివెంకటేశ్వరుల ధీరుల, మీపదముల్భజించెదన్॥ ౩॥ క॥ జవగలమీకవనముతో నివముపగతుతేజాలు పరుగెత్తవు వినఁగన్। జెవులకుఁబండువచేయును। శ్రవణానందంబు పంపఁజనుఁబొత్తమ్మున్॥ ౪॥

ఇట్లువిధేయుఁడు, నల్లెముసరసింహయ్య.

శా॥ శ్రీరాకాశశిశేఖరాంకగత గౌరీసంతతధ్యానశ్రో। భారాజాఖ్యసుకుంద పాదయుగళ ప్రాప్తోత్తమాంగార్యులన్। మారాకారసమానరూప మనుజామర్త్యాది సంసేవ్యులన్। నీరేజాస్యులమిమ్ములన్ మనములో నే నెప్డుధ్యానించెదన్॥ ౧॥ మ॥ సువివేకుల్ తమవాసమే తెలియకన్ శోధించి మీచూడ్కికిన్। భువనంబెల్లను జర్చచేయుచుమిమున్ భూషించుటల్ విన్నవా। శ్రవణద్వంద్వము సంతసించెను మదిన్ రమ్యంబుగా వేఁడితిన్। శ్రవణానందమటన్న పొత్తము కృపన్ జర్చించి పంపించరే॥ ౨॥

* * * * * * *

అయ్యా మీకుపద్యముఖంబున వ్రాయ లోకంబున నెవ్వరు సమర్థులు. అయినను ధార్తరాష్ట్రంబుపగిది భవాదృశులగు సుకవులు తప్పులఁజూడక నొప్పులనే గ్రహింతురుగదా! ఇంకొకమనవి మీయిరువురి గ్రామంబులును తెలగాణ్యులో లేక వెల్నాడో మీరెవ్వరివద్ద విద్యచదివినదియు యేశాస్త్రంబులు చదివినదియు మీకింత ఆశుధారాకవిత్వము లభించుట యేయుపాసవల్లనయినదియు వినగోరెద. మిమ్ముఁజూడనిచ్ఛగలవాఁడ మీజన్మకర్మప్రభావంబుల నొకకాగితము పై లిఖించి మీరునాకుపంపించెడి గ్రంథములో పెట్టి పంపినయెడల నదినావంటిసామాన్యులకు మీదర్శనంబతిదుర్లభంబుగాన నదియైన దేవతార్చనాపేటికయందుంచి పూజించఁగలను.

ఇట్లు తమవిధేయుఁడు,

పమిడి వెంకటప్పయ్య, ఇనుమెళ్ల.

క॥ శ్రీమత్తిరుపతివేంకట । నామకకవివర్యులార నతులొసఁగి భవ । త్క్షేమంబు
గోరుచెప్పెదు।మామక వాంఛితముగుతెఁచి మనవి యొనర్తున్॥ ౧॥ క॥ అష్టావధానము
లసం। తుష్టులఁగావించి విబుధ ధూర్వహులను సం। హృష్టాత్ములఁ జేయుచును విశిష్టు
లశాస్త్రార్థములను జేతురుసభలన్॥ ౨॥ శా॥ విబుధగ్రామణులార మీకవిత యీ
విశ్వంభరా సంస్థలిన్।శ్రవణానంద మొసంగునందు విబుధుల్ శ్లాఘింపఁగా వింటినా।
భువనాతీత మహాకవిత్వమును సద్బుద్ధిన్విలోకింతు నా।శ్రవణానంద సమాఖ్య కోశమును
నిస్సందేహులైపంపరే॥ ౩॥ చ॥ మనవినిబద్ధరూపముగ మానుగ వ్రాయుటలెల్ల మీకవి
పన్ ।గనుటకెగాని మన్ననముగర్వయుతంబయికాదు చూడఁగా।మనుజవరేణ్యులార తను
మచ్చికతోడుతఁబెంచినట్టి యా। వనచరమైనసచ్ఛుకము వానులరత్నముఁదృప్తుఁజేయదే॥

ఇట్లుసుజనవిధేయుఁడు,
భండారం ఆంజనేయశాస్త్రి.

సత్తెనపల్లి
5-6-07

శ్లో॥ అశేషరత్నాకర సప్తకీతలే భవద్యశోయేన పరంస్ఫుటీకృతం । శతావ
ధాన ప్రిభవప్రగల్భతాం ప్రివక్తుమర్హంతి సుధీజనాశ్చకే॥ ౧॥ శ్లో॥ తావదేవభవతాము
పకంఠే।పాండునందన జయాహ్వయకోశః । పేప్రిష్యతాంసచ మనీషివరైరారా సత్వ
రంకరుణయుక్తమనస్కైః॥ ౨॥ శ్లో॥ మన్యేఽతిభర్మవసుధాధరనాయకంతం। భాగ్యం
మమేతిచమహాధన మార్యవర్యాః॥ శ్లో॥ కాహిదోష సహితాశ్చతధాభ వద్భిసోఽధవ్యమే
వకవితా వనితామనోజ్ఞైః॥ ౩॥

ఇట్లు బుధజనవిధేయుఁడు,
రామడుగు సీతారామశాస్త్రి.

నాదెండ్ల. 6-11-01.

సీ॥ శ్రీకరంబైన హృషీకేశకారుణ్య మెవ్వారియందుండు నివ్వసుధను। క్షీరసా
రావార ధీరప్రియదుహిత యెవ్వారియిండ్లకు నేగియుండె । రాజీవభవప్రియ రాజీవ
లోచన యెవ్వారివాక్ స్థాన మేగుదెంచె।శశధరశేఖర సరసీభవదళాక్షి యెవరికిదశన్
నంబిచ్చుచుండె॥ గీ॥ సకలపండితసభల వీసమయినభయ।ములను లేక శతవధానములను
నవ్వారాచరింతురా యట్టిమీరలమనంబు।నందుఁగొనియాడుచుందునే నెందుభక్తి॥ ౧॥
కం॥ మురహరపురహరులిరువురు।సరసంబగు సఖ్యమెపుడు సలిపెడివారల్।తిరుపతివెం
కటకవులన।ధరలోవిఖ్యాతిగనిరి తద్విధమనఁగన్॥ ౨॥ క॥మునుమీరును నాటకముగ।
నొనరించిన గ్రంథములను నొకకోశంబున్।జనుఁబంప బాలరామా।యణమును జూడంగ
డెందమందుత్సుకమా॥ ౩॥

ఇట్లువిధేయుఁడు,
శనగవరపు నరసింహయ్య.

ఇనుమెళ్ల.
అష్టావధాని.

బ్రహ్మశ్రీ * * * వెంకటశాస్త్రులుగారి సన్నిధికి * * *

తిరుపతివేంకటకవులు చేసిన శ్రవణానంద మను గ్రంథమును చూడవలయునను నపేక్ష చాలాదివసములనుంచి గలవాఁడనయియుండి విచారించుచు నుండగా తమవల్ల గాని కార్యము సానుకూలము కాదని నాకు కొందఱు పెద్దలవల్ల తెలిసినది గనుక సదరు గ్రంథమును నాకుబహుమతి చేయవలయునని కోరుచున్నాను. ధనము లేదు గ్రంథముల మీఁదియపేక్ష యా యింకనుతీర లేదు. కవులున్ను ధర్మాత్ములున్ను పండితులకు సరస్వతి దానము చేయువారనని నమ్మి వ్రాసుకున్నాను. గనుక సదరు గ్రంథము నేనుచూచునట్లు చేయవలయునని కోరెదను.

ప్లవంగ సం॥ ఆశ్వయుజ శు ౧౧ లు- కొంకులగుంట.

ఇట్లు సుజనవిధేయుఁడు,
ఆకెళ్ల శేషశాస్త్రులు.

| పు | పం | త | ఒ |
|---|---|---|---|
| 98 | 1 | ధ్వకి | ధ్యాకి |
| 123 | 7 | విలన | విలస |
| 124 | 20 | బహ | బహు |